## సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.15-07-2021 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.07-07-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/278- ది.17-04-2021 శనివారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/279- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/280- విజయవాడ నగరపాలక సంస్థ నందలి 23వ డివిజన్ గవర్నర్ పేట నందు నగర నడిబొడ్డున గల సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ను 2002వ సంవత్సరము నందు నిర్మించుట జరిగినది. ప్రస్తుతము వున్న కాంప్లెక్స్ కేవలం సెల్లార్ పార్కింగ్ కొరకు మరియు గ్రౌండ్ ఫ్లోర్ లో 40 షాపులు నిర్మాణము జరిగియున్నది.

అధికారుల ఆదేశముల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ఆర్ధికాభివృద్ధి కొరకు మరియు భవిష్యత్తు అవసరముల దృష్ట్యా మొదటి అంతస్తు షాపుల నిర్మాణము కొరకు అంచనాలు తయారు చేయబడినవి.

ఈ ప్రతిపాదిత మొదటి అంతస్తు నిర్మాణము నందు తూర్పు వైపు 22 షాపులు మరియు పడమర వైపు 24 షాపులు వెరసి మొత్తము 46 షాపులకు (ఒక్కొక్క షాపు సైజు 3.35m x 5.10m) అంచనాలు రూ.156.17 లక్షలకు తయారు చేయబడినవి.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of 1st Floor Building on CVR Shopping Complex in Governorpet in 23rd Division | 156.17 |

కావున పైన తెలుపబడిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమునకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc. E11-100633/2021)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.2, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

4/281- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో హైటెన్షన్ లైన్ రోడ్డు కరెన్సీ నగర్ మెయిన్ రోడ్డు నుండి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగినది. మరియు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు స్థల వివాదాలు మరియు ఆటంకములు వుండుట వలన రోడ్డు నిర్మాణం జరిగియుండలేదు మరియు హైటెన్షన్ రోడ్డు ట్రాఫిక్ మళ్లించుటకు ప్రధాన రహదారి.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారివారు హైటెన్షన్ రోడ్డు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు వున్న ఆటంకములను మరియు స్థల వివాదములను పరిష్కరించి తారు రోడ్డు వేయవలసిందిగా చీఫ్ ఇంజనీర్ గారికి, సిటి ప్లానర్ గారికి ఆదేశములు ఇవ్వటం జరిగినది.

ఇందు నిమిత్తం చీఫ్ ఇంజనీర్ గారు, సిటి ప్లానర్ గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు మరియు స్థల యజమాని గారితో ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ వరకు వున్న రోడ్డును పరిశీలించి స్థల యజమాని గారితో చర్చలు జరిపి ఆ రోడ్డు వేయుటకు అనుమతి కోరియున్నారు.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశాలు అనుసరించి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులకెదురుగా చూపబడిన అంచనాల విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారు చేసి కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

| S. No | Div no | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 2 | Providing B T Road with hot mix process to High Tension Line Road from APIIC Colony main road to Gurunanak colony main road (Besides NAC Kalyanamandapam) in 2nd Division | 106,56,000.00 |
| | | **Total** | **106,56,000.00** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనుల ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది. (Rc.EE-III-115637/2020)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.3, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

5/282- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన NTR కమర్షియల్ కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తులో నిర్మించిన షాపులలో ఇంకనూ లీజుకు ఇవ్వవలసిన 43 షాపులకు ప్రభుత్వము వారు G.O.Ms.No.21, M.A. & U.D. (J2) Department dt.18-01-2013 నందు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్మాణము చేయబడిన ఏరియా మరియు నిర్మాణమునకు అయిన ఖర్చు ప్రాతిపదికన లెక్కించగా గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ చ.అ.కు రూ.2,454.44 పై. లుగా మరియు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించిన ప్రకారము సదరు కాంప్లెక్స్ ప్రాంతము నందు గల స్థలము విలువ నందు 10% గా గల మొత్తమును నిర్మాణము చేసిన ఏరియాకు లెక్కించగా చ.అ.కు నెలకు అద్దె రూ.1,010.18 పై. లుగా వచ్చినందున సదరు రేట్ల ప్రకారము గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు అద్దె నిర్ణయిస్తూ (గుడ్ విల్ మరియు అద్దె లెక్కింపు పత్రములను జత చేయడమైనది) ప్రస్తుతము ఖాళీ గా వున్న 43 షాపులకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-135579/2016)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.6, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

6/283- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 23వ డివిజన్, కృష్ణలంక నందు అంబేద్కర్ పార్కులో నూతనముగా నిర్మించిన కర్మల భవనమును లీజుకి యిచ్చు నిమిత్తము G.O.Ms.No.21, MA & UD (J2) Department, D.18-01-2013 ప్రకారము ఒక సంవత్సరమునకు లీజు అద్దె అప్ సెట్ వాల్యూను రూ.5,06,730/-లుగా నిర్ణయించి, ది.08-01-2020న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా అందు, శ్రీ యం.శ్రీనివాసరావు రూ.8,09,999/-లు హెచ్చు మొత్తము ఆఫర్ చేసి, EMDగా చెల్లించిన రూ.1,26,683/-లు మినహా మిగిలిన మొత్తమును చెల్లించనందున, టెండరు నిబంధనల ననుసరించి సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమ చేసి టెండరును రద్దు పరచడమైనది. రెండవ పర్యాయము ది.25-06-2020న మరియు మూడవ పర్యాయము ది.27-10-2020న టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన ఇవ్వగా, ఎవ్వరూ పాల్గొని యుండలేదు. ప్రస్తుతము, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు సదరు కర్మల భవన ప్రాంతము నందు నిర్ణయించిన మార్కెట్ విలువ ప్రకారము సాంవత్సరిక అద్దె అప్ సెట్ వాల్యూను రూ.5,69,240/-లుగా నిర్ణయిస్తూ (అద్దె అప్ సెట్ వాల్యూ లెక్కింపు పత్రము జత పరచడమైనది) ఆ విధముగా మరలా టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు ఇచ్చుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N4-133253/2019 – E.No.815397)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.7, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

7/284- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వాంబే కాలనీ 'D' బ్లాక్ నందు నూతనముగా కళ్యాణ మండపమును గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులతో నిర్మించబడి మొదటి అంతస్థును వార్డు సచివాలయము కొరకు కేటాయించడమైనది. ప్రస్తుతము వార్డు సచివాలయము వేరే భవనమునకు మార్చబడినందున కళ్యాణ మండపము గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ఖాళీగా వున్నవి.

వాంబే కాలనీ కళ్యాణ మండపము లీజుకు ఇచ్చు నిమిత్తము G.O.Ms.No.21, MA & UD (J2) Department, D.18-01-2013 ప్రకారము అప్ సెట్ వాల్యూ రూ.18,63,825/-లుగా లెక్కించబడి, ఆ ప్రకారము ఒక సంవత్సరమునకు లీజు అద్దెగా రూ.18,63,825/-లు నిర్ణయించి ఈ క్రింది వివరములతో టెండరు-కం-బహిరంగ వేలము కొరకు ది.27-10-2020న వార్తా దినపత్రిక నందు ప్రకటన యివ్వడమైనది.

| వ. సెం. | ప్రాంగణము పేరు | విస్తీర్ణము చ.అడుగులలో | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ ఒక సంవత్సరమునకు రూ. | ధరావత్తు (EMD) రూ. | షెడ్యూల్ ఖరీదు ఒక్కింటికి + GST @ 18% రూ. | లీజు కాలపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | వాంబే కాలనీ కళ్యాణ మండపము, Flat No.D 527, (Slum Area, 56th Division) | GF + FF = 11,182.50 | 18,63,825 | 4,65,956 | 2,000/- + 360/- = 2,360/- | 3 సం.లు |

టెండరు-కం-బహిరంగ వేలము నందు ఎవరూ పాల్గొనియుండనందున మరలా టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటకు మరియు ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ.18,63,825/-లుగా ఖరారు చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-137179/2018 – E.No.633693)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.8, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

8/285- ది.19-12-2020న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/103ను చదవడమైనది. అందు VBM కాలేజీ వారు చెల్లించుచున్న అద్దెపై అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-లతో కలిపి రూ.3,08,808/-లు మరియు అమలులో గల GST @ 18% రూ.55,585/-లతో మరొక 3 సంవత్సరములు అనగా ది.01-11-2020 నుండి ది.31-10-2023 వరకు లీజును పొడిగించుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించినారు.

అందుపై, Rule-12 of Regulation of Receipts & Expenditure Rules, 1968 of AP Municipal Corporation Act, 1965 ప్రకారము మరియు G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 ను అనుసరించి లీజు పొడిగింపు నిబంధనలు అనుసరించి తయారు చేయబడిన Calculation Sheet ప్రకారము ఈ క్రింది తెలిపిన వాటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును నెలసరి అద్దెగా మరియు అమలులో ఉన్న GST తో కలిపి చెల్లించవలసి యున్నది.

| | |
|---|---|
| ప్రస్తుత మార్కెట్ విలువపై 10%<br>(స్థలము మరియు కట్టడము యొక్క రేట్లు) | 8,92,373/- |
| మునుపటి అద్దెపై 33 1/3% పెంచగా వచ్చిన అద్దె<br>(అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-) | 3,08,808/- |
| సమీపంలో ఉన్న ఆస్తుల అద్దె ఏది ఎక్కువైతే అది | 3,40,865/- |

పై పట్టిక ప్రకారము హెచ్చు మొత్తముగా ఉన్న 10% మార్కెట్ విలువ రూ.8,92,373/- లు + GST 18% గా నిర్ణయించి వారి అంగీకారము తెలుపవలసినదిగా జారీ చేయబడిన నోటీసుపై ది.09-03-2021న గల లేఖ నందు 2009వ సంవత్సరము నుండి ఎటువంటి Deviations లేకుండా ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% చొప్పున అద్దె పెంచుతూ ఇప్పటివరకు లీజు కొనసాగించుట జరుగుతున్నదనియూ మరియు ప్రస్తుతము నెలకు చెల్లించుచున్న అద్దె మొత్తము రూ.2,31,612/- లపై నుండి రూ.8,92,373/-లకు పెంపుదలపై లీజుదారుని అంగీకారము కోరినందున, అంత పెంపుదల చెల్లించుట కష్టమనియూ, ప్రస్తుత కరోనా పరిస్థితులలో విద్యా సంస్థలు హెచ్చు మొత్తము అద్దె చెల్లించుచూ నిర్వహించుట చాలా కష్టముగా ఉన్నందున మరియు గతములో లాగా మునుపటి అద్దెపై 33 1/3% పెంపుదల పై లీజు కొనసాగించవలసినదిగా లేని యెడల విద్యా సంస్థ మూసివేయుట తప్ప వేరే గత్యంతరము లేదని తెలిపియున్నారు.

ప్రస్తుతము కౌన్సిల్ మాత్రమే ఏర్పడి, స్థాయీ సంఘము ఏర్పాటుకు కొంత సమయము పట్టే అవకాశము ఉన్నందున VBM కాలేజీ వారికి నెలసరి అద్దె పెంచు విషయమై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-25410/2002 – E.No.357751)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.272, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

9/286- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఎలక్ట్రానిక్-వ్యర్థములు మరియు పూల వ్యర్థములను సేకరించి, తగిన విధముగా ప్రాసెసింగ్ చేసి మరియు రీసైక్లింగ్ చేయుటకు గాను ఒక సంవత్సర కాల పరిమితికి RFP పిలుచుట జరిగినది. ఈ ప్రక్రియనంతయు చేయుటకు గాను అవసరమగు స్థలమును నగరపాలక సంస్థ ద్వారా కేటాయించుట జరుగును.

పైన పేర్కొన్న రెండు ప్రాజెక్ట్స్ ను APPCB నియమాలను అనుసరించి ఎటువంటి పర్యావరణ కాలుష్యము లేకుండా చేపట్టుట జరుగును. 2 ప్రాజెక్టుల యొక్క వివరములు ఈ క్రింద విధముగా ఉన్నవి.

**ఎలక్ట్రానిక్-వ్యర్ధములు:-** నగర పాలక సంస్థ పరిధిలో గల ఎలక్ట్రానిక్ – మార్కెట్ షాపులు, ప్రభుత్వ కార్యాలయములు, వివిధ సంస్థల నుండి ఈ వ్యర్ధములను సేకరించి, తగు రీతిన రీసైక్లింగ్ చేయుటకు ది: 28-10-2020 న Hans India దిన పత్రిక నందు నోటీసు ఇచ్చుట జరిగినది. అందుకు స్పందనగా 2 సంస్థలు అనగా M/s. Green Waves Environmental Solutions, Vizag మరియు M/s. Global E-waste Management Systems, Goa వారు తమ RFP ని సమర్పించియున్నారు.

ఈ 2 ఏజెన్సీల యొక్క Technical Bid లను విశ్లేషణ చేయగా అందు M/s. Green Waves Environmental Solutions, Vizag వారు price bid తెరుచుటకు అర్హత పొందియున్నారు. ఆ వివరములు ఈ క్రింది విధముగా యున్నవి.

| S.No | Name of the Agency | Amount quoted in Rs. per KG payable to VMC |
|---|---|---|
| 1 | M/s. Green Waves Environmental Solutions, Vizag | 20/- per Kg + any applicable service taxes for E-Waste generation. |

ఈ సంస్థ APPCB సంస్థ లో Empanelled అయి యున్నారు. ఈ సంస్థ ఇచ్చిన Price bid రేటును RFP Evaluation Committee వారు ఆమోదించియున్నారు.

**పూల వ్యర్ధములు:-** నగర పాలక సంస్థ పరిధిలో గల పూల వ్యర్ధములను సేకరించి రీసైక్లింగ్ చేసి ఉత్పత్తులను తయారుచేయుటకు గాను ది: 28-10-2020 న Hans India దిన పత్రిక నందు నోటీసు ఇచ్చుట జరిగినది. అందుకు స్పందనగా 2 సంస్థలు అనగా M/s. Green Waves Environmental Solutions, Vizag మరియు M/s. Varenya Enterprises వారు తమ RFP ని సమర్పించియున్నారు.

ఈ 2 ఏజెన్సీల యొక్క Technical Bid లను విశ్లేషణ చేయగా అందు M/s. Green Waves Environmental Solutions, Vizag వారు price bid తెరుచుటకు అర్హత పొందియున్నారు. ఆ వివరములు ఈ క్రింది విధముగా యున్నవి.

| S. No | Name of the firm | Percentage Share of Profit (in %) |
|---|---|---|
| 1 | M/s. Green Waves Environmental Solutions, Vizag | 25 percent of net profit share |

ఈ సంస్థ ఇచ్చిన రేటును RFP Evaluation Committee వారు ఆమోదించియున్నారు.

ఈ 2 ప్రాజెక్ట్స్ ను ఏర్పాటు చేయుటకు గాను అవసరమగు స్థలము 756 (చ.గజాలు) అనగా ఎలక్ట్రానిక్-వ్యర్థముల నిర్వహణ ప్రాజెక్ట్ అమలు చేయుటకు – 3000 చ. అడుగులు + 750 చ. అడుగులు (25% పచ్చదనము) = 3750 చ. అడుగులు మరియు పూల వ్యర్థముల నిర్వహణ ప్రాజెక్ట్ అమలు చేయుటకు 3000 చ. అడుగులు. ఈ స్థలమును అజిత్ సింగ్ నగర్ యందు గల ట్రాన్స్ఫర్ స్టేషన్ దగ్గరలో Revenue Ward No.15, Block No.10, NTS No.3 (Old Survey No.17/P), ముత్యాలంపాడుగా గుర్తించి కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

G.O.Ms.No.56, MA&UD Dept., Dt.05-02-2011 ప్రకారము 756 చ. గజాలకు గాను, లీజు విలువను ఒక నెలకు రూ.1,21,451/- గా తీసుకొనబడినది.

కావున పైన తెలిపిన 2 ప్రాజెక్ట్స్ కు అవసరమగు 756 చ.గజాల స్థలమును పైన తెలిపిన స్థలము వివరములతో M/s. Green Waves Environmental Solutions, Vizag వారికి రూ.1,21,451/- నెలవారి లీజుకు కేటాయించుటకు మరియు వారికి LoA ద్వారా పనిని 1 సంవత్సర కాలపరిమితికి అప్పగించుటకు అనగా ఎలక్ట్రానిక్-వ్యర్థములను రూ.20/- / Kg + పన్నులు మరియు పూల వ్యర్థములకు లాభములలో 25% వాటాను నగరపాలక సంస్థకు చెల్లించుటకు మరియు 756 చ. గజాల స్థలమును కేటాయించుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు ఫైలును కౌన్సిల్ ద్వారా సమర్పించుటకు మరియు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఎ.సి.పి-118585/2020)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.276, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)

10/287- దరఖాస్తుదారులు M/s.శ్రీ ప్రిథ్వి ఎడిఫిసెన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున శ్రీ వెనిగళ్ళ సుభాష్ చంద్ర బోస్, తండ్రి. (లేటు) వి.శేషగిరిరావు తమ దరఖాస్తులో భావానీపురంలోని 100'-00" అడుగుల రోడ్డు, డోరు నెం.76-1-1, ఎల్.ఐ.జి. ఆర్.సి.నెం.55, ఎల్.పి.నెం.44/82, ప్లాటు నెం.3-A లోని మొత్తం 3311.20 చ.గ. లేక 2768.18 చ.మీ. స్థలమును పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారము సదరు స్థలము భవానీపురం గ్రామము లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ బోర్డు కాలనీ నందలి ఎల్.పి.నెం.44/82, ఆర్.ఎస్.నెం.55, ప్లాటు నెం.3A, ఫేస్-1 గా మొత్తము స్థలము 3311.20 చ.గ. లేక 2768 చ.మీ. ల స్థలము ప్రైవేటు స్థలముగా రికార్డుల యందు ఉన్నదనియు మరియు సదరు స్థలమునకు ఏ విధమైన ఆక్రమణ లేదని తెలియజేసినారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారము సదరు స్థలము పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు దారి రోడ్డుగా పడమర వైపున 100'-0" అడుగుల రోడ్డు మరియు దక్షిణం వైపున 30'-0" అడుగుల రోడ్డు కలిగి

వున్నవి. సదరు ఏరియా నందు వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో సదరు ఏరియా పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగముగా ఉన్నది. సదరు స్థలము సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా చేయు అవకాశము కలదు.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటీ, APCRDA వారికి బదలాయించి యున్నారు.

సదరు స్థలము మాస్టరు ప్లాను ప్రకారము పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగ ప్రాంతముగా ఉన్నదనియు దానిని సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా మార్పు చేయుటకు గవర్నమెంట్ మెమో నెం.31738/H1/2011-4, ది.13-7-2012 ప్రకారము మాస్టరు ప్లాను అమలు లోకి వచ్చిన 10 సంవత్సరముల లోపు భూ సేకరణ చేయలేకపోయిన యెడల తదుపరి చివరి దశగా సదరు భూమిని సెంట్రల్ కమర్షియల్ ప్రాంతముగా మార్పు చేయుటకు సిఫార్సు చేయవలసియున్నది.

కావున భవానీపురం లోని 100'-0" రోడ్డు, డోర్ నెం.76-1-1, LIG, RS.No.55, LP.No.44/82, Plot No.3A లోని మొత్తము 3,311.20 చ.గ. లేక 2,768.18 చ.మీ. స్థలమును దరఖాస్తుదారు కోరిన విధముగా పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ వినియోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు కమీషనర్, CRDA వారికి కౌన్సిల్ తీర్మానము పంపుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-138073/2018)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.8, తేది.22-06-2019న వాయిదా వేయడమైనది.)

11/288- Government of Andhra Pradesh has issued relaxation of contractual obligations regarding payment of Earnest Money Deposit (EMD) & Further Security Deposit (FSD) in view of Covid-19 Pandemic vide G.O.Rt.No.266, Dt:15-02-2021 of Finance (HR-V-TFR-A&L-EWF) Department. It was ordered the adoption of the following measures for providing relief to the agencies/contractors engaged in the execution of works in the state.

a) The EMD @1% of ECV shall be collected, as per the existing procedure, from all the participating bidders for fresh tenders.
b) The EMD @ 1% on Contract Value shall be collected, in the form of B.G/ D.D from the successful bidder at the time of concluding the agreement, instead of the prevailing 2.5% of contract value.
c) After receiving the EMD mentioned in (b) above from the successful bidder, the EMD collected in (a) above will be returned to the successful bidder at the time of concluding Agreement.
d) In respect of the ongoing works/agreements, out of the EMD of 2.5% on Contract Value collected in the form of B.G/D.D at the time of

agreement, 1.5% on Contract Value shall be returned in the same form as it was collected i.e., B.G/D.D to the concerned agencies/contractors.

e) During intermediate bill payments, the Further Security Deposit (FSD) shall be collected @ 2% instead of the existing 7.5% or any other specific percentage mentioned in the agreement, in form of cash on the value of work done from the agencies/contractor's running account bill & the FSD shall not be released in exchange of B.G s.

f) The amount of FSD accumulated to 2% on Contract Value at the end of final bill & the 1% EMD in the form of B.G/Cash/DD will be returned to the agency/contractor on the successful completion of the Defect Liability Period (DLP)/ maintenance period (+) 28 day's grace period from the end of DLP/maintenance period (or) from the date of check measurement of the rectification plus 28 days of grace period in case the defect rectification is completed beyond the DLP/maintenance period.

The aforesaid relief shall be made applicable to all the existing agreements in force & the fresh agreements concluded till 31st December 2021 and such relief would continue to apply till the closure of the contract or till 31-03-2023, whichever is earlier.

The usual procedure of collecting the EMD @ 2.5% (1+1.5%), as per G.O.No.94, I&CAD Department, dated 01-07-2003 shall be restored w.e.f. 01-01-2022 for new works i.e., works for which agreements are concluded on or after 01-01-2022.

The recovery of FSD @ 7.5% on the value of the work done or any other specific percentage mentioned in the agreement shall be restored for the works for which agreements are concluded on or after 01-01-2022.

The reliefs provided shall not be made applicable to contracts which are under dispute or wherein arbitration/court proceedings have commenced or are contemplated.

Hence, the above subject is placed before Council to ratify the action taken by the Hon'ble Mayor for implementation of the above G.O. for approval of the Council.

(Rc.SE-129000/2019)

12/289- శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు విజయవాడ నగర పాలక సంస్థలో ప్రస్తుతము సీనియర్ అసిస్టెంట్ (ప్రమోషన్ నిలుపుదల చేసిన సూపరింటెండెంట్) గా పని చేయుచున్నానని తన భర్త గారి ఆరోగ్యము సరిగాలేని కారణముగాను మరియు కుటుంబ సమస్యల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొన్నందున కనుక తనను ది:30-04-2021 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:21-01-2021న

నోటీసు జారీ చేసిన దరిమిలా ది:27-01-2021న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు ధృవీకరించియున్నారు. సదరు విషయముపై కౌన్సిల్ వారు MC/2020-21/118, Dt.10-02-2021 ప్రకారము స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించినారు.

ఆ తదుపరి, శ్రీమతి యం. నిర్మల జ్యోతి గారు వారి లేఖ ది. 16-04-2021 నందు తన స్వచ్ఛంద పదవీ విరమణ చేయు విషయమై పునరాలోచించుకొని వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తన నిర్ణయాన్ని మార్చుకొనుచూ తిరిగి తనను విధులలో కొనసాగించుటకు అనుమతించవలసినదిగా కోరినారు.

శ్రీమతి యం. నిర్మల జ్యోతి వారిని ది.30-04-2021 వ తేది సాయంత్రమునకు స్వచ్ఛంద పదవీ విరమణ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇంకనూ జారీ చేసియుండలేదు.

కావున, శ్రీమతి యం. నిర్మల జ్యోతి వారిని పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు విధులలో కొనసాగించుటకు గాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.C1-100437/2021 ; E.No.871760)

13/290- ప్రపంచ వ్యాప్తముగా కోవిడ్-19 (కరోనా వైరస్) వ్యాప్తి చెందుతున్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్లలో చేపట్టిన కరోనా వైరస్ నియంత్రణా చర్యలలో భాగముగా నగరపాలక సంస్థ వారు ప్రతి డివిజన్ నందు మరియు కోవిడ్-19 (కరోనా వైరస్) అధికముగా వ్యాప్తి చెందుతున్న ప్రాంతముల నందు నివారించుటకు గాను సోడియం హైపోక్లోరైట్ స్ప్రే చేయుట, బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నము పౌడర్ ను చల్లటం జరుగుచున్నది.

కావున సోడియం హైపోక్లోరైట్, బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నము పౌడర్ ను కొనుగోలు చేయుటకు అంచనాలను తయారు చేయడమైనది. సదరు అంచనా వ్యయమును రూ.59.58లక్షలు పరిపాలనా ఆమోదము, సదరు పనిని టెండర్ పిలుచుటకు మరియు సదరు ఖర్చును పబ్లిక్ హెల్త్ సెక్షన్ కన్జర్వెన్సీ ఆర్టికల్స్ కొనుగోలు 2021-2022 సంవత్సరానికి 2.00 కోట్ల రూపాయల బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు గాను అనుమతిని కోరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది. మరియు కోవిడ్-19 అత్యవసర రీత్యా టెండర్లు పిలుచుటకు తీసుకున్న చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.V1-106167/2021)

14/291- ప్రపంచ వ్యాప్తముగా కోవిడ్-19 (కరోనా వైరస్) వ్యాప్తి చెందుతున్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్లలో ప్రత్యేక పారిశుధ్య పనులను చేయించుటకు శానిటేషన్ వర్కర్ల వ్యక్తిగత భద్రతా చర్యలలో భాగముగా పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ (PPE) ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కరోనా వైరస్ వ్యాప్తిచెందుతున్నందున మే-2021 మరియు జూన్-2021 రెండు నెలలకు అవసరమయిన PPE ఆర్టికల్స్ (గ్లౌజ్ లు, మాస్క్ లు మరియు శానిటైజర్లను) కొనుగోలు చేయవలసి ఉన్నది.

కావున గ్లౌజ్ లు, మాస్క్ లు మరియు శానిటైజర్లను కొనుగోలు చేయుటకు అంచనాలను తయారు చేయడమైనది. సదరు అంచనా వ్యయమును రూ.25.86 లక్షలు పరిపాలన ఆమోదము, సదరు పనిని టెండర్ పిలుచుటకు మరియు సదరు ఖర్చును పబ్లిక్ హెల్త్ సెక్షన్ కన్జర్వెన్సీ ఆర్టికల్స్ కొనుగోలు 2021-2022 సంవత్సరానికి 2.00 కోట్ల రూపాయల బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు గాను అనుమతిని కోరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది. మరియు కోవిడ్-19 అత్యవసర రీత్యా టెండర్లు పిలుచుటకు తీసుకున్న చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.V1-106168/2021)

15/292- 42వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి గారు వారి డివిజన్ భవానిపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు నూతనముగా నిర్మించిన రీసైకిల్ పార్కు (యస్.టి.పి పార్కుకు) దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి జ్ఞాపకముగా "డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి పార్కు" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై సదరు పార్కును ది.23-04-2021న ప్రారంభోత్సవము చేయుటకు గాను గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు మరియు గౌరవ విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ గారు నిర్ణయించి వున్నందున, సదరు పార్కు ప్రారంభోత్సవమునకు పేరు నిర్ణయించుట అవసరమై వున్నందున మరియు సమయాభావము వలన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి 42వ డివిజన్ కార్పోరేటర్ గారి అభ్యర్ధన ప్రకారము సదరు పార్కునకు "డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి పార్కు" గా నామకరణము చేయుటకు గౌరవ విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ గారు తీసుకున్న చర్యలు ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E3-105855/2021)

16/293- అజిత్ సింగ్ నగర్, 60వ డివిజన్‌లోని హిందూ బరియల్ గ్రౌండ్ నందు, రూ.123.50 లక్షల14 వ ఆర్ధిక సంఘ నిధులతో LPG గ్యాస్ ద్వారా నడపబడు దహన వాటిక ప్రాజెక్టునునిర్మాణము చేయడమైనది. ప్రస్తుతం, ఈ దహన వాటిక నిర్మాణము పూర్తి చేసుకొని వినియోగించుకొనుటకు సిద్దముగా ఉన్నది.ఈ దహన వాటికనిర్వహణ కొరకు ఈ క్రింది సిబ్బందిని ఏర్పాటు చేసి షిఫ్టుల వారీగా నిర్వహణ చేపట్ట వలసి యున్నది.సిబ్బంది వివరములు మరియు ఒక నెలకగు వేతనములు ఈ క్రింది విధముగా ఉండును.

| క్రమ సంఖ్య | కావలసిన సిబ్బంది | సిబ్బంది సంఖ్య | సిబ్బందివేతనము | ఒక నెలకు అగు ఖర్చు |
|---|---|---|---|---|
| 1 | ప్లాంట్ ఆపరేటర్లు | ఇద్దరు (2) | 2 x 15,000 | 30,000.00 |
| 2 | హెల్పర్ లు (మృతదేహాన్ని ఫర్నేస్‌లలో ఉంచడానికి) | నలుగురు (4) | 4 x 12,000 | 48,000.00 |
| 3 | సెక్యూరిటీ గార్డ్స్ | ఇద్దరు (2) (పగలు -1, రాత్రి -1) | 2 x 12,000 | 24,000.00 |
| | | మొత్తము (8 మంది) ఒక నెలకు | | 1,02,000.00 |

పై తెలిపిన సిబ్బంది తో ఒక సంవత్సర కాలము నిర్వహణకు అగు వేతనముల ఖర్చు వివరములు :

12 నెలలకుసిబ్బందివేతనములు = (12 x 1,02,000 /ఒక నెలకు)= Rs.12,24,000.00

| | |
|---|---|
| ESI @3.25% | = Rs. 39,780.00 |
| EPF @13% | = Rs. 1,59,120.00 |
| GST@18% | = Rs.2,20,320.00 |
| సర్వీసు చార్జెస్ (APCOS)@ 1% | = Rs. 12,240.00 |

--------------------

**మొత్తము = Rs.16,55,460.00**

------------------------

పై తెలిపిన పట్టిక నందలి సిబ్బందిని అజిత్ సింగ్ నగర్, 60 వ డివిజన్‌లోని హిందూ బరియల్ గ్రౌండ్ నందు నిర్మించిన LPG గ్యాస్ ద్వారా నడపబడు దహన వాటిక నిర్వహణకు ఒక సంవత్సరముపాటు వినియోగించుకొనుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.16**,55,460/-** ను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి వెచ్చించుటకు అవసరమగు పరిపాలనా అనుమతి మంజూరు కొరకు మరియు సిబ్బందిని APCOS ద్వారా నియమించు కొనుటకు తయారు చేసిన చర్చనీయాంశము కౌన్సిల్ ఆమోదము కొరకు సమర్పించడమైనది. (Rc.E3-107487/2021)

17/294- ఆంధ్రప్రదేశ్ లో క్లాప్ ప్రోగ్రాములో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల నివాస గృహములు, నివాసేతర వ్యాపార భవనాలు మరియు మురికివాడలుగా నోటిపై చేయబడియున్న ప్రాంతాలలో రోజువారి తడిచెత్త, పొడిచెత్త సేకరణ 100% నిర్వహించుటకు మరియు పరిసరాల పరిశుభ్రత, మురుగు కాల్వల సిల్ట్ తొలగించుటకు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ లోని పూడిక తొలగింపును నిర్వహించుటలో భాగముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలో ఈ కార్యక్రమ నిర్వహణకు యూజర్ ఛార్జీ వసూలు చేయుటకు నివాసేతర గృహాలు (నాన్ రెసిడెన్షియల్) మరియు నివాస గృహములకు యూజర్ ఛార్జీలు అమలు చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తము వివరములు ఈ క్రింది తెలిపిన స్టేట్మెంట్ నందు తెలియచేయడము జరిగినది.

<table>
<tr><th>S. No.</th><th colspan="2">Category of Users</th><th>User Charges per month in Rs.</th></tr>
<tr><td colspan="4">In Rupees per Month</td></tr>
<tr><td rowspan="2">1</td><td rowspan="2">Households</td><td>Non Slum Area</td><td>120</td></tr>
<tr><td>Slum Area</td><td>30</td></tr>
<tr><td>2</td><td colspan="2">Late payment Fee</td><td>15/month</td></tr>
<tr><td colspan="4">Commercial establishments & shops</td></tr>
<tr><td>3</td><td colspan="2">Large Restaurants & Hotels – above 1000 Sft</td><td>1500</td></tr>
<tr><td>4</td><td colspan="2">Medium Restaurants & Hotels – 501 Sft to 1000 Sft</td><td>1000</td></tr>
<tr><td>5</td><td colspan="2">Small Restaurants & Hotels – Up to 500 sft</td><td>500</td></tr>
<tr><td>6</td><td colspan="2">Bar & Restaurants</td><td>3000</td></tr>
<tr><td>7</td><td colspan="2">Fast food and other road side eateries/mess/juice shops etc</td><td>300</td></tr>
<tr><td>8</td><td colspan="2">Bakeries and Sweets Shops</td><td>350</td></tr>
</table>

| S. No. | Category of Users | User Charges per month in Rs. |
|---|---|---|
| 9 | Lodgings – 5 Star & 7 Star hotels | 15000 |
| 10 | Lodging – 3 Star hotel | 10000 |
| 11 | Lodgings – > 50 Rooms | 5000 |
| 12 | Lodgings – > 20 – 50 Rooms | 3000 |
| 13 | Lodgings – < 20 Rooms | 750 |
| 14 | For all types of wholesalers | 200 |
| 15 | For all types of retail businesses | 150 |
| 16 | For all types of Whole Sale Vegetables and Fruits merchants | 200 |
| 17 | Chicken & Mutton Shops (Managed outside the market) | 300 |
| 18 | Fisheries (managed inside and outside of the market) | 200 |
| 19 | Private Commercial Complex – Small < 10 shops | 1000 |
| 20 | Private Commercial Complex – medium >11 &< 25 | 2500 |
| 21 | Private Commercial Complex / Shopping malls– medium > 25 | 5000 |
| 22 | Private Hostels | 1000 |
| 23 | Movie theatre and entertainment venues | 2500 / screen |
| 24 | Certain types of workshops, textile shops, saw mills, furniture business, etc. | 200 |
| 25 | All types of Offices establishment | 500 |
| 26 | Super markets/Auto mobile show rooms | 750 |
| 27 | Education institutes etc. – small (upto 10 classrooms) | 500 |
| 28 | Education institutes etc. – medium (11 to 20 classrooms) | 750 |
| 29 | Education institutes etc. – Large (above 20 classrooms) | 3000 |
| 30 | Clinic, dispensary, laboratories (up to 20 beds) | 1500 |
| 31 | Clinic, dispensary, laboratories (21 to 40 beds) | 2500 |
| 32 | Clinic, dispensary, laboratories (above 40 beds) | 10000 |
| 33 | Small & cottage industry workshop (only non-hazardous; waste up to 10 Kg per day) | 750 |
| 34 | Godowns, cold storages (only non-hazardous) waste | 1500 |
| 35 | Function hall /Marriage halls / festival halls / exhibition and fairs (up to 2500 sq. m.) | 4000 |
| 36 | Function hall / Marriage halls / festival halls / exhibition and fairs (above 2500 sq. m. & up to 5000 sq.m.) | 7500 |
| 37 | Function hall / Marriage halls / festival halls / exhibition and fairs (above 5000 sq. m.) | 15000 |
| 38 | Late Payment fee for commercial estblishments | 100/month |

**Prosecution and Penalties:**

- For any breaching of the said byelaws, prosecutions and penalties can be levied down as proposed in this document.The penalties mentioned below are for 1st time violation and the penalty amount will be doubled for succeeding violations;

| Sr. | Description of Rule/ Byelaw | | Municipal Corporation (In Rs) |
|---|---|---|---|
| **Littering, Creating Nuisance and Clean Aangan Violation** | | | |
| 1 | Littering/disposing of waste/sewage water on roads/ streets | Residential | 500 |
| | | Commercial | 1000 |
| | | Hotels & Restaurants | 1500 |
| | | Street Vendors | 750 |
| | | Industrial/Medical | 2500 |
| 2 | Spitting | | 250 |
| 3 | Bathing | | 300 |
| 4 | Urinating | | 500 |
| 5 | Defecating | | 500 |

| Sr. | Description of Rule/ Byelaw | Municipal Corporation (In Rs) |
|---|---|---|
| 6 | Feeding animals/birds in non- designated Local Body | 500 |
| 7 | Washing utensils / clothes / any other object | 300 |
| **Segregation, storage, delivery and collection violations** | | |
| 1 (a) | For delivering waste that is not segregated and not stored in separate bins (Individual) | 200 |
| 1 (b) | For delivering waste that is not segregated and not stored in separate bins (Bulk generator) | 1000 |
| 2 | For not delivering bio-degradable waste in a segregated manner as specified – Commercial | 300 |
| 3 | For not storing & delivering Construction and Demolition waste in segregated manner. | 2000 |
| 4 | For not delivering “dry” waste in a segregated manner as specified | 200 |
| 5 | For not delivering garden waste and tree trimmings as specified | 200 |
| 6 | For burning waste. | 500 |
| **Specific Categories / Situations** | | |
| 1 | For not delivering (non- household) fish, poultry and meat waste in a segregated manner, as specified | 750 |
| 2 | For not keeping a house gully clean | 500 |
| 3 | For littering/defecation by pet / owned animals | 1000 |
| 4 | For not cleaning-up after public gathering / event within 4 hours | 1500 |

కావున, పై తెలిపిన క్లాప్ ప్రోగ్రాము అమలు చేయుటకు మరియు యూజరు ఛార్జీలు వసూలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ చట్టం 1965 మేరకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి అధికారము వున్నందున చట్ట నిబంధనలకు లోబడి యూజరు ఛార్జీలు, పెనాల్టీలు మరియు ప్రోసిక్యూషను ఛార్జీలు జూన్–2021 నుండి వసూలు చేయుటకు గాను ముందస్తు ఆమోదము కొరకు (ర్యాటిఫై) కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.F9-104181/2020)

18/295- ప్రపంచంలోని అన్ని దేశాలు మరియు భారతదేశములో కోవిడ్-19 విలయతాండవము చేయుచున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ, భారత ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు, ఉత్తర్వులు జారీ చేయుచూ కోవిడ్-19 నివారణ కొరకు అన్ని చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు ప్రభుత్వము వారి ఆదేశముల ప్రకారం విజయవాడ నగరంలోని 64 శానిటరీ డివిజన్ల యందు, నగరంలోని కొండ ప్రాంతములు, జనసంచారము ఎక్కువగా ఉన్న ప్రదేశములలో మరియు కోవిడ్ బారిన పడిన గృహముల యందు సోడియం హైపోక్లోరైట్ తో ఎటువంటి ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా స్ప్రే చేయించుటకు వర్కర్లు అవసరమై యున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజన్ల యందు కోవిడ్-19 నియంత్రణలో భాగముగా డివిజన్లలో డిస్-ఇన్ఫెక్షన్ కార్యక్రమములు చేపట్టుటకుగాను 150 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులను 80 రోజుల పాటు కాంట్రాక్టర్ల ద్వారా ఈ-ప్రొక్యూర్మెంటు టెండర్లు పిలచి సదరు వర్కును కేటాయించుటకు, మరియు ఒక్కొక్క వర్కరునకు రూ.400/-లు చెల్లించుటకును మరియు ఇతర పన్నులు అన్ని కలిపి అందులకు అగు వ్యయం సుమారుగా రూ.54,00,000/-లు (అక్షరాల యాభై నాలుగు లక్షలు) మంజూరు చేయవలసినదిగాను, సదరు వ్యయమును, కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్ 15-120498/2020)

19/296- శ్రీ పత్తిపాటి వీరాస్వామి (లేటు) అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-2 ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలోని ఏ.ఇ-3 వాటర్ సప్లై సెక్షన్ లోని గాంధీ నగర్ రిజర్వాయరు నందు అవుట్ సోర్సింగ్ పద్దతిలో వాచ్ మెన్ గా పని చేయుచూ ది.3-12-2020 తేదిన అనారోగ్య కారణముగా డ్యూటీ అనంతరము దిగి ఇంటి వద్ద మరణించినారు.

లేటు పత్తిపాటి వీరాస్వామి భార్య అయిన పత్తిపాటి ప్రకాషిణి జి. ఓ. యం.యస్. నెం-25, తేది.18.2.2020 ప్రకారము రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించవలసినదిగా అర్జీలో కోరియున్నారు.

పత్తిపాటి వీరాస్వామి మరణించి నందున గవర్నమెంటు ఉత్తర్వులు జి.ఓ. యం.యస్. నెం.25, తేది.18.2.2020 ప్రకారము రూ.2.00 లక్షలు అతని భార్య అయిన శ్రీమతి పత్తిపాటి ప్రకాషిణి వారికి ఇచ్చుటకు గాను మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-106581/2021)

20/297- శ్రీమతి మణిగ శ్రీదేవి మహమ్మదాలిపురం నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయినిగా పని చేయుచున్నాను అని మరియు నగరపాలక సంస్థ పాఠశాలలో టీచర్ గా పని చేయుచున్న తన భర్త నుండి 2011 సంవత్సరంలో విడాకులు పొంది ఉన్నానని నందిగామలో నివాసం ఉంటున్న 80 సంవత్సరాల వృద్ధులైన తన తల్లిదండ్రులకు సహాయ పడుటకు MP UP SCHOOL కేతవీరునిపాడు నందిగామ మండలం నకు బదిలీ కాబడుటకు గాను NO OBJECTION CERTIFICATE విషయమై విజయవాడ నగరపాలకసంస్థ కౌన్సిల్ వారి తీర్మానం కోరియున్నారు.

కనుక సదరు ఉపాధ్యాయినికి విజయవాడ నగరపాలకసంస్థ పాఠశాల నుండి MP UP SCHOOL కేతవీరునిపాడు నందిగామ మండలం బదిలీ కాబడుటకు గాను NO OBJECTION CERTIFICATE జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.K2-107939/2021)

21/298- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్రా / సి.యం.ఇ.వై. గ్రూపులలో 3274 మందిని కౌన్సిలు తీర్మానము నెం.1, తేది.22-04-2020 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది .

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు డ్వాక్రా/ సి.యం.ఇ.వై. గ్రూపు లలో 3274 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టలు ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు, టిప్పర్ల లోకి ఎత్తుట డ్రైన్లు నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకు గాను అవుట్ సోర్సింగ్ వర్కర్లు గ్రూపులుగా ఏర్పాటు చేయటమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులకు 3274 అవుట్ సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

డ్వాక్వా/ సి.యం.ఇ.వై. గ్రూపుల యొక్క ఒప్పంద కాలపరిమితి కౌన్సిలు వారి తీర్మానము నెం.1, తేది.22-04-2020 ప్రకారము ది.31.03.2021 తో ముగిసినది.

కావున విజయవాడ నగర పాలక సంస్థ 443 గ్రూపులు వారిచే సప్లై చేయబడిన 3274 మంది డ్వాక్వా/సి.యం.ఇ.వై. అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్ర ప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) నిబంధనల ప్రకారము ఏప్రిల్-2021, మే-2021 మరియు జూన్-2021 నెలలకు చెల్లించిన వేతనములు రూ.14,93,92,620/-లను, క్రమబద్ధము చేయుటకును, మరియు డ్వాక్వా/ సి.యం.ఇ.వై. వర్కర్లను మరియొక 9 నెలలు అనగా ది.01.07.2021 నుండి ది.31.03.2022 వరకు పారిశుద్ధ్యపు పనులు నిర్వహించుటకుగాను కొనసాగించుటకును అందులకు అగు వ్యయము 2021-2022 ఆర్థిక సంవత్సరము సాధారణ నిధులలో డ్వాక్వా/ సి.యం.ఇ.వై. అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనముల క్రింద రూ.65 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు, తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F15-113014/2015)

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/299- విదేశీ విద్యా పథకం వలన విదేశాలలో ఉన్నత విద్య చదువుకుంటున్న విద్యార్థులకు ఆ పథకం ఆపి వేయటం వలన తలిదండ్రులు చాలా ఇబ్బందులు పడి అక్కడ ఉన్న విద్యార్థుల చదువు ఆగిపోయే పరిస్థితులు ఉన్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా పథకాన్ని కొనసాగించాలని కోరుతూ ప్రతిపాదన చేస్తున్నాను.

23/300- రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని ప్రజలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలలోని ఇళ్ళు నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకొని ఇళ్ళు నిర్మించి లబ్దిదారులందరికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

24/301- నగరంలో NTR సుజల స్రవంతి కింద నడిచే 2 రూ.లకు 20 లీటర్లు మంచినీటి వాటర్ ప్లాంట్ లకు వచ్చే కరంటు బిల్లులను గతంలో మాదిరిగానే VMC నే చెల్లించే విధంగా తీర్మానం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

25/302- 16వ డివిజన్ లోని గీతానగర్, బాలాజీనగర్ కృష్ణానది మట్టి కరకట్ట ఆక్రమణలకు గురి కాకుండా మరియు వర్షాలకు మట్టి కరిగి క్రింద ఉన్న సిమెంట్ రోడ్డు మీద పడకుండా ఉండుటకు కరకట్ట మీద ఉన్న సిమెంట్ రోడ్డు పగులుచున్న కారణంగా కరకట్ట పటిష్టత కొరకు ఐరన్ ఫెన్సింగ్, పైన సిమెంట్ రోడ్డు ప్రక్కన దిగువన ఉన్న సిమెంటు రోడ్డు ప్రక్కన కాంక్రీట్ వాల్ నిర్మాణము చేస్తూ భూపేష్ గుప్తా నగర్ వాసులు దిగుటకు మెట్ల మార్గాన్ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

26/303- 50 సం.ల నుండి 65 సం.ల మధ్య వయసు గలవారు సహజ మరణం వలన మరణించిన సందర్భములో కూడా YSR బీమా 2 లక్షల రూపాయలు వర్తించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా ప్రతిపాదించుచూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్య బాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

27/304- విజయవాడ నగరపాలక సంస్థకు నగర ప్రజలు ఇప్పటి వరకు అద్దె విలువ ఆధారంగా నిర్ణయించి చెల్లిస్తున్న ఆస్తి పన్నులను ఆస్తి మూల ధన విలువలు ఆధారంగా సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు నెం.16/2020, తేది.23-11-2020 ప్రకారం చేసిన చట్ట సవరణను మరియు ఆ చట్ట సవరణ ననుసరించి ఆస్తి పన్ను పెంచుటకు జారీ చేయబడిన G.O.Ms.No.198 MA&UD (J) Department, dt.24-11-2020 ఉత్తర్వులు రద్దు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ కోరుతూ, ఆస్తి పన్నులు పెంచుటకు నగరపాలక సంస్థ కమీషనరు గారి ద్వారా విడుదల చేయబడిన డ్రాఫ్టు (ముసాయిదా) నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరిస్తూ కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/305- ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ఆరంభమైనందున విజయవాడ నగర ప్రజలపై మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతక విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు నగరపాలక సంస్థ వెంటనే చేపట్టుటకు కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/306- 2016 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు స్వచ్ఛ సర్వేక్షణ్ నియమ నిబంధనల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి ప్రాసెసింగ్ చేయుటకు అవుచున్న ఖర్చుల మొత్తమును నగర ప్రజల నుండి చెత్త సేకరణ సేవ పన్నును యూజర్ ఛార్జీల పేరుతో ది.01-04-2021 నుండి వసూలు చేయుటకు నగరపాలక సంస్థ అధికారులు చేపట్టిన చర్యల వలన నగర ప్రజలపై అదనపు భారం పడుచున్నందున యూజర్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించాలని కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/307- విజయవాడ నగర ప్రజలు నగరపాలక సంస్థకు చెల్లించుచున్న ఆస్తి పన్నులను ఆస్తి యొక్క మూల ధన విలువల ఆధారంగా మార్పు చేస్తూ నివాస భవనం విలువ మొత్తంపై 0.15%, నివాసేతర భవనం మూలధనం విలువ మొత్తంపై 0.30%, ఖాళీ స్థలం విలువ మొత్తంపై 0.50% చొప్పున ఆస్తి పన్నుల రేట్లు సవరించి నిర్ణయించుటకు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరు గారిచ్చిన ఉత్తర్వులు Rc.No.A1-120816/2020, dt.04-06-2021 ప్రకారం విడుదల చేయబడిన ఆస్తిపన్ను రేట్లు షెడ్యూలు డ్రాఫ్టు (ముసాయిదా)

నోటిఫికేషన్ ద్వారా చేపట్టిన చర్యలు వెంటనే రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

31/308- ప్రత్యేక అధికారుల పాలనలో ఆస్థి పన్ను పెంపుకు సంబంధించి ఇచ్చిన G.O.No.198 ముసాయిదా నోటిఫికేషన్ రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/309- ప్రతి డివిజన్ లో మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలు గతంలో ఉండేవి. డివిజన్ సంఖ్య పెరిగినందువలన వాటిని మరల ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

33/310- ఆస్తిపన్ను పెంపుదలను అమలు చేయాలని కమీషనరు గారు విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ను నిలుపుదల చేయాలని ప్రతిపాదన కోరుచున్నాను.

34/311- నగరంలో జులై 1 నుంచి నిలుపుదల చేసిన 50% కాంట్రిబ్యూషన్ శానిటేషన్ స్కీమ్ ను మరల తిరిగి ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

35/312- నగరంలో వీధి వ్యాపారులు మెయిన్ రోడ్ల వెంట చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారి పైన విధించే యూజర్ ఛార్జీలను రద్దు చేయాలనీ, వారికి రక్షణ కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రతిపాదించడమైనది.

36/313- YSR పెండ్లి కానుక పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఈ ప్రభుత్వము వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి అప్లై చేసుకొని ఉన్నటువంటి BC SC ST Minority కుటుంబాలు అన్నింటికీ నిధులు విడుదల చేయాలని ప్రతిపాదించుచున్నాను.

37/314- YSR బీమా పథకం క్రింద పని చేస్తున్న బీమా మిత్రులను ఆపి వేయడం జరిగింది. దీనివల్ల షుమారుగా వేల మంది బీమా మిత్రులు రోడ్డున పడి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున వారి అర్హతలను బట్టి సచివాలయాలలో వారి సేవలను ఉపయోగించుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రతిపాదించడమైనది.

38/315- డివిజన్ లోని శివ శంకర్ నగర్ రోడ్డు పాడయిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నది. కావున ఆ రోడ్డును CC రోడ్డుగా నిర్మాణం చేయవలసినదిగా కోరుచున్నాను.

39/316- JD నగర్ మొదటి కాలనీ రోడ్డు, రెండవ కాలనీ రోడ్డులు పాడయి గోతులమయంగా ఉన్నాయి. కావున ఈ రెండు రోడ్లని CC రోడ్లుగా వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

40/317- 60వ డివిజన్ వాంబే కాలనీ రోడ్లన్నీ పాడైపోయిన కారణంగా క్రొత్త రోడ్లు వేయవలసినదిగా కోరడమైనది. లేదంటే తాత్కాలికంగా మరమ్మత్తులైనా చేయవలసినదిగా కోరడమైనది.

41/318- వాంబే కాలనీలో పెండింగ్ లో ఉన్న పింఛన్ లను పరిష్కారం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

42/319- 5వ డివిజన్ లో గల విజయ నగర్ కాలనీ ఏరియాలో ఉన్న (1) రవి గారి ఇంటి ప్రక్క రోడ్డు (2) ఎన్.సుబ్బారావు గారి ఇంటి ప్రక్క రోడ్డు (3) యాసిన్ ఖాన్ కొట్టు ప్రక్క రోడ్లకు క్రొత్తగా ఎస్టిమేషన్ వేయించి రోడ్లు నిర్మించగలరు.

43/320- 5వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ ఏరియాలో ఉన్న (1) మైత్రీ నగర్ వాటర్ ట్యాంక్ రోడ్డు (2) కల్వరి గిరి స్కూల్ ప్రక్క రోడ్డు (3) 10 MGD వాటర్ ట్యాంక్ ప్రక్క రోడ్డు. పై తెలుపబడిన ఏరియాలలో రోడ్లు లేక స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఎస్టిమేట్ వేయించి రోడ్లు నిర్మించగలరు.

44/321- 5వ డివిజన్ క్రీస్తురాజపురం ఏరియాలో ఉన్న రమేష్ గారి ఇంటి ప్రక్క రోడ్డు మరియు KLM స్కూల్ ఎదురుగా ఉన్న 5 రోడ్లు వర్షం వచ్చినప్పుడు రెయిన్ వాటర్ స్టోరేజ్ అవుతున్నది కావున ఆ రోడ్లు హైట్ చేయించగలరు.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

45/322- 50% కంట్రిబ్యూషన్ పై కాలనీలో శానిటరీ వర్కర్స్ ఎప్పటి నుండో పని చేస్తున్నారు. ఇప్పుడు వారిని విధుల నుండి తొలగించారు. గతంలో మాదిరిగానే వారిని యధావిధిగా 50% కంట్రిబ్యూషన్ పై కాలనీలో శానిటైజేషన్ వర్క్ చేయటానికి వీలు కల్పించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

46/323- 4వ డివిజన్ యందు గురునానక్ నగర్ నుండి నోవాటెల్ వరకు ఉన్నటువంటి సర్వీసు రోడ్డును అభివృద్ధి చేయుటకు కావలసినటువంటి ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుచున్నాను.

47/324- 4వ డివిజన్ యందు అనేక ప్రాంతాలలో, కాలనీలలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు వాటర్ కనెక్షన్ల కోసం త్రవ్వటం జరిగినది. అటువంటి trench ల వలన రోడ్లు కొంతవరకు గోతులమయం అవటం, వాహనదారులు ఇబ్బంది పడటం జరుగుచున్నది. అటువంటి గోతులను వెంటనే పూడ్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/325- ది.04-06-2021న విజయవాడ నగరపాలక సంస్థ వారు G.O.Ms.No.198 లోని ఆస్థిపన్ను విధింపుకు నియమాలు 2020 ని అనుసరించి, ఆస్థుల క్రయ, విక్రయాలు రిజిస్ట్రేషన్ స్టాంపుల డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థల మూలధన విలువలు ఆధారముగా ఆస్థిపన్ను విధించుటకు నిర్దేశించి యున్నారు. దాని ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ వారు నోటిఫికేషన్ జారీ చేసి యున్నారు. ఆ నోటిఫికేషన్ పై ప్రజలు అనేక అభ్యంతరములు వ్యక్తం చేయుచున్న దృష్ట్యా, ఆ నోటిఫికేషన్ ఉపసంహరించుటకు తీర్మానించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

49/326- కౌన్సిల్ తీర్మానము నెం.142, తేది.12-02-2021న నివాస ప్రాంతములు మరియు వాణిజ్య ప్రాంతముల యందు యూజర్ ఛార్జీలు (చెత్తను సేకరించుటకు) విధించుటకు తీర్మానించి యున్నారు. ఆ తీర్మానము ప్రకారము యూజర్ ఛార్జీలు వసూలు చేయుట సమంజసం కాదనీ, ఇప్పటికే అనేక రకాలుగా పన్నులు వసూలు చేయుచున్నారు కాబట్టి సదరు తీర్మానమును రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

50/327- 5వ డివిజన్ లో గల అమ్మ కళ్యాణమండపం దగ్గర నుండి విజయనగర్ కాలనీ వరకు ఉన్న క్రీస్తురాజపురం మెయిన్ రోడ్డుకి దేవినేని రాజశేఖర్ (నెహ్రు) గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/328- 5వ డివిజన్ లో గల సున్నపు బట్టీల ఏరియాలో ఉన్న సచివాలయం నెం.18 ప్రక్కన షుమారు 10 సెంట్లు ఖాళీ స్థలము ఉన్నది. ఆ ఖాళీ స్థలము చుట్టూ గోడ నిర్మించి పార్కు ఏర్పాటు చేయించగలరు.

52/329- 5వ డివిజన్ లో గల అరుళ్ నగర్ ఏరియాలో కార్పోరేషన్ సైట్ ఉన్నది. ఆ సైట్ లో కొత్తగా కమ్యూనిటీ హాల్ నిర్మించగలరు.

**<u>కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

53/330- 4వ డివిజన్ లో APIIC కాలనీలో గల పార్కునకు మాజీ మంత్రివర్యులు కీ.శే. దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు ఆ పార్కులో మా సొంత నిధులతో కీ.శే. దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

54/331- 3వ డివిజన్ లో గల క్రింది ఉదహరించబడిన ఏరియాలలో విగ్రహములు క్రొత్తగా నిర్మించగలరు.

1) పడవులరేవు starting BRTS రోడ్డు

2) ఎగ్జిక్యూటివ్ క్లబ్ జంక్షన్

3) నిర్మల సైట్ స్కూల్ జంక్షన్

4) రామవరప్పాడు రింగ్ జంక్షన్

క్రొత్తగా దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) విగ్రహాలను నిర్మించగలరు. (సొంత నిధులతో)

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

55/332- పాత పోలీస్ స్టేషన్ వీధి చివర కరకట్ట ప్రక్కన గల స్థలం మురికి కూపంగా ఉండుట, చెత్తా చెదారం వేయుట వలన మరియు రాత్రి సమయములో సంఘ విద్రోహ శక్తులకు నిలయంగానూ, ఎప్పుడూ గొడవలు చేయుచూ ఉండేవారు.

స్థానికుల సహాయంతో సదరు ప్రాంతమును పార్కుగా అభివృద్ధి పరచినారు. అమరజీవి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహమును కూడా నెలకొల్పి యున్నారు.

సదరు ప్రాంతమును నగరపాలక సంస్థ వారు పార్కుగా అభివృద్ధి పరచవలసినదిగా మరియు సదరు పార్కునకు “డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి” పేరుగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

56/333- నల్లగేటు సెంటర్, కృష్ణలంక ప్రాంతములో గల APSRM హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మించిన “ఇండోర్ స్టేడియం” ను వెంటనే ప్రారంభోత్సవం చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

57/334- రామచంద్రనగర్ లో మహేంద్ర షోరూమ్ Dr.No.48/6/11/16 వద్ద గల ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

సదరు ప్రాంతములో ఉన్న అభివృద్ధి కమిటీ వారు గౌ.కమీషనరు గారికి అనేక దఫాలుగా విన్నపాలు ద్వారా తెలిపినారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/335- కామినేని నగర్ మెయిన్ రోడ్డులో ఉన్న “కామన్ సైట్” ను పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

59/336- కోవిడ్-19 మూడవ దశ ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో ఆరంభమవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (W.H.O) ప్రకటిస్తున్నది.

కావున, కోవిడ్-19 మూడవ దశ వ్యాప్తి నుండి విజయవాడ నగర ప్రజల్ని రక్షించుటకు అవసరమైన చర్యలు ముందస్తుగా చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

60/337- విజయవాడ నగర ప్రజలు నివసిస్తున్న గృహాలను ఆయా నివాసస్తులకు ధృవీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పట్టాలు మంజూరు చేసి ఇచ్చినది. ఆ విధంగా జారీ చేయబడిన పట్టాదారులందరి నివాస గృహాలకు ఆస్తిపన్ను ఏర్పాటు చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

61/338- డివిజన్ కి సమీపంలో పండ్ల హోల్ సేల్ మార్కెట్ ఉండటం వలన రిటైల్ వ్యాపారులు మా డివిజన్ లో తోపుడు బండ్ల మీద బుట్టలతో ఎక్కువగా ప్రతి కాలంలోనూ పండ్లు అమ్ముతుంటారు. అవి కొనడానికి నగరంలో చాలా మంది ఇక్కడకు వస్తుంటారు. ఉదయం నుంచి రాత్రి వరకు అమ్ముకునే వారు ఇక్కడే ఉంటారు. వారికి మలమూత్ర విసర్జనకు కష్టంగా మారింది. కావున సులభ కాంప్లెక్స్, లేక రెడీ మేడ్ మరుగు దొడ్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

డార్మెటరీని ఏర్పాటు చేసినచో ప్రజల సౌకర్యాలు తీర్చడంతో పాటు నగరపాలక సంస్థకు ఆదాయం కూడా సమకూరును.

డార్మెటరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

62/339- డివిజన్ లో 24 స్పీడ్ బ్రేకర్లు అవసరం ఉంది. దయచేసి వెంటనే మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

63/340- 32వ డివిజన్ లో కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంది. ఇంతకు మునుపు ఇన్ని కుక్కలు ఉండేవి కావు. చిన్న పిల్లల్ని ఎక్కువగా కరుస్తున్నాయి. రైల్వే ఎంప్లాయిస్ ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలో డ్యూటీల నిమిత్తము అర్ధరాత్రి వచ్చేవాళ్ళు వెళ్ళే వాళ్ళు ఎక్కువగా ఉంటారు. దయచేసి ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

64/341- ప్రతిరోజు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగుతుండటం వలన బసవతారక నగర్ లోని ప్రధాన రహదారులను 3 సం. క్రితం అప్పటి MLA గౌ.శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు ఎత్తు పెంచి క్రొత్త రోడ్లను నిర్మించారు. వాటికి అనుసంధానంగా ఉన్న చిన్న రోడ్లను కూడా ఎత్తు పెంచి కొత్తవి నిర్మించుటకు Estimates వేయించారు. తరువాత ప్రభుత్వం మారడం వలన ఈ రోజు వరకు ఈ సమస్యను ఎవరూ పట్టించుకోలేదు. అంతర్గత రోడ్లు పల్లంగా ఉండుట వలన ప్రతిరోజు డ్రైనేజీలు పొంగడం, వర్షం వచ్చినప్పుడు నీరు నిలబడి పోవడం, సైడు కాలువలు పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి ఆవుతున్నారు. డ్రైనేజీ వాసనను భరించలేకపోతున్నారు. అంతర్గత రోడ్లు 5 అడుగుల వెడల్పుకు మించి లేకపోవడం వలన తక్కువ ఖర్చుతోనే వీటిని నిర్మించవచ్చును. వీటిని ఎత్తుపెంచి సైడు కాలువలతో సహా క్రొత్త రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

65/342- 32వ డివిజన్ లో ఉన్న కర్మల భవనం శిధిలావస్థకు చేరుతోంది. ఏ విధమైన సౌకర్యాలు లేకపోవడం వలన ఎవరూ వినియోగించుకోవడానికి ముందుకు రావడం లేదు. పూర్తిగా పాడవక ముందే మేల్కొని మరమ్మత్తులు చేయించి వాడుక లోనికి తెచ్చిన యెడల నగర పాలక సంస్థకు ఆదాయం సమకూరుతుంది. వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

66/343- డివిజన్ లో SC ST లు ఎక్కువగా నివసించే ప్రాంతం కావడం వలన అప్పటి MLA గౌ.బోండా ఉమా ఉమామహేశ్వర రావు గారు రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా కాలువ ఒడ్డున ఉన్న స్థలంలో SC ST కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంఖుస్థాపన చేసి ఉన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంతవరకు దాని ప్రస్తావన లేదు. కాలువ ఒడ్డున చాలా ఖాళీ స్థలం ఉన్న దరిమిలా వెంటనే కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

67/344- కౌన్సిల్ సభ్యులు ప్రతిపాదించిన అంశాలను ఆఫీస్ రిమార్కులకు పంపినపుడు కాలయాపన లేకుండా ఆ అంశానికి సంబంధించి ఆఫీస్ రిమార్కులతో తదుపరి కౌన్సిల్ జరిగే సమయానికి పూర్తి వివరాలతో కౌన్సిల్ లో పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/345- నగరపాలక సంస్థ లో హెల్త్, శానిటేషన్ కొరకు 17-4-21 నాడు జరిగిన కౌన్సిల్ లో 150 మంది వర్కర్ లను నియమించుకొనుటకు ఆమోదం జరిగినది. ఈ ఆమోదానికి ప్రభుత్వం వారి అనుమతి రాగానే అవినీతికి తావు లేకుండా నగరం లోని సీనియారిటీ ప్రకారం డ్వాక్రా గ్రూపులకు ప్రాతినిధ్యం ఉండే విధంగా లేదా గ్రూపులలో వారి కుటుంబ సభ్యులను చేర్చుకోవటం గానీ చేయాలని వ్యక్తిగతంగా ఎవరినీ తీసుకోకుండా అంతా పారదర్శకంగా ఉండే విధంగా బహిరంగ ప్రకటన చేసి వర్కర్ ని నియమించే విధంగా తీర్మానం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

69/346- న్యూ ఆర్.టి.సి. కాలనీ లోని లుక్కా రామారావు వీధి పూర్తిగా పల్లంగా ఉండి, వర్షం నీరు నిలిచ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. కావున, ఆ రోడ్డు CC రోడ్డుగా ఏర్పాటు చెయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/347- 13వ డివిజన్ లోని శివశంకర్ నగర్ రోడ్డు చాలా అధ్వాన్నంగా గోతులు పడి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ రోడ్డును CC రోడ్డుగా వేయించవలసినదిగా కోరుచున్నాను.

71/348- నగరంలో VMC వారు అధికారికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలలో ప్రోటోకాల్ విధానాన్ని గౌరవిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధులైన కార్పోరేటర్లకు సమాచారాన్ని ఇచ్చి కార్యక్రమాలు ఉండే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

72/349- విజయవాడ తూర్పు నియోజక వర్గము నందు కొన్ని కాలనీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించుటకు ఆనాడు నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితి దృష్ట్యా కార్మికులు కొరత దృష్ట్యా కాలనీ వారు 50%, నగరపాలక సంస్థ 50% కాంట్రిబ్యూషన్ విధానంలో గత 15-16 సంవత్సరాలుగా పని చేయుచున్నారు. యూజర్ ఛార్జీలు జులై-1వ తేదీ నుండి విధించుచున్నాము. మీరు పనులకు రావద్దు అని 50% కాంట్రిబ్యూషన్ ఆపివేయుచున్నాము అని తెలియజేయడం జరిగినది. ఇది చాలా అన్యాయం. కావున, 50% కాంట్రిబ్యూషన్ కడుతున్న కాలనీలలో పని చేయుచున్న కార్మికులు అందరినీ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులుగా గుర్తించవలసినదిగా వారి జీవితాలను నిలబెట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వి.ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

73/350- 33వ డివిజన్ జి.ఎస్.రాజు రోడ్డులో ఉన్న కర్మల భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్న సందర్భములో తక్షణమే ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదన ఎజెండాలో పొందుపరచవలసినదిగా కోరడమైనది.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదన:</u>**

74/351- 4th Division APIIC Colony లో గల పార్కుకి Devineni Rajasekhar (Nehru) గారి పేరు నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు ఆ పార్కులో Devineni Rajasekhar (Nehru) గారి విగ్రహము కూడా ఏర్పాటు చేయించగలరు.

**<u>శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

75/352- 19వ డివిజన్ లో ఎక్కడా ఇప్పటివరకు ఒక్క కమ్యూనిటీ హాలు లేకపోవడంతో చిన్నపాటి సమావేశాలకు కూడా కష్టంగా ఉంది. మరియు డివిజన్ కి సంబంధించి 66, 67 సచివాలయాలు మాకు దూరంగా ఉన్నందువలన ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున, 19వ డివిజన్ లో నందమూరి రోడ్డులో గల VMC స్థలంలోని కొంత స్థలాన్ని కమ్యూనిటీ హాలుకు మరియు 66, 67 సచివాలయాల నిమిత్తం కేటాయించి నిర్మాణము చేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

76/353- 22వ డివిజన్ లోని 1) కొత్త మిషన్ రోడ్డు 2) గంగానమ్మ టెంపుల్ రోడ్డు 3) ఆనంద భవన రోడ్డు. ఈ మూడు రోడ్లకు CC రోడ్లు వేయవలవలసినదిగా కోరుచున్నాను. గత 4 సం.లుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం త్రవ్వి వదిలేశారు. ప్రజలు రోడ్లు లేక బాగా ఇబ్బంది పడుచున్నారు. కావున, ఈ 3 రోడ్లను వెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

77/354- కృష్ణలంక 22వ డివిజన్ లో సత్యం హోటల్ ఎదురుగా జంక్షన్ లో DCM హోటల్ దగ్గర తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. ఈ సెంటర్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయగలరు. 20, 21, 22 డివిజన్ ల ప్రజలు ఈ మార్గంలో ప్రయాణాలు చేస్తారు. ఇది ప్రజలందరికీ అవసరమైన కార్యక్రమము. కావున, ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

78/355- 45వ డివిజన్ లో నివాసిత ప్రాంతాలు ఎక్కువగా ఉండుట మరియు కొత్తగా కాలనీలు నిర్మించుట వలన టిడ్కో గృహ సముదాయాలు నిర్మించుట వలన నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నది. నాలుగు స్తంభాల సెంటర్ వద్ద గల వాటర్ ట్యాంక్ నుండి సితార బూస్టర్ ద్వారా మా ప్రాంతమునకు మంచి నీరు వచ్చుచున్నవి. చివరి ప్రాంతములకు ఫోర్సుగా వాటర్ రావడం లేదు. మరియు వేసవి కాలంలో నీటి టాంకులు (ట్రాక్టర్ల ద్వారా) వాటర్ సప్లయి చేయడం జరుగుచున్నది. కనుక, అధికారులు సదరు సమస్యను పరిష్కరించుటకు కటేళా ప్రాంతములో వాటర్ ట్యాంక్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

79/356- 45వ డివిజన్ రోటరీ నగర్ ప్రాంతములో పేదవారు ఎక్కువగా నివసించుచున్నారు. చుట్టుప్రక్కల గల ప్రాంతాలలో కనీసం కమ్యూనిటీ హాల్స్ కూడా లేవు.

అక్కడి ప్రాంతాలలో నివసించుచున్న బీద, బిక్కి వారు వారి నివాసిత ప్రాంతాలలో వివాహములకు వ్యయప్రయాసలకు గురి అవుతున్నారు.

కావున సదరు సమస్యను పరిష్కరించుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

80/357- 7వ డివిజన్ లో ఉన్న 89, 90 సచివాలయాలు సెంట్రల్ నియోజక వర్గములో కలవు. సదరు సచివాలయాలు తూర్పు నియోజక వర్గమునకు మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/358- 7వ డివిజన్ సున్నపు బట్టీ సెంటర్ వద్ద గల దాసరి రమణ నగర్, ఇందిరానగర్ రోడ్లు అధ్వాన్నముగా ఉన్నవి. ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండుట వలన స్థానికులు దోమల వలన రోగాల పాలవుతున్నారు. తక్షణమే కాలువలు, రోడ్డు నిర్మించుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/359- 2వ డివిజన్ లో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుచున్నారు. వాటర్ సప్లై ఎక్కువగా అర్ధరాత్రి వేళ ఇస్తున్నారు. కనుక, కార్మికనగర్, దేవినేని నగర్ కొండ పైన వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు సరియైన సమయములో నీటి సరఫరా చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

83/360- 2వ డివిజన్ మాచవరం క్వారీ ప్రాంతములో మురుగు నీటి నిల్వ మరియు వర్షం వల్ల వచ్చు నీటి వల్ల ఆ ప్రాంతము మునిగిపోవడం జరుగుచున్నది. ఆ ప్రాంత ప్రజలు ఆ నిల్వ ప్రాంతాన్ని ఆక్రమిస్తున్నారు. కనుక, ఆ మురుగు నీటి చుట్టూ గోడ నిర్మించి దానికి పై కప్పు నిర్మించి ఆ ప్రాంత ప్రజల సమస్యను తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

84/361- 7వ డివిజన్ మొగల్రాజపురం చంద్ర రాజేశ్వరరావు నగర్ లో పటమట కన్నమ్మ ఇంటి వరకు గతంలో సైడు కాలువలు CC రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యాలు కల్పించినారు.

పటమట కన్నమ్మ ఇంటి నుంచి పచ్చ గొడుగుల చిన్న ఇంటి చివరి వరకు సైడు కాలువలు, CC రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహార్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

85/362- 9వ డివిజన్ నందు చంద్రబాబు నాయుడు కాలనీ నుంచి S.V.S.కల్యాణమండపం వరకు ఉన్నటువంటి సర్వీసు రోడ్డును అభివృద్ధి చేయుటకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుచున్నాను.

86/363- 9వ డివిజన్ నందు బందరు కాల్వ కట్ట వద్ద ఉన్నటువంటి CC రోడ్డు చేపల మార్కెట్ నుండి స్క్రూ బ్రిడ్జి వరకు అధ్వాన్నముగా ఉన్నది. కనుక CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

87/364- 9వ డివిజన్ లోని రాఘవనగర్ లోని CC రోడ్డు మధ్యలో పెద్ద గాడి పడినది. వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నది. తరచూ వాహనదారులు పడిపోతున్నారు. కావున తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

88/365- 9వ డివిజన్ లోని వెంకటరత్నం మాష్టారు వీధి మరియు ప్రక్కన ఉన్నటువంటి CC రోడ్డు అధ్వాన్నముగా ఉన్నవి. కనుక ప్యాచ్ వర్క్ లు చేయించవలసినదిగా కోరుచున్నాను.

89/366- 9వ డివిజన్ కాల్వ కట్ట మీద జాస్తి వారి వీధి చివర ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్స్ పని చేయడం లేదు. అవి పూర్తిగా పనికిరాని పరిస్థితిలో ఉన్నవి. కనుక, వాటిని పునరుద్దరించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ మరియు 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

90/367- 23వ డివిజన్ లోని అన్ని ఏరియాల లోని వీధులన్నింటికీ రోడ్ల పేర్లు తెలియక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు మరియు డివిజన్ మొత్తము కూడా హాస్పిటల్స్ తో మరియు వ్యాపారాలతో కూడుకున్న ఏరియా కాబట్టి అన్ని రోడ్లకు ప్రజలకు కనబడేలా, అర్థం అయ్యేలా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/368- గత 15 సం.ల నుండి విజయవాడ నగరంలో వితంతువులు పెన్షన్ తీసుకుంటున్నారు. వారిని క్రొత్తగా డెత్ సర్టిఫికేట్ లను తేవలసినదిగా కోరుచున్నారు. ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లకు గాను రేషన్ కార్డులలో భర్త పేర్లు తొలగించలేదని, చాలా మందికి పెన్షన్లను తొలగించియున్నారు. కాబట్టి ఇలా తొలగించబడిన వారందరినీ మరలా అర్హులుగా ప్రకటించి వారికి పెన్షన్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

92/369- 23వ డివిజన్ లోని గవర్నర్ పేట, సూర్యారావు పేట ఏరియాలలో సైడ్ డ్రైన్ లు అసంపూర్తిగా ఉండుట వలన వర్షాకాలం కాబట్టి రోడ్ల పైకి నీరు చేరి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాగే దోమలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ మురుగు నీటి వలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుచున్నారు. కావున యుద్ధ ప్రాతిపదికన సైడ్ డ్రైన్ లు పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

93/370- APSRM హై స్కూల్ గ్రౌండ్ లోతట్టు ప్రాంతముగా వుండుట వలన వర్షాలు పడినప్పుడు వర్షపు నీరుతో గ్రౌండ్ అంతా మునిగిపోతుంది. చుట్టుప్రక్కల ప్రాంతం ఎంత మెరకగా ఉన్నదో సదరు గ్రౌండ్ కూడా అంత మెరక చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

94/371- 51వ డివిజన్ లో పితాని అప్పల స్వామి వీధి నందు గల రాజా హై స్కూల్ దక్షిణ గోడ వైపు గల ఖాళీ స్థలంలో అన్ని రకాలుగా ఉపయోగపడే కర్మల భవనము నిర్మించవలయును.

కొండ పై భాగములో నివసించే ప్రజలు ఎవరైనా చనిపోయినచో మృత దేహాలను తరలించే వరకు మరియు దినములు, కర్మకాండలు జరుపుకొనుటకు ఒక భవనమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

95/372- 28వ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీ లోని 1వ లైను మొదటిలో SRWA 24 (డోర్ నెం.21-10-90) ఇంటివద్ద కీ.శే.వంగవీటి రంగా గారి విగ్రహం పెట్టుకొనుటకు అక్కడ నివసించు రంగా గారి అభిమానులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

96/373- 28వ డివిజన్ లోని భానునగర్ పూనూరు సుబ్బరామిరెడ్డి రోడ్డు పూనూరు సుబ్బరామిరెడ్డి నగర్ లో షుమారు 40 సం.ల నుండి 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అక్కడ వారికి కనీస సదుపాయాలు లేక ఇబ్బంది పడుచున్నారు. అక్కడి నీరు బయటకు పోవుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గానీ, సైడ్ డ్రైన్లు గానీ లేవు. రోడ్లన్నీ కచ్చాగా ఉండుట వలన నడవటానికి కూడా ఇబ్బందిగా ఉన్నది. కావున వారికి కనీస సదుపాయాలను కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

97/374- 26వ డివిజన్ కాకాని నగర్ 8వ రోడ్డు గౌస్ వీధిలో సైడు కాలువ కట్టటంతో రోడ్డు పల్లం అయి వర్షపు నీరు నిలిచి అసౌకర్యముగా ఉంటుంది. ఆ రోడ్డును బాగు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

98/375- 26వ డివిజన్ పటేల్ రోడ్డు వినాయకుడి గుడి దగ్గర నుండి గుంటలు పడటం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. గుంటలు సరిచేసి రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

99/376- 26వ డివిజన్ మాచవరంలో కల శ్మశానవాటికలో పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందికరంగా ఉంది. దానిని బాగు చేయించి అందరికీ అందుబాటులోనికి తీసుకురావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

100/377- 26వ డివిజన్ రైవస్ కాలువ ఒడ్డు రోడ్డు గత 2 సం.ల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు త్రవ్వి ఉన్నారు. దానిని బాగుచేసి ప్యాచ్ వర్క్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

101/378- 6వ డివిజన్ లోని మెట్రో ఎదురుగా కీ.శే. గౌ. డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి మరియు గౌ. కీ.శే. దేవినేని రాజశేఖర్ (నెహ్రు) గారి విగ్రహాలను నా యొక్క సొంత నిధులతో నిర్మించాలని నిర్ణయించుకున్నాను. కావున, ఆఫీసు వారు సదరు ప్రాంతమును పరిశీలించి త్వరితగతిన పర్మిషన్ ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జనా రెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

102/379- 30వ డివిజన్ బుడమేరు కట్ట రైల్వే ట్రాక్ నుంచి ఆచంట వెంకటరత్నం బ్రిడ్జి వరకు సైడ్ మార్జిన్స్ లో ఖాళీగా ఉన్న స్థలమును పార్కు మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

103/380- విజయవాడ నగరపాలక సంస్థ జారీ చేసిన TDR బాండ్ లను ఆధారము చేసుకొని అనేక లక్షల రూపాయలకు నకిలీ TDR బాండ్లు రూపొందించి కొన్ని ముఠాలు ప్రయత్నించినట్లుగా, అనేక మంది నకిలీ బాండ్ల విషయములో మోసపోయినట్లుగా తెలియవచ్చింది. ఈ నకిలీ బాండ్ల విషయముపై కూలంకష విచారణ జరుపుటకు విజిలెన్సు వారికి తెలియచేయుచూ నగరపాలక సంస్థ తరపున పోలీస్ కేసు కూడా పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

104/381- 8వ డివిజన్ లో స్ట్రీట్ లైట్ రిపేర్ వర్క్స్ EESL ద్వారా జరుగుచున్నవి. EESL ద్వారా హై ఓల్టేజి లైట్స్ లేక డివిజన్ లో స్ట్రీట్ లైట్ వర్క్ పెండింగ్ లో ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి పూట సమయములో ఈ లైట్లు వెలగని కారణముగా దొంగతనాలు, బ్లేడు బ్యాచ్, అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి. వర్కర్స్ కి EESL ద్వారా శాలరీస్

ఇప్పించి డివిజన్ లో స్ట్రీట్ లైట్స్ రిపేర్స్ వెంటనే చేసే విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

105/382- 34వ డివిజన్ లోని పలు పనులు శాంక్షన్ కాబడి ప్రారంభం కాకుండా పెండింగ్ లో ఉన్నవి. కనుక, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభం అయ్యే దిశగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

106/383- 34వ డివిజన్ పరిధి లోని మ్యాంగో మార్కెట్ కళ్యాణమండపమునకు (VMC) స్థానికుల కోరిక మేరకు శ్రీ V.M.రంగా మ్యాంగో మార్కెట్ కళ్యాణమండపంగా పేరు ఆమోదించవలసినదిగా మరియు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

107/384- నగరంలో సచివాలయ వ్యవస్థలో పని చేస్తున్న వార్డు వాలెంటీర్లు రోజంతా పనిచేసి అతి తక్కువ వేతనాలు పొందడం వలన కొందరు వారి విధుల నుండి వైదొలగి వెళ్ళుచున్నారు. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఆటంకాలు ఏర్పడుచున్నవి.

సచివాలయ వార్డు వాలెంటీర్ల గౌరవ వేతనాలు సవరించి ప్రతి నెలా రూ.10,000/-లు చెల్లించునట్లుగా తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

108/385- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నియు సచివాలయ వ్యవస్థ ద్వారా నిర్వహించబడుచున్నవి. సచివాలయ ఉద్యోగ సిబ్బంది పని విధానం మొత్తం ప్రజలతో నమ్రతగా సమన్వయపరచుకొనుచూ కొనసాగించాలి.

సచివాలయ ఉద్యోగ సిబ్బంది పని తీరు ఆశ్రిత పక్షపాత ధోరణి లేకుండా పారదర్శకంగా కొనసాగించడానికి అధికారులు మానిటరింగ్, పర్యవేక్షణ కొనసాగునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

109/386- విజయవాడ నగర ప్రజలకి శాశ్వత నివాస గృహాలు కేటాయించుచున్న "జగనన్న కాలనీలు" లో గృహ నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన అంతయు ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్నందున నగరపాలక సంస్థకు ఆర్థిక నిర్మాణ భారం లేకుండా గృహ నిర్మాణ ప్రక్రియ మొత్తం "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ" ద్వారా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

110/387- జగనన్న YSR బీమా పథకమును మరణించిన వ్యక్తి వయస్సుతో నిమిత్తము లేకుండా సహజ మరణానికి రూ.2,00,000/-లు ప్రమాద కారణంగా మరణిస్తే రూ.5,00,000/-లు మరణించిన కుటుంబానికి చెందిన లబ్దిదారులకు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

111/388- వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ, చేనేత, మత్స్య కార్మికులు, ట్రాన్స్ జెండర్లు తదితర పెన్షన్లు పొందుటకు అర్హులైన లబ్దిదారులు అందరికీ వెంటనే మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

112/389- వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ, ట్రాన్స్ జెండర్లు, చేనేత, మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు ప్రతి సంవత్సరం పెంపుదల చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి ప్రస్తుతం 2 సం.ల కాలం ముగిసినది. పెన్షన్లు పెంపుదల చేయబడలేదు.

కావున, అర్హులైన ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకములు పొందుచున్న వారి పెన్షన్లు వెంటనే పెంపుదల చేసి ఆర్థికంగా సహాయపడాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

113/390- విజయవాడ నగరంలో "డి" ఫారం పట్టాలు లబ్దిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగకపోవడం వలన లబ్దిదారులు వారి కుటుంబ జీవనోపాధి వివాహాది కుటుంబ అవసరాల నిమిత్తము బ్యాంకుల నుండి ఋణ సహాయం పొందుటకు అవకాశం లేక వారు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొనుచున్నారు. "డి" ఫారం పట్టాలన్నియు రిజిస్ట్రేషన్ చేయటం వలన నగరపాలక సంస్థ, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. లబ్దిదారులు ఆర్థిక సమస్యల నుండి రక్షింపబడతారు.

కావున, "డి" ఫారం పట్టాలు అన్నియు లబ్దిదారునికి రిజిస్ట్రేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఉత్తర్వులు (G.O.) మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

114/391- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పరిపాలనా సౌలభ్యం నిమిత్తం నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు అనేక మంది రిటైర్మెంట్ పొందుతున్నారు. నగర విస్తీర్ణం పెరిగి నగరపాలక సంస్థలో అనేక నూతన విభాగాలు ఏర్పడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అందులకు అనుగుణముగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోస్టుల సంఖ్య పెంచుట లేదు. దీనివలన ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారిపై అధిక పని వత్తిడి, భారం ఎదుర్కొనుచున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న అన్ని క్యాటగిరీ పోస్టులలో వెంటనే తగిన ఉద్యోగ నియామకం చేపట్టాలని మరియు నగర విస్తీర్ణమునకు అనుగుణముగా కొత్త పోస్టుల మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

115/392- విజయవాడ నగరంలో వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవించే పేద, మధ్య తరగతి ప్రజలు, చిరు వ్యాపారులు, చిన్న చిన్న హాకర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొనుచూ ఆకలి బాధలు అనుభవిస్తున్నారు. అటువంటి కుటుంబాల ఆర్థిక, ఆకలి బాధలు నివారణ నిమిత్తము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 6 నెలల పాటు నెలకు రూ.10,000/- లు చొప్పున ఉచితముగా ఆర్థక సహాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

116/393- విజయవాడ నగరములో కోవిడ్-19 కారణముగా మరణించిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయునట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

117/394- విజయవాడ ప్రజలు కరోనా కారణముగా మరియు సరియైన పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయములో ఇప్పుడు ప్రజలకు భారం అయ్యే విధంగా పాలక పక్షం G.O.196, 197, 198 ప్రకారము ఆస్థిపన్ను మరియు యూజర్ ఛార్జీలతో ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కావున, వెంటనే G.O. లను రద్దు చేస్తూ తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

118/395- డివిజన్ లో C.K.రెడ్డి మెయిన్ రోడ్డు వెంబడి కాలువను సుందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ మరియు పిల్లలు ఆడుకునేందుకు ఒక పార్కు అలాగే రజకులకు దోభీ ఖానా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

119/396- డివిజన్ లో ఇళ్ళ మధ్యలో ఉన్న మాంసం కొట్లను తొలగించి వారి కొరకు బాప్టిస్ట్ పాలెం స్కూల్ నందు షాపులు అలాగే ప్రజలకు అందుబాటులో ఒక కమ్యూనిటీ హాలు డివిజన్ లో చదువుకునే యువతీ యువకులకు ఉచిత గ్రంథాలయము మరియు చదువుకునే SC ST విద్యార్థుల కొరకు ఒక హాస్టల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

120/397- డివిజన్ లో UGD (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) చాలా పాతది అవ్వడం వలన ప్రజలకు ఇబ్బందికరముగా ఉంది. ఎక్కడైనా డ్రైనేజీ పొంగి పొర్లుతుండడం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కంప్లైంట్ పెట్టినా కాని పనివారు రావడం ఆలస్యం అవుచున్నది. కావున, UGD సెక్షన్ గాంధీనగర్ కి మార్చవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

121/398- డివిజన్ ప్రజలకు అందుబాటులో ఒక ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను. మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న అంబేద్కర్ బొమ్మ దగ్గర గల వంతెనను పెద్దదిగా మరియు ఆ ప్రదేశములో ఒక పెద్ద కూడలిగా నిర్మించమని ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

122/399- 54వ డివిజన్ లో ఉండవలసిన 174 వ నెంబరు సచివాలయం 55వ డివిజన్ ఆరు పంపుల బావి అవతల ఉన్నది. దానిని నూతనంగా నిర్మించిన రైతు బజారు భవనం లోకి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

123/400- UGD పైపు లైను పనులు పూర్తి చేయవలెను. (పెండింగ్ లో ఉన్నవి) అలాగే డివిజన్ లోని మూడు ప్రధమ కూడళ్లలో CC రోడ్స్ నిర్మాణం, కాలువలు మరియు రిటైరింగ్ వాల్స్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

124/401- అంగన్ వాడి కేంద్రం మరియు P.H.C భవనం కొరకు విజ్ఞప్తి. 54వ డివిజన్ లో పంజా సెంటర్ లో (ట్రయాంగిల్ పార్కు) డివైడర్లు మరియు చెట్లు, మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ది.15-07-2021 గురువారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

125/402- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివసించు వారిని మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోనికి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నది. కావున అక్కడ పారిశుద్ధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో షుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్నందున సదరు గ్రామ వాసులు నివసించు ప్రదేశములో రోడ్డు ఊడ్చుట, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనందున అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రి చొప్పున మొత్తము 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో ది.30-06-2021 వరకు టెండరు ప్రక్రియ ద్వారా ఆయా కాంట్రాక్టర్లకు కాలానుగుణముగా జక్కంపూడి ఏరియా నందు పారిశుద్ధ్య పనులు అప్పగించడమైనది.

కావున, సదరు పారిశుద్ధ్య పని నిమిత్తము ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రిని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతము DWCUA/CMEY వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.12,000/-లు మరియు ESI @ 3.25% మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టరు కమిషన్ 5% ప్రొవిజన్ ప్రకారము ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,583/-లు కాగా ఒక సంవత్సర కాలమునకు రూ.71,59,000/-లు చొప్పున ఇప్పటివరకు సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి వ్యయము చేయడమైనది.

కాగా కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి సర్క్యులర్ నెం.ROC.No.3908722/2020/B1, dt.15-10-2020 ప్రకారము కాంట్రాక్టు వర్కర్లకు APCOS ద్వారా వేతనములు చెల్లించవలసియున్నది. కానీ, జక్కంపూడి ఏరియా నగరపాలక సంస్థ పరిధిలో లేనందున మరియు జక్కంపూడి గ్రామ పంచాయితీగా ఉన్నందున, ఆయా వర్కర్లను APCOS నందు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నమోదు చేయుటకు ప్రాంతీయ, సాంకేతిక తదితర ఇబ్బందులు ఏర్పడుచున్నవి.

కావున, ఆయా పారిశుద్ధ్య కార్మికుల విషయములో తదుపరి నిర్ణయము జక్కంపూడి గ్రామ పంచాయితీ వారు / జిల్లా పంచాయితీ అధికారి తీసుకొనవలసి యున్నది.

పై విషయములను అనుసరించి జక్కంపూడి ఏరియా నందు పారిశుద్ధ్య పనిని జక్కంపూడి గ్రామ పంచాయితీ వారికి అప్పగించుటకు గాను జిల్లా పంచాయితీ అధికారి, కృష్ణా, మచిలీపట్టణం వారికి లేఖ వ్రాయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-108391/2020)

126/403- మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ వారికి లీజు పద్ధతిపై కేటాయించిన స్థలములో ప్రస్తుతము గల భవనములు చాలా పురాతనమైనందున నిరాశ్రయుల కొరకు భవన పునః నిర్మాణము చేయదలచి యున్నారని, సదరు భవన నిర్మాణము అత్యవసరమై యున్నదనియు, వారి సంస్థ పూర్తిగా ప్రజా విరాళములచే నడపబడుతున్నదనియు, మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ రీజనల్ సూపర్ వైజర్ గారు వారి లేఖ నందు తెలియజేయుచూ వారు చేపట్టిన భవన నిర్మాణము కొరకు చెల్లించవలసిన ఫీజులు రూ.18,83,294/-లు మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగర పరిధిలో గల సెంట్రల్ మండలము లోని బందరు రోడ్డు (ఎం.జి.రోడ్డు) నందు రెవెన్యూ వార్డు నెంబరు: 10, బ్లాకు నెంబరు: 10, ఎన్.టి.ఎస్. నెంబరు: 328 (పాత ఎన్.టి.ఎస్. నెంబరు: 352/ఎ2 మరియు 352/బి1ఎ) గల సర్కారు వారి పోరంబోకు స్థలము వాటర్ రిసోర్సెస్ (PWD) వారి స్థలమును మిషనరీస్ ఆఫ్ ఛారిటీ వారికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 99 సంవత్సరములకు లీజు పద్ధతిపై అనగా 2011వ సంవత్సరము నుండి 2110 వరకు కేటాయించినారు. తదుపరి పై ప్రతిపాదిత భవన నిర్మాణమునకు ప్రభుత్వ మెమో నెం.1388458/M2/2021, తేది.22-04-2021 నందు సెట్ బ్యాక్ మినహాయింపునిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

మరియు మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ వారి ఆధీనములో గల 2548.81 చ.గ. స్థలములో భవన పునః నిర్మాణము ఏర్పాటు చేయుటకు గాను ప్రస్తుతము అమలులో ఉన్న గెజిట్ నోటిఫికేషన్ ననుసరించి భవన నిర్మాణ అనుమతి పొందుటకు ఫీజులు రూ.18,83,294/-లు చెల్లించవలసి వున్నది.

అందుపై మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ వారు చెల్లించవలసిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు మరియు ఛార్జీలు రూ.18,83,294/-లు మినహాయింపు కొరకు ప్రభుత్వము వారికి లేఖ నెంబరు: G1-124161/2021, ది.25-05-2021 ద్వారా కోరటమైనది.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (M2) డిపార్టుమెంటు వారు విజయవాడ బందరు రోడ్డు (ఎం.జి.రోడ్డు) నందు రెవెన్యూ వార్డు నెంబరు: 10, బ్లాకు నెంబరు: 10, ఎన్.టి.ఎస్. నెంబరు: 328 (పాత ఎన్.టి.ఎస్. నెంబరు:352/ఎ2 మరియు 352/బి1ఎ) నందు గల స్థలములో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ వారు సేవా ధృక్పధముతో పేద ప్రజల కొరకై చేపట్టిన బిల్డింగ్ పునః నిర్మాణము కొరకు చెల్లించవలసిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు మరియు ఛార్జీలు రూ.18,83,294/-లు మినహాయించుచూ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.285, తేది.18-06-2021 ద్వారా జారీచేసి యున్నారు.

కావున, మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ వారు చెల్లించవలసిన ఫీజులు మరియు ఛార్జీలు రూ.18,83,294/-లు మినహాయింపుపై ప్రభుత్వ ఉత్తర్వులను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-124161/2021)

127/404- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లై-ఓవర్స్ (24x7) వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకు గాను 200 మంది శానిటేషన్ వర్కర్లను 6 నెలల పాటు సప్లై చేయుటకు గాను కౌన్సిల్ వారి తీర్మానము నెం.115, తేది.12-02-2020 ప్రకారము e-procurement ద్వారా టెండర్లు పిలువగా తక్కువ కాంట్రాక్టు ప్రీమియం కోట్ చేయబడిన శ్రీమతి గోగినేని ఉమ, కాంట్రాక్టర్ గారి బిడ్ ను అర్హతలను అనుసరించి 6 నెలల కాలమునకు ఆమోదించి యున్నారు. మరియు Rc.F2-116750/2018, తేది.29-07-2020 ప్రకారము లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ (L.O.A) జారీచేసి యున్నారు. ది.21-08-2020న సదరు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ఇచ్చి యున్నారు. వారి కాంట్రాక్టు కాలపరిమితి ది.28-02-2021 నాటికి ముగిసియున్నది.

కాగా, కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి సర్క్యులర్ నెం.Roc.No.3908722/2020/B1, తేది.15-10-2020 ప్రకారము కాంట్రాక్టు వర్కర్లకు APCOS ద్వారా వేతనములు చెల్లించవలసియున్నది. లిట్టర్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేసినప్పుడు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.44/162, తేది.27-06-2016 ప్రకారము 180 మందికి మాత్రమే అనుమతి తీసుకొనుట జరిగినది.

ఆ ప్రకారము మార్చి-2021 నుండి APCOS నందు ఎక్కువ కాలము పని చేసిన 180 మంది వర్కర్ల వివరములు నమోదు చేయగా కార్పోరేషన్ ఎన్నికల కోడ్ మరియు కోవిడ్-19 మొదలగు కారణముల వలన ది.01-03-2021 నుండి ది.20-05-2021 వరకు సదరు ప్రక్రియ కొనసాగినది. కావున, సదరు కాలమునకు నగరపాలక సంస్థ బడ్జెట్ నుండి వేతనములు చెల్లించుటకు చర్యలు తీసుకొనడమైనది. కావున, ది.01-03-2021 నుండి

ది.20-05-2021 వరకు వేతనములను సాధారణ నిధుల నుండి చెల్లించిన రూ.55,76,000/-లను క్రమబద్దీకరణ చేయ కోరడమైనది.

లిట్టర్ ఫ్రీ నిమిత్తము శానిటేషన్ వర్కర్ల అవసరము ఉన్నందున మరియు లిట్టర్ ఫ్రీ జోన్స్ నిర్వహణ నిమిత్తము అన్ని వేళలలో పని చేయుటకు గాను మొత్తము 180 మంది వర్కర్లకు నెలకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఒక్కొక్కరికి రూ.12,000/-లు చొప్పున మరియు ఎంప్లాయర్ షేర్ ESI @ 3.25% మరియు EPF 13% చొప్పున మరియు GST + సర్వీసు ఛార్జీలను కాలానుగుణముగా ఆయా శాఖల నిర్దేశముల ప్రకారము చెల్లించుటకు ది.21-05-2021 నుండి ది.31-03-2022 వరకు షుమారుగా రూ.2,60,00,000/-లు వ్యయము అగునని అంచనా వేయడమైనది.

లిట్టర్ ఫ్రీ జోన్ లలో పనిచేయు వర్కర్లకు ప్రభుత్వము వారి ఆక్యుపేషనల్ హెల్త్ అలెవెన్సు (OHA) వర్తించదని తెలియజేయడమైనది.

కావున, పైన తెలిపిన లిట్టర్ ఫ్రీ జోన్ లలో పారిశుద్ధ్య పనులను ది.21-05-2021 నుండి ది.31-03-2022 వరకు కొనసాగించుటకు సదరు 10 నెలల 11 రోజులకు అగు వ్యయము రూ.2,60,00,000/-లకు అనుమతి కోరుచూ మరియు ఇందులకు అగు మొత్తము వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను అనుమతి కోరుచూ కౌన్సిల్ వారికి వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F2-120371/2020)

128/405- విజయవాడ నగరపాలక సంస్థ నందు MEPMA DAY – NULM ద్వారా 4 పట్టణ నిరాశ్రయుల వసతి గృహములు నిర్వహించబడుచున్నవి. MEPMA DAY – NULM ద్వారా హనుమాన్ పేట నైట్ షెల్టర్, రాణిగారి తోట నైట్ షెల్టర్స్ ను ప్రారంభించి 5 సంవత్సరములు పూర్తి అయినది. ఈ రెండు షెల్టర్స్ కు ఓ & ఎం ఛార్జ్ లు (ఆపరేషన్ & మెయిన్టెనెన్స్ ఛార్జీలు) 5 సంవత్సరములు ఇవ్వడం జరిగినది.

హనుమాన్ పేట నైట్ షెల్టర్, రాణిగారి తోట నైట్ షెల్టర్ లు 5 సంవత్సరములు పూర్తి అయిన కారణంగా కమీషనర్ గారి ఆదేశముల ప్రకారము పేపర్ నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూ నిర్వహించి అందు ఎక్కువ మార్క్స్ సాధించిన హోసన్నా MDG కు హనుమాన్ పేట నైట్ షెల్టర్ ను, లక్ష్మిసాయి S.S.S. SHG నకు రాణిగారి తోటనైట్ షెల్టర్ ను స్వాధీనం చేసిన తేది నుండి 1 సంవత్సర కాలమునకు ఆపరేషన్& మెయిన్టెనెన్స్ కొరకు ఎలాట్ చేయడం అయినది.

కావున పైన తెలిపిన ప్రకారము రెండు నైట్ షెల్టర్స్ ను స్వాధీనం చేసిన తేది నుండి 1 సంవత్సర కాలము నిర్వహించుటకు,

1. హనుమాన్ పేట నైట్ షెల్టర్ ను నిర్వహించుటకు హోసన్నా MDG నకు ఓ & ఎం ఛార్జీలుగా రూ.12,00,000/-లు G.O.Ms.No.511 M.A&U.D (VBS) Department, dated 28-12-2013 ప్రకారము చెల్లించు విషయమై.

2. రాణిగారి తోట లోని నైట్ షెల్టర్ ను నిర్వహించుటకు లక్ష్మి సాయి S.S.S, SHG నకు ఓ & ఎం ఛార్జీలుగా రూ.6,00,000/-లు G.O.Ms.No.511 M.A&U.D (VBS) Department, dated 28-12-2013 ప్రకారము చెల్లించు విషయమై, తగు నిర్ణయం కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ వారి సూచనను చదవడం అయినది.

(ఆర్.సి యు1-121661/2020)

129/406- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వుల నెం.1167447/2020/Q2/, తేది.07-05-2021 నందు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్) క్రింద గార్బేజ్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ మరియు బిన్ ఫ్రీ అనే నినాదంతో కార్యక్రమం చేపట్టబడుచున్నదనియూ, సదరు కార్యక్రమంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను మూడు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ద్వారా గృహ యజమానుల నుండి సేకరించవలసినదిగా ఆదేశించడమైనది.

సదరు ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం నగర ప్రజలకు 12 లీటర్ల కెపాసిటీ గల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు సరఫరా చేయవలసియున్నది. అందులకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సహాయ వైద్య శాఖాధికారి – 1 ఏరియాలో గృహవాసులకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు గాను SSR రెట్లు లేనందున ది.05-06-2021 న పేపరు ప్రకటన ద్వారా కొటేషన్లు కోరడమైనది.

ది.09-06-2021 న ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్మెంట్ వారు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సు నందు నగర ప్రజలకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

సదరు ఆఫీసు వారు ఇచ్చిన కొటేషన్ నోటీసు ప్రకారం సెంటర్ ఫర్ స్కిల్లింగ్ మరియు టెక్నికల్ సపోర్ట్ (CIPET) హైదరాబాద్ వారు సమర్పించిన కొటేషన్ ఆధారంగా 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు (ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం) ను AMOH-1 గారి పరిధిలో 76,200 గృహవాసులకు సరఫరా చేయుటకు అంచనాలు తయారు చేయగా టాక్సులు మరియు రవాణా ఛార్జీలు నగరపాలక సంస్థ, విజయవాడ లోగో మరియు క్వాలిటీ టెస్టింగ్ ఛార్జీలలో కలిపి రూ.1,55,20,000/- (ఒక కోటి యాభై ఐదు లక్షల ఇరవై వేలు మాత్రమే) వచ్చియున్నది. సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయవలసి యున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సహాయ వైద్య శాఖాధికారి – 1 గారి పరిధిలో 76,200 నెంబర్లు X 3 = 2,28,600 నెంబర్ల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగుల 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్లు కొనుగోలు చేయుటకు తయారు చేయబడిన అంచనా రూ.1,55,20,000/- లకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో పరిపాలన ఆమోదము పొంది టెండర్లు పిలవడమైనది. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి AMOH-1 ఏరియాలో

రూ.1,55,20,000/-లతో డస్ట్ బిన్లు కొనుగోలు చేయు నిమిత్తము చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.V1-108130/2021)

130/407- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వుల నెం.1167447/2020/Q2/, తేది.07-05-2021 నందు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్) క్రింద గార్బేజ్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ మరియు బిన్ ఫ్రీ అనే నినాదంతో కార్యక్రమం చేపట్టబడుచున్నదనియూ, సదరు కార్యక్రమంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను మూడు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ల ద్వారా గృహ యజమానుల నుండి సేకరించవలసినదిగా ఆదేశించడమైనది.

సదరు ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం నగర ప్రజలకు 12 లీటర్ల కెపాసిటీ గల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు సరఫరా చేయవలసియున్నది. అందులకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సహాయ వైద్య శాఖాధికారి – 2 ఏరియాలో గృహవాసులకు 3 ప్లాస్టిక్ డస్ట్ బీన్స్ సరఫరా చేయుటకు గాను SSR రెట్లు లేనందున ది.05-06-2021 న పేపరు ప్రకటన ద్వారా కొటేషన్లు కోరడమైనది.

ది.09-06-2021 న ప్రత్యేక ప్రిన్సిపాల్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్మెంట్ వారు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సు నందు నగర ప్రజలకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

సదరు ఆఫీసు వారు ఇచ్చిన కొటేషన్ నోటీసు ప్రకారం సెంటర్ ఫర్ స్కిల్లింగ్ మరియు టెక్నికల్ సపోర్ట్ (CIPET) హైదరాబాద్ వారు సమర్పించిన కొటేషన్ ఆధారంగా 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు (ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం) ను AMOH-2 గారి పరిధిలో 78,100 గృహ వాసులకు సరఫరా చేయుటకు అంచనాలు తయారు చేయగా టాక్సులు మరియు రవాణా ఛార్జీలు నగరపాలక సంస్థ, విజయవాడ లోగో మరియు క్వాలిటీ టెస్టింగ్ ఛార్జీలలో కలిపి రూ.1,59,00,000/- వచ్చియున్నది. సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయవలసి యున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సహాయ వైద్య శాఖాధికారి – 2 గారి పరిధిలో 78,100 నెంబర్లు X 3 = 2,34,300 నెంబర్ల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగుల 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్లు కొనుగోలు చేయుటకు తయారు చేయబడిన అంచనా రూ.1,59,00,000/- లకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో పరిపాలన ఆమోదము పొంది టెండర్లు పిలవడమైనది. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి AMOH-2 ఏరియాలో రూ.1,59,00,000/-లతో డస్ట్ బిన్లు కొనుగోలు చేయు నిమిత్తము చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.V1-108131/2021)

131/408- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వుల నెం.1167447/ 2020/Q2/, తేది.07-05-2021 నందు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్) క్రింద గార్బేజ్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ మరియు బిన్ ఫ్రీ అనే నినాదంతో కార్యక్రమం చేపట్టబడుచున్నదనియూ, సదరు కార్యక్రమంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను మూడు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ద్వారా గృహ యజమానుల నుండి సేకరించవలసినదిగా ఆదేశించడమైనది.

సదరు ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం నగర ప్రజలకు 12 లీటర్ల కెపాసిటీ గల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు సరఫరా చేయవలసియున్నది. అందులకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సహాయ వైద్య శాఖాధికారి – 3 ఏరియాలో గృహవాసులకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు గాను SSR రెట్లు లేనందున ది.05-06-2021 న పేపరు ప్రకటన ద్వారా కొటేషన్లు కోరడమైనది.

ది.09-06-2021 న ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్మెంట్ వారు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సు నందు నగర ప్రజలకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

సదరు ఆఫీసు వారు ఇచ్చిన కొటేషన్ నోటీసు ప్రకారం సెంటర్ ఫర్ స్కిల్లింగ్ మరియు టెక్నికల్ సపోర్ట్ (CIPET) హైదరాబాద్ వారు సమర్పించిన కొటేషన్ ఆధారంగా 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు (ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం) ను AMOH-3 గారి పరిధిలో 75,900 గృహ వాసులకు సరఫరా చేయుటకు అంచనాలు తయారు చేయగా టాక్సులు మరియు రవాణా ఛార్జీలు నగరపాలక సంస్థ, విజయవాడ లోగో మరియు క్వాలిటీ టెస్టింగ్ ఛార్జీలతో కలిపి రూ.1,54,50,000/- వచ్చియున్నది. సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయవలసి యున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సహాయ వైద్య శాఖాధికారి – 3 గారి పరిధిలో 75,900 నెంబర్లు X 3 = 2,27,700 నెంబర్ల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగుల 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్లు కొనుగోలు చేయుటకు తయారు చేయబడిన అంచనా రూ.1,54,50,000/- లకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో పరిపాలన ఆమోదము పొంది టెండర్లు పిలవడమైనది. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి AMOH-3 ఏరియాలో రూ.1,54,50,000/-లతో డస్ట్ బిన్లు కొనుగోలు చేయు నిమిత్తము చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.V1-108132/2021)

132/409- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వుల నెం.1167447/ 2020/Q2/, తేది.07-05-2021 నందు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్) క్రింద గార్బేజ్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ మరియు బిన్ ఫ్రీ అనే నినాదంతో కార్యక్రమం

చేపట్టబడుచున్నదనియూ, సదరు కార్యక్రమంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను మూడు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ద్వారా గృహ యజమానుల నుండి సేకరించవలసినదిగా ఆదేశించడమైనది.

సదరు ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం నగర ప్రజలకు 12 లీటర్ల కెపాసిటీ గల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు సరఫరా చేయవలసియున్నది. అందులకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సహాయ వైద్య శాఖాధికారి – 4 ఏరియాలో గృహవాసులకు 3 ప్లాస్టిక్ డస్ట్ బీన్స్ సరఫరా చేయుటకు గాను SSR రేట్లు లేనందున ది.05-06-2021 న పేపరు ప్రకటన ద్వారా కొటేషన్లు కోరడమైనది.

ది.09-06-2021 న ప్రత్యేక ప్రిన్సిపాల్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు డెవలప్మెంట్ వారు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సు నందు నగర ప్రజలకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

సదరు ఆఫీసు వారు ఇచ్చిన కొటేషన్ నోటీసు ప్రకారం సెంటర్ ఫర్ స్కిల్లింగ్ మరియు టెక్నికల్ సపోర్ట్ (CIPET) హైదరాబాద్ వారు సమర్పించిన కొటేషన్ ఆధారంగా 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు (ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం) ను AMOH-4 గారి పరిధిలో 79,502 గృహ వాసులకు సరఫరా చేయుటకు అంచనాలు తయారు చేయగా టాక్సులు మరియు రవాణా ఛార్జీలు నగరపాలక సంస్థ, విజయవాడ లోగో మరియు క్వాలిటీ టెస్టింగ్ ఛార్జీలలో కలిపి రూ.1,61,90,000/- వచ్చియున్నది. సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయవలసి యున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ సహాయ వైద్య శాఖాధికారి – 3 గారి పరిధిలో 79,502 నెంబర్లు X 3 = 2,38,506 నెంబర్ల ఎరుపు, ఆకుపచ్చ మరియు నీలం రంగుల 12 లీటర్ల కెపాసిటీ ప్లాస్టిక్ డస్ట్ బిన్లు కొనుగోలు చేయుటకు తయారు చేయబడిన అంచనా రూ.1,61,90,000/- లకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో పరిపాలన ఆమోదము పొంది టెండర్లు పిలవడమైనది. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి AMOH-4 ఏరియాలో రూ.1,61,90,000/-లతో డస్ట్ బిన్లు కొంగోలు చేయు నిమిత్తము చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.V1-108132/2021)

133/410- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2020-2021 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘు నిధుల క్రింద రాష్ట్రంలో మిలియన్ ప్లస్ మరియు నాన్ మిలియన్ ప్లస్ నగరములకు 1) మంచినీటి సరఫరా, వర్షపు నీరు శుద్ధి 2) సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ మున్నగు కార్యక్రమముల క్రింద మొదటి విడత నిధులు క్రింద రూ.165186.60 లక్షలు ట్రెజరీ పద్దుల క్రింద మంజూరు చేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారి ఉత్తర్వులు నెం.1175034/ 2020/Q2, తేది:18-12-2020 ద్వారా రూ.165186.60 లక్షలు ఆంధ్రప్రదేశ్ లోని 16 మిలియన్ ప్లస్ మరియు నాన్ మిలియన్ ప్లస్ నగరాలలో మంచి నీరు, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కార్యక్రమముల క్రింద ఖర్చు చేయుటకు గాను మొదటి విడత నిధులను విడుదల చేయడమైనది. అందులో విజయవాడ నగర పాలక సంస్థకు రూ.3100.00 లక్షలు కేటాయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి నెం. 520 తేది: 17.11.2020 ఆఫ్ యం.ఎ & యు.డి (యు.బి.ఎస్) ప్రకారం 1) సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ / పారిశుద్ధ్యం 2) ఎయిర్ క్వాలిటీ మెరుగుదల క్రింద రెండవ విడత నిధుల 15వ ఆర్థిక సంఘం క్రింద రూ.6750.00 లక్షలు మంజూరు చేయడమైనది. సదరు నిధుల యందు విజయవాడ నగరపాలక సంస్థకు 2020-2021 సంవత్సరం 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద 2వ వాయిదా క్రింద రూ.3100.00 లక్షలు మంజూరుకాబడినవి. మొత్తం రూ.6200.00 లక్షల మొదటి మరియు రెండవ వాయిదాల క్రింద మంజూరు కాబడినవి. సదరు నిధులు విజయవాడ నగర పాలక సంస్థకు పి.డి ఎక్కౌంటు (015) క్రింద సర్దుబాటు చేయబడియున్నవి.

సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం 2020-2021 సంవత్సరం నకు 15 వ ఆర్థిక సంఘ నిధుల క్రింద మంజూరుచేయబడిన నిధుల నుండి విజయవాడ నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ క్రింద 4 ప్రదేశాలలో గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్లు నిర్మాణములు చేపట్టుటకు అంచనాలు రూపొందించబడినవి.

| S. No. | Description of work | Estimated Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Garbage Transfer Station at Ramalingeswara nagar with GI sheet Roof for 2 Static Compactors with Tipcart Mechanism and Container Change over System with 7 Nos. of 20 Cubic Meters Containers and 2 Nos. of Hook Loaders. | 634.30 |
| 2 | Construction of Garbage Transfer Station at H.B. Colony, Bhavanipuram with GI sheet Roof for 5 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders. | 352.20 |
| 3 | Construction of Garbage Transfer Station at Jakkampudi with GI sheet Roof for 4 Portable Compactors with Tipcart Mechanism and 1 No. of Hook Loader. | 245.00 |
| 4 | Construction of Garbage Transfer Station at Auto Nagar with GI sheet Roof for 5 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders. | 309.10 |
| | **Total** | **1540.60** |

పైన పేర్కొనబడిన అంచనాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారికి ఇంజనీర్ – ఇన్ – చీఫ్ (ప్రజారోగ్య శాఖ) వారి ద్వారా సమర్పించవలసియున్నది.

కావున విజయవాడ నగరంలో 15వ ఆర్థిక సంఘ నిధులతో 4 ప్రదేశాలలో గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్లు నిర్మాణము కొరకు తయారు చేయబడిన అంచనాలు రూ.1540.60 లక్షలకు గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) ఆమోదం కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకులు వారికి ఇంజనీర్–ఇన్–చీఫ్ (ప్రజారోగ్య శాఖ) వారి ద్వారా ది.11-06-2021న సమర్పించడమైనది. Roc.No.456/427/ 2021/GTS/Q2-1, Dt.21-06-2021 నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలక సంచాలకుల వారి పరిపాలన ఆమోదమును పొంది టెండర్లు పిలవడమైనది. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి చేపట్టిన ముందస్తు చర్యల ర్యాటిఫికేషన్ నిమిత్తం తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.వి1-108657/2021)

134/411- విజయవాడ నగరపాలక సంస్థ నకు 14వ ఆర్థిక సంఘం 2019-2020 సంవత్సరమునకు గాను కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ పరిపాలనా విభాగం వారి సర్క్యులర్ నెం.C.No.6018/2015-B4, dt.17-12-2019 ద్వారా రూ.1,17,88,23,929/- బేసిక్ గ్రాంట్ కేటాయించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ వారి C.R.No.106, తేది.10-01-2020 ద్వారా ఎంపిక చేసి పంపిన మొత్తము 292 పనులకు ADPని, CDMA వారికి సమర్పించగా వారి ఉత్తర్వుల సంఖ్య 5946/2016-B4-BG07, తేది.23-01-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారు చేపట్టు 292 పనులను మంజూరు చేసి యున్నారు. ఈ మంజూరు చేసిన పనులలో 18 పనులకు రూ.6,65,46,000/-లను 5 నుండి 7 సార్లు టెండర్లు పిలిచినను, టెండర్ లలో ఎవరూ పాల్గొనలేదు. తదుపరి ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు టెండర్లు రానటువంటి 18 పనుల స్థానములో వర్క్స్ డివిజన్-3 పరిధి లోని వివిధ ప్రాంతములలో ప్రజా సౌకర్యార్థం 12 పనులు సిమెంట్ రోడ్డులు, తారు రోడ్డులు, రబ్బిష్ రోడ్డులు వేయుటకు అంచనాలు తయారు చేసి ఈ క్రింద ఉంచటమైనది.

**<u>రద్దు పరచవలసినపనుల వివరములు</u>**

| Sl. No | Original Sanction Sl.No | Name of the Work | Estimate Amount of Rs Lakhs |
|---|---|---|---|
| 1 | 56 | Providing BT Pavement to Nagarjuna Nagar main road and Cross road from NH service road to High Tension road, in Division No.02. | 19.50 |
| 2 | 67 | Providing BT Road with Hot mix process to 5-13 bus route from A.S. Rama Rao road to National High way service road in Division No-8. Rc.EE3-103070/2020 | 96.00 |
| 3 | 69 | Restoration of UGD Trenches with CC to<br>a) Bhagayya Bazar from D.No.58-2-19 to D.No.58-2-35,<br>b) Achamma Bazar from D.No.58-3- 18/8 to D.No.58-1-6,<br>c) Danayya Bazar from D.No.58-9-17 to D.No.58-5-26 and<br>d) Yadavala Bazar from D.No.57-3-41 to D.No.57-3-23. in Division No.08. | 11.95 |

| | | | |
|---|---|---|---|
| 4 | 73 | Providing BT Road with Hot Mix Process and Construction of CC Drains to Pandripuram a) Cross Road No.8 from D.No.74-2-1/4 to D.No.74-3-1/1, b) Cross Road No.7 from D.No. MP229/G17/H3 to D.No.7-156, and c) Cross Road No.2 from D.No.MP229/G94/H2 to Suseelasadan. in Division No.10. | 19.00 |
| 5 | 76 | Widening and Providing BT Road with Hot Mix Process to Malayali Swamy Road from D.No.74-14-27/A to D.No.74-13-14 (RTC Colony Ramalayam), in Division No.10. | 12.45 |
| 6 | 83 | Providing BT Road with Hot Mix Process and Construction of CC Drains to Idly Hotel road from D.No.40-2-27 to D.No.40-9-23, in Division No.13. | 27.70 |
| 7 | 84 | Providing BT Road with Hot Mix Process and Construction of CC Drains to Municipal Employess colony cross road from A+ Convension Hall Gate to D.No.40-9-37, in Division No.13. | 22.00 |
| 8 | 92 | Providing CC Roads a) Balance Road in Rayapati Venkata Ramana Road from D.No.61-25/5-9 to Dead End Point. b) Kolliparavari street Road from D.No.61-25-2/9 to End Point. and c) RayapatiSathyaiah street from D.No.61-25/1-9C to D.No.61-25/5-9 to Old STP Road in Ramalingeswara Nagar, in Division No.14. | 26.50 |
| 9 | 94 | Providing CC Road (end to end) to TarakaramanagarKarakatta, Ranigarithota, in Division No.16. Rc.EE3-103010/2020 | 20.00 |
| 10 | 98 | Re-Construction of Central Median in replacement of Stone Masonry Meidan on M.G Road from VMC Guest House Jn to Veterinary Hospital Jn and from D.V Manor Junction to Benz Circle Junction.Rc.EE3-103082/2020 | 76.00 |
| 11 | 99 | Providing BT Formation & Foot Paths toChandra Rajeshwar Rao Road from MG Road to Eluru Road.Rc.EE3-103084/2020 | 195.00 |
| 12 | 222 | Providing 2nd Floor Roof Slab to Vijayawada Municipal Corporation Elementary School at Machavaram, in Division No.04. | 26.92 |
| 13 | 229 | Construction of additional 3 class rooms and Toilets to BSRKMC High School, in Division No.18. | 36.00 |
| 14 | 230 | Repairs and Renovation of VMC Primary School, Nehru Nagar Krishnalanka, in Division No.22. | 13.00 |
| 15 | 232 | Constructions of Library room and Lab (2 Rooms) at VMRMC Girls High School Krishnalanka, in Division No.23. | 23.00 |
| 16 | 221 | Repairs and Renovation of Buildings, Construction of South side Compound wall, Kitchen shed, Play equipment and Paintings to DevineniBaji Prasad VMC Elementary School, Kamineni Nagar, in Division No.02. | 19.44 |
| 17 | 158 | Providing HDPE Water Supply Distribution Pipe line at Pullati Katta road from Kalapalavari street junction to Gandhi Bommala road, in Division No.02. | 15.00 |
| 18 | 165 | Repairs and Painting to 500KL ODA GLSR, in Division No.3, in Circle-3 area. | 6.00 |
| | | Total | **665.46** |

**రద్దుపరచవలసిన పనుల స్థానం లో ఎంపిక చేసిన పనుల వివరములు.**

| **Sl. No** | **Name of Work** | **Estimate Amount Rs in Lakhs** |
|---|---|---|
| 1 | Formation of Quarry Rubbish Road from Tarakarama Nagar Bund to Ramalingeswara Nagar STP along Retaining wall in 15th Division. | 345.30 |
| 2 | Providing BT Road with Hot Mix process to Kanaka Durga nagar main road Balance portion Mahanadu road to Near Sai sobhana apartment in 3rd Division. | 41.00 |

| | | |
|---|---|---|
| 3 | Providing CC Road to Yarapothvari road in Ramalingeswara Nagar in 15th Division | 35.50 |
| 4 | Providing CC Road to sairam cut pices road in Ramalingeswara Nagar in 15th Division | 29.84 |
| 5 | Providing CC Road roads to VMR road in Ramalingeswara Nagar 15th Division | 30.50 |
| 6 | Providing fancing along with Karakatta in Bhupushaguptanagar in 16th division | 49.50 |
| 7 | Construction of 1st floor Sachivalayam community hall in Ambedkar nagar 14th Division | 38.33 |
| 8 | Providing BT Road with hot mix process to Kamineninagar Main road from Mahanadu road to Drainage Pumping station in 3rd Division. | 19.80 |
| 9 | Providing BT Road with hot mix process to Vinayak Temple Road from Ramachandra Nagar Main road to Kanaka Durga Nagar Main road in 3rd division | 38.50 |
| 10 | Providing CC Road to DandamudiBhaskarrao street from D.NO 52-1/8-5 to 52-1/8-11 in 4th Division. | 20.38 |
| 11 | Providing CC Road to NTR Colony Road no5 in 4th Division. | 8.57 |
| 12 | Providing CC road to Veternary colony 3rd road from Jayanti Apartment to D.No 59-1/6-3 in 4th Division | 8.24 |
| | | **665.46** |

కావున పైన తెలిపిన 12 పనులకు తయారుచేసిన అంచనాలు 14వ ఆర్థిక సంఘం 2019-2020వ సంవత్సరమునకు గాను బేసిక్ గ్రాంట్ ద్వారా రద్దు పరచవలసిన 18 పనుల అంచనాలు రూ.**665.46** లక్షలు సంబంధించిన 12 పనుల నిర్వహించుటకు గాను మేయరు గారి ముందస్తు ఆమోదము తీసుకొనడమైనది, సదరు చర్యను క్రమబద్దీకరించుట కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-108088/2021)

135/412- లేటు ఎనీటేర అనిల్ కుమార్ సర్కిల్-3 పరిధి లోని AE-5 వాటర్ సప్లయ్ సెక్షన్ లో ఎర్త్ వర్కర్ గా అవుట్ సోర్సింగ్ ఉద్యోగము చేయుచూ కోవిడ్ కారణముల వలన ది13.01.2021.న మరణించినందున గవర్నమెంట్ ఆర్డర్ ఎమ్.ఎస్. నెంబర్–25, తేది.18-02-2019 ప్రకారము భార్య అయిన ఎనీ టేర దుర్గా భవాని గారికి రూ.2.00 లక్షలు ఎక్స్-గ్రేషియో ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.EE-III/110041/2021)

136/413- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో గల పోలీస్ కాలనీ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నుండి రామలింగేశ్వరనగర్ STP వరకు గల రిటైనింగ్ వాల్ వెంట ఉన్న

కాలనీలు 2020 సంవత్సరం నందు ది.11/09/2020 నుండి ది.01/10/2020 అత్యధికముగా 7.90 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు విడుదల చేయడం వలన రిటైనింగ్ వాల్ వెంట ఉన్న కాలనీలు వరద నీటి ప్రభావానికిలోనైనవి. అందుమూలముగా వరదనీరు నిల్వ ఉండటం వలన ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడి వరద నీటి ప్రభావం తగ్గినా రిటైనింగ్ వాల్ వెంబడివున్న గుంతలు నందు నీరు నిల్వ ఉండటం వలన కాలనీవాసులకు, పోలీస్ కాలనీ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నుండి రామలింగేశ్వరనగర్ రుద్రభూమి వైపు వెళ్ళుటకు ఇబ్బందికరంగా ఉన్నందున. ఎగ్జిక్యూటివ్ అధికారివారు ఆదేశములు మేరకు పోలీస్ కాలనీ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నుండి రామలింగేశ్వరనగర్ STP వరకు క్వారీ రబ్బిష్ తో కూడిన రోడ్డు వేయుటకు ఆమోదించటమైనది.

ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశము అనుసరించి ఈ ప్రతిపాదన 2019-20 సంవత్సరానికి 14 వ ఫైనాన్స్ కమిషన్ బేసిక్ Grant యొక్క సవరించిన ADP లో "Formation of Quarry Rubbish Road from Police colony Drainage pumping station to Ramalingeswara nagar STP along Retaining wall in 15th & 16th divisions" చేయుటకు ప్రతిపాదించటమైనది. కావున 14 వ ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాలు సూచన 1 వ ప్రకారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ & డైరెక్టర్ ఆమోదించనందున, పైన పెర్కొన్న పనిని VMC జనరల్ ఫండ్ లో చేపట్టవలసిందిగా ఆ ప్రతిపాదిత పనిని సమర్పించాలని ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశించినారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశములను అనుసరించి, క్వారీ రబ్బిష్ తో కూడిన రోడ్డు వేయుటకు అగు అంచనా వ్యయము రూ.174.79 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనను తయారు చేయటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Formation of Quarry Rubbish Road from Police colony Drainage pumping station to Ramalingeswara nagar STP along Retaining wall in 15th & 16th divisions | 174.79 |
| | Total | 174.79 |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా తయారుచేయబడిన అంచనా వ్యయము రూ 174.79 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము నిమిత్తం కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(Rc.EE-III-110027/2021)

137/414- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న P.W.D గ్రౌండ్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు Dr. బి ఆర్ అంబేద్కర్ పార్క్ నిర్మించుటకు నిర్ణయించినందున, ప్రస్తుతం P.W.D గ్రౌండ్ నందు ఉన్న రైతు బజార్ ను ఖాళీ చేయించియున్నారు. సదరు రైతు బజార్ ను కృష్ణలంక పాత పోలీస్ స్టేషన్ మరియు ఓల్డ్ R.T.C డిపో బ్రిడ్జి మధ్యన ఉన్న బందర్ కాలువ గట్టు యొక్క ఖాళీ స్థలములో నిర్మించవలసినదిగా తూర్పు నియోజకవర్గ

ఇన్‌ఛార్జి గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు. ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారివారు 17/06/2021న స్థలమును పరిశీలించి, రైతు బజార్ షెడ్ ను నిర్మించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారు ఆదేశములను అనుసరించి రైతు బజార్ షెడ్ లను నిర్మించుటకు రూ.134.13 లక్షలు కు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ దిగువున తెలుపబడిన పనిని చేయుటకు అగు వ్యయము రూ.134.13 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Rythu Bazar sheds at Opposite old krishnalanka police station at Bandar canal Bund. | 134.13 |
| | Total | 134.13 |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పైన తెలుపబడిన పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.134.13 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.EE-III-109929 /2021)

138/415- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 1175034/2020/Q2, తేది.30-11-2020 నందు మిలియన్ ప్లస్ సిటీ అయిన విజయవాడ నగర పాలక సంస్థకు, 2020-21నందు వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికిరూ.31.00 కోట్లు మంజూరు చేయుచు సదరు నిధులతో పనులు చేపట్ట వలసినదిగా తెలియజేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P.) పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసి యున్నది.

తదనుసారముగా వాతావరణము లోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు నగర పాలక సంస్థకు సంబందించిన పార్కులు మరియు ఖాళీ స్థలముల నందు గ్రీనరీ అభివృద్ధి, మొక్కల పెంపకము కొరకు మరియు రోడ్డుకు ఇరువైపుల గల మార్జిన్లకు పేవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయుట మరియు ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయుట మొదలగు పనులకు ఈ దిగువ తెలిపిన ప్రతిపాదనలు కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2021-2022/266, Dt.17-04-2021 మరియు టెక్నికల్ కమిటీ వారి ఆమోదముతో (A.D.P.) పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి పంపడమైనది.

| Sl.No. | Name of the Sector | Name of the Work | Amount Proposed | Amount Sanctioned | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Air Quality improvement | Providing end-to-end paving to various important roads in VMC area (RD 1.7) | 9,00,00,000 | 0.00 | Not approved, due to non submission of detailed nomenclature |
| 2 | Air Quality improvement | Creation of green buffers along the traffic corridors and their maintenance in VMC area (RD 2.2) | 10,00,00,000 | 0.00 | Not approved, due to non submission of detailed nomenclature |

అందుపై, ప్రభుత్వము వారి ఉత్తర్వులు No.4561427/2021-Q2-2, Dt.21-05-2021 నందు పైన తెలిపిన పట్టికలో నిర్దిష్టమైన పని వివరములు పొందుపరచనందున సదరు ప్రతిపాదనలు ఆమోదించ లేదని, ఈ ప్రతిపాదనలకు నిర్దిష్టమైన పని వివరములు పొందుపరచుచూ తిరిగి ప్రతిపాదనలు ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపించవలసినదిగా తెలియజేసినారు. కావున ఈ దిగువ తెలిపిన విధముగా నిర్దిష్టమైన ప్రతిపాదనలు పనియొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| Sl. No. | Name of the Sector | Name of the Work | Estimate Amount Rs. |
|---|---|---|---|
| 1 | Air Quality improvement (RD 1.7) | Providing End to End Shoulders with Paver blocks, Foot paths to Kanaka Durga Nagar Main road from Mahanadu Road to Bayana Bapuji Road in 3rd Division. (Both Sides) in Circle-3 area. | 2,00,00,000/- |
| 2 | Air Quality improvement (RD 1.7) | Providing Foot Paths on Both Sides to Patel road (Yanamalakuduru road) from M.G Road Bandar Canal in New 12th Division in Circle-3 area. | 1,00,00,000/- |
| 3 | Air Quality improvement (RD 1.7) | Providing Dust free Shoulders with Pavers for Air quality improvement on the Road from DabaKotlu - Excel plant Road Jn to Vambay Colony – Disney Land Road in. | 3,00,00,000/- |
| 4 | Air Quality improvement (RD 1.7) | Providing dust free road end to end paving with footpaths and pavers to KT road from CVR flyover to Chitti nagar Jn. in 46th& 47th Division in Circle-1 area. | 3,00,00,000/- |
| | | **Total** | **9,00,00,000** |
| 1 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing & greenery on canal bunds to reduce Air pollution on Eluru Canal from Eluru locks to Meesala Rajarao bridge BRTS road (0.70Km) | 1,25,00,000/- |
| 2 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Rose Garden Park at Bhavani Puram area | 72,00,000/- |
| 3 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site | 72,00,000/- |

| Sl. No. | Name of the Sector | Name of the Work | Estimate Amount Rs. |
|---|---|---|---|
| | | in Kabela | |
| 4 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Pagoda Park at Bhavani Puram area | 66,00,000/- |
| 5 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site at Plot No.236 (Opp. HT Lines) & 411 in EWS-UDA colony near Rajiv Nagar protection bund.( Approx 1.25 Acres) | 80,00,000/- |
| 6 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in Rajiv Nagar, VMC drainage pumping station open site (Approx. 0.50 Acres) | 25,00,000/- |
| 7 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing and Block plantation for Air Quality Improvement in VMC vacant site at Sundaraiah Nagar tower line road from Rajiv Nagar main road to Flood bank(Approx.1.60 Acres) | 80,00,000/- |
| 8 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site at UDA colony near Sai Baba temple.(Approx 0.95 Acres) | 75,00,000/- |
| 9 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site W/s of Plot No.290, 291, 292 in EWS-UDA colony 6th road in Rajiv Nagar area.(Approx 1.25 Acres) | 75,00,000/- |
| 10 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing & greenery at Gangireddula dibba, Gunadala hill area for Air quality improvement. | 1,44,00,000/- |
| 11 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site from Geeta Nagar to Bhupesh Gupta Nagar along Krishna River bank in 16th Division (Approx 1.20 Acres) | 94,00,000/- |
| 12 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Kanaka Durga Nagar Layout open space in Currency Nagar | 48,00,000/- |
| 13 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site near Akkineni Purnachandra Rao Park in Maruthi Co-operative colony | 44,00,000/- |
| | | **Total** | **10,00,00,000** |

కావున పైన తెలిపిన విధముగా పనులకు స్థాయి సంఘం వారి తీర్మానము నెంబరు **ScRNOSC/2020-2021/21, Dt:28.06.2021** నందు ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు. పైన తెలుపబడిన పనులకు తయారు చేసిన

ADPని పరిపాలనా మంజూరు కొరకు ప్రభుత్వము వారికి పంపుటకు తీసుకున్న చర్యలను ఆమోదించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.CE-101682-1/2021)

139/416- **కమీషనర్ మరియు** డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, వారు సర్క్యులర్ నెం.Roc.No.1175034/2020-Q2, తేది:18-12-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్ధిక సంఘ నిధులు 2020-21 సం.II నకు 1st Instalment (Water & SWM) నకు గాను **రూ.31,00,00,000/-** మరియు Roc.No.1175034/2020-Q2-2, తేది:05-05-2021 ద్వారా 15వ ఆర్ధిక సంఘ నిధులు 2020-21 సం.II నకు 2nd Instalment (SWMM/Sanitation) నకు గాను **రూ.31,00,00,000/- వెరసి మొత్తము రూ.62,00,00,000/-** కేటాయించినారు. సదరు నిధులతో నీటి సరఫరాకు సంబంధించిన పనులు మరియు **Solid Waste Management/Sanitation** కి సంబంధించిన పనులకు అనగా Garbage Trasfer Stations నిర్మాణమునకు సంబంధించిన పనులు మొదలగునవి చేపట్టవలసినదిగా తెలియచేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు **(A.D.P.)** పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసియున్నది.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా నిర్దిష్టమైన ప్రతిపాదనలు పనియొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| Sector | S.No | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Water Supply | 1 | Construction of 1500 KL ELSR at Lorry Stand in 40th division of West constituency | 330.00 |
| Water Supply | 2 | Providing 500 mm dia D.I K9 pumping main from Head water works to Lorry stand in division $38^{th}$, $40^{th}$ in west constituency | 220.00 |
| Water Supply | 3 | Replacement of existing damaged G.I. Water supply distribution pipe lines of various sizes in hill area of 38th Division in Circle-I Area | 35.00 |
| Water Supply | 4 | Replacement of existing damaged G.I. Water supply distribution pipe lines of various sizes in hill area of 44th Division in Circle-I Area | 35.00 |
| Water Supply | 5 | Replacement of existing damaged G.I water supply distribution pipe lines of various sizes in hill area of 45th division in Circle -I Area | 45.00 |
| Water Supply | 6 | Replacement of existing damaged G.I water supply distribution pipelines of various sizes in hill area of 48th division in Circle-1 Area | 50.00 |
| Water Supply | 7 | Replacement of existing damaged G.I water supply distribution pipelines of various sizes in hill area of 51st division in Circle-1 Area | 35.00 |
| Water Supply | 8 | Replacement of existing damaged G.I water supply distribution pipelines of various sizes in hill area of 52nd division in Circle-1 Area | 50.00 |
| Water Supply | 9 | Replacement of existing old water supply distribution pipelines of various sizes in 40th division in Circle-1 Area | 50.00 |

| Sector | S.No | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Water Supply | 10 | Replacementt of existing old water supply distribution pipelines of various sizes in 41st division in Circle-1 Area | 50.00 |
| Water Supply | 11 | Replacement of existing old water supply distribution pipe lines of various sizes in 42nd division in Circle -I Area | 33.00 |
| Water Supply | 12 | Providing new water supply distribution lines in unserved areas and replacement of existing old water supply distribution pipe lines of various sizes in 43rd division in Circle -I Area. | 33.00 |
| Water Supply | 13 | Replacements of existing old water supply distribution pipe lines of various sizes in 39$^{th}$ division in Circle -I Area. | 34.00 |
| Water Supply | 14 | Replacements old existing damaged water supply distribution pipe lines with HDPE pipes of various sizes in 35th Division in Circle -I Area. | 41.00 |
| Water Supply | 15 | Replacements old existing damaged water supply distribution pipe lines with HDPE and DI pipes of various sizes in 37th Division in Circle -I Area. | 49.00 |
| Water Supply | 16 | Repairs, Replacements & Providing of old existing damaged and New water supply distribution pipe lines with G.I, HDPE & DI pipes of various sizes in 46th Division in Circle -I Area. | 49.50 |
| Water Supply | 17 | Repairs, Replacements & Providing of old existing damaged and New water supply distribution pipe lines with G.I, HDPE and DI pipes of various sizes in 47th Division in Circle -I Area. | 49.50 |
| Water Supply | 18 | Repairs, Replacements & Providing of old existing damaged and New water supply distribution pipe lines with G.I, HDPE & MS pipes of various sizes in 49th Division in Circle -I Area. | 48.20 |
| Water Supply | 19 | Repairs, Replacements and Providing of old existing damaged and New water supply distribution pipe lines with G.I. & HDPE pipes of various sizes in 50th division in Circle -I Area | 44.30 |
| Water Supply | 20 | Replacement of old existing damaged Water supply distribution pipe lines with HDPE pipes of various sizes in 53rd Division in Circle-I Area | 31.00 |
| Water Supply | 21 | Replacement of old existing damaged Water supply distribution pipe lines with HDPE pipes of various sizes in 54th Division in Circle-I Area | 44.20 |
| Water Supply | 22 | Repairs, Replacements and Providing of old existing damaged and New water supply distribution pipe lines with G.I. & HDPE pipes of various sizes in 55th division in Circle -I Area | 43.30 |
| Water Supply | 23 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Machavaram Masqueed Street and other cross roads on hill area, Machavaram in 2nd Division. | 40.00 |

| Sector | S.No | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Water Supply | 24 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Bethalhem nagar and other cross roads on hill area, Gunadala in 2nd Division. | 46.00 |
| Water Supply | 25 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Karmika Nagar, Yaram vari street and other cross roads on hill area, Machavaram in 2nd Division. | 36.50 |
| Water Supply | 26 | Construction of 200KL GLSR at Christurajpuram hill and pumping main and distribution pipeline in 2nd division in Work division -III area | 400.00 |
| Water Supply | 27 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Chreesturajapuram and other cross roads on hill area, Gunadala in 5th Division. | 42.90 |
| Water Supply | 28 | Replacement of old 250 mm dia DI distribution pipe lines in place of damaged pipes at Christurajpuram road from LIC colony Booster to Pedda Bavi center at Gunadala in 5th Division. | 46.90 |
| Water Supply | 29 | Replacement of old 250 mm dia DI distribution pipe lines in place of damaged pipes at Christurajpuram road from Pedda Bavi center to Arul nagar Community Hall at Gunadala in 5th Division. | 48.50 |
| Water Supply | 30 | Replacement of old 250 mm dia DI distribution pipe lines in place of damaged pipes at Christurajpuram road from Arul nagar Community Hall to MythriNagar Junction Gunadala in 5th Division. | 48.90 |
| Water Supply | 31 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Gullomhiddin Nagar and Naparalla Bazzar, RCM Church road and Bala bhaskara Nagar other cross roads on hill area, Maruthi Nagar and Mogalrajupuram in 6th Division. | 46.90 |
| Water Supply | 32 | Replacement of old 100 mm 80 mm and 50 mm dia GI distribution pipe lines in place of damaged pipes in Chandra Rajeswara rao Nagar, AGM church area and other cross roads on hill area, Mogalrajupuram in 6th Division. | 45.90 |
| Water Supply | 33 | Replacement of 160mm dia HDPE pipeline in 4men road, Reddyaih street and other cross roads in 13th divison in work division-III area. | 15.00 |
| Water Supply | 34 | Replacement of 160mm dia HDPE pipeline in Lakshmi hospital road and cross roads and siva shankar road in 13th divison in work division-III area. | 16.00 |
| Water Supply | 35 | Replacement of 160mm dia HDPE pipeline in Krishna Nagar cross roads in 13th divison in work division-III area. | 20.00 |

| Sector | S.No | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| Water Supply | 36 | Replacement of 160mm and 110mmdia HDPE pipeline in Ambadkar Nagar cross roads in 14th divison in work division-III area. | 49.00 |
| Water Supply | 37 | Replacement of 160mm dia HDPE pipeline in krishnaveni road and darsipet water plant road and Raavi chettu center in 14th divison in work division-III area. | 17.00 |
| Water Supply | 38 | Construction of 1500KL capacity ELSR at Ramaligeswara Nagar opp New STP and pumping main and distribution pipeline in 15th division in workd division- III area. | 400.00 |
| Water Supply | 39 | Replacement of 110 and 160mm dia HDPE pipe line from Green land buster to Pakeer gudem outfall drain crossing and mainroad and Police line rellies colony road in 19th division in work division-III area | 20.00 |
| Water Supply | 40 | Replacement of 80mm dia GI pipeline at Nirmal sisu bhavan back side cross road in Ranadeev nagar katta in 20th division | 18.00 |
| Water Supply | 41 | Replacement of 110mm HDPE pipeline feedar road from anvaiya hospital to Donka road chruch in 20th division | 11.00 |
| Water Supply | 42 | Replacement of 160mm HDPE pipeline at Ganganamma gurdi road to Nimmakayala lakshmana rao street in 22nd division. | 15.00 |
| Water Supply | 43 | Replacement of 160mm HDPE pipeline from Feedar road to Swargapuri road in 22nd division. | 16.50 |
| Water Supply | 44 | Construction of 1500KL Capacity ELSR at GVR Nagar area for improvement of Water supply in 1st Division. | 330.00 |
| Water Supply | 45 | Providing 400mm dia DI K9 Pumping main from Gagireddula Dibba – Padavalarevu Jn to proposed 1500 KL ELSR GVR Nagar area (About 2.80KM) | 329.00 |
| Water Supply | 46 | Construction of 1500KL Capacity ELSR for improvement of Water Supply in Nandamuri Nagar extension area in 58th Division | 330.00 |
| Water Supply | 47 | Providing 400mm dia DI K9 Pumping main to the proposed 1500KL ELSR for Nandamuri Nagar extension Area (about 3.00KM) | 361.00 |
| Water Supply | 48 | Development of Hardscape and Softscape and Greenary to Payakapuram Water body in central constituency | 50.00 |
| SWM / Sanitation | 49 | Supply and delivery of 1 No of 4000Ltrs capacity Vehicle Mounted combined Suction cum Jetting Water Recycler Machine BS-VI Model for Sanitation purpose (i.e Underground Drainage cleaning) to Vijayawada Municipal Corporation. | 225.40 |
| SWM / Sanitation | 50 | Supply and delivery of 3 Nos of 74 HP & above capacity Backhoe loader BS-IV Model for Sanitation purpose (i.e, Lifting of Garbage, Silt, debris) to Vijayawada Municipal Corporation | 110.00 |
| SWM / Sanitation | 51 | Construction of Garbage Transfer Station at Ramalingeswara nagar with GI sheet Roof for 2 Static Compactors with Tipcart Mechanism | 634.30 |

| Sector | S.No | Name of the Work | Estimated Cost in Rupees |
|---|---|---|---|
| | | and Container Change over System with 7 Nos. of 20 Cubic Meters Containers and 2 Nos. of Hook Loaders. | |
| SWM / Sanitation | 52 | Construction of Garbage Transfer Station at H.B. Colony, Bhavanipuram with GI sheet Roof for 5 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders. | 352.20 |
| SWM / Sanitation | 53 | Construction of Garbage Transfer Station at Jakkampudi with GI sheet Roof for 4 Portable Compactors with Tipcart Mechanism and 1 No. of Hook Loader. | 245.00 |
| SWM / Sanitation | 54 | Construction of Garbage Transfer Station at Auto Nagar with GI sheet Roof for 5 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders. | 309.10 |
| | 55 | 1% IEC Activities | 62.00 |
| | 56 | 1% Capacity Building | 62.00 |
| | | **Total** | **6200.00** |

కావున పైన తెలిపిన విధముగా **56** పనుల అంచనాల విలువ మొత్తము **రూ.62,00,00,000/- (అరవై రెండు కోట్ల రూపాయలకు)** తయారు చేయడమైనది.

ఈ యొక్క పనులలో S.No.51,52,53 మరియు 54 పనులకు గౌII మేయర్ గారి యొక్క ముందస్తు అనుమతితో ADP నకు Roc. No.4561427/2021/GTS/Q2-1, DT:21.06.2021 of C&DMA నందు ప్రభుత్వము వారి పరిపాలన ఆమోదమును పొంది టెండర్లను పిలవడమైనది.

ఇందు పై తెలిపిన S.No.1 నుండి 50 పనులకు తయారుచేసిన అంచనాలను 15వ ఆర్థిక సంఘము 2020-21 సంవత్సరమునకు విజయవాడ నగర పాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులతో చేపట్టుటకు ADP ని పరిపాలన మంజూరు కొరకు ప్రభుత్వము వారికి పంపు నిమిత్తము మరియు S.No.51,52,53 & 54 పనులకు ముందస్తుగా తీసుకున్న చర్యలను ర్యాటిఫికేషన్ నిమిత్తము తయారుచేసిన కౌన్సిల్ వారి ప్రియాంబుల్ ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.CE-101682/2021)

140/417- ఆగష్టు నెల 2019 సవత్సరములో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) వారిచే ప్రచురించబడిన నిబంధనల మేరకు సీవేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా విడుదల చేయు వ్యర్ధ జలాల యొక్క బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (BOD) పరిమితి 10 యంజి / లీటర్ లేదా అంతకంటే తక్కువగానూ, అటులనే కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (COD) పరిమితి 50 యంజి / లీటర్ లేదా అంతకంటే తక్కుగా ఉండవలసి యున్నది. ఇట్టి పరిస్థితులలో

ఈ క్రింది తెలిపిన సీవేజి ట్రీట్మెంట్ ప్లాంట్లను పునర్వ్యవస్థీకరించి మురుగు నీటిని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి నిబంధనల మేరకు శుద్ధి చేసి విడుదల చేయవలసి యున్నది.

| క్రమ సంఖ్య | సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ గల ప్రదేశం | సామర్థ్యము (యం.యల్.డి.) (యం(డి.ఎల్. | టెక్నాలజీ | ప్రారంభించబడిన సంవత్సరము | రిమార్క్స్ |
|---|---|---|---|---|---|
| 1 | జక్కంపూడి | 20 | యు.ఎ.ఎస్.బి.ఆర్ | 2017 | వినియోగములో నున్నది |
| 2 | | 20 | యు.ఎ.ఎస్.బి.ఆర్ | - | నిర్మాణము పూర్తి కావలసి వున్నది |
| 3 | రామలింగేశ్వర్ నగర్ | 20 | యు.ఎ.ఎస్.బి.ఆర్ | 2012 | వినియోగములో నున్నది |
| 4 | | 10 | ఎక్స్టెండెడ్ ఏరాషన్ | 2005 | వినియోగములో నున్నది |
| 5 | ఆటోనగర్ | 10 | ఎక్స్టెండెడ్ ఏరాషన్ | 2004 | వినియోగములో నున్నది |
| 6 | | 10 | యం.బి.బి.ఆర్ | 2019 | వినియోగములో నున్నది |
| 7 | అజిత్ సింగ్ నగర్ | 40 | యు.ఎ.ఎస్.బి.ఆర్ | 2011 | వినియోగములో నున్నది |
| 8 | | 20 | యు.ఎ.ఎస్.బి.ఆర్ | 2017 | వినియోగములో నున్నది |

తదుపరి యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (UNIDO) నందలి గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఫెసిలిటీ (GEF) సంస్థ వారు సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ (SCIAP) అను కార్యక్రమముతో నగరములలో కర్బన్ ఉద్గారముల తగ్గించుటకు (Emission of Green House Gases) అభివృద్ధి చెందుచున్న దేశాలలో 28 నగరాలను ఎంపిక చేసుకొనుట జరిగినది. మన దేశములో ఈ ప్రాజెక్టును చేపట్టుటకు భారత ప్రభుత్వ హౌసింగ్ & అర్బన్ ఎఫైర్స్ (MoHUA) సహకారముతో స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 5 నగరములు అనగా మైసూరు, జైపూర్, భోపాల్, విజయవాడ మరియు గుంటూరులను ఎంపిక చేయటమైనది. UNIDO SCIAP INDIA ప్రోగ్రామ్ క్రింద ఈ 5 పైలట్ నగరములలో చేపట్టబోవు ఈ కార్బన్ ఉద్గారముల ఉత్పత్తి తగ్గింపు కార్యక్రమము నందు 4 ముఖ్య ప్రణాళికలు కలవు.

I. స్థిరమైన నగర ప్రణాళిక మరియు అభివృద్ధి.
II. పెట్టుబడులు మరియు సాంకేతికత ప్రదర్శన (కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గింపు లక్ష్యంగా)
III. నీరు మరియు శానిటేషన్ విభాగములలో మునిసిపల్ అధికారులు మరియు ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులలో సామర్థ్యము పెంపొందించుట.
IV. స్థానిక సంస్థల ఫైనాన్షియల్ క్రెడిట్ బలోపేతము కొరకు సహకారము నందించుట.

పై తెలిపిన రెండవ ప్రణాళిక కీలకమైనది. కావున ఈ ప్రణాళిక క్రింద తక్కువ కార్బన్ ఉద్గారములు ఉండునట్లు నగర మౌళిక వసతులను ప్రోత్సహించుట తద్వారా గ్రీన్ హౌస్ గ్యాస్ లను తగ్గించుటకు అవకాశము కలదు.

ఈ ప్రాజెక్ట్ నిమిత్తము UNIDO టీమ్ ది.05-11-2019న విజయవాడ నగరమును సందర్శించి నగరపాలక సంస్థ అధికారులతో చర్చలు జరపడమైనది. UNIDO టీం వారి నగర పర్యటనలో వారు UASBR టెక్నాలజీతో పని చేయుచున్న 4 STP ల ద్వారా మీథేన్ వాయువు వాతావరణము లోనికి విడుదల చేయుట జరుగుచున్నదని గమనించడమైనది. ఈ నాలుగు STP ల నందు బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లను పునరుద్దరణ చేసి ప్లాంట్ల నిర్వహణకు అవసరమగు విద్యుత్ ఉత్పత్తి చేయుటకు గాను, తద్వారా మీథేన్ గ్యాస్ ను నియంత్రించుటకు అవకాశము కలదని సూచనలు ఇవ్వడమైనది.

UNIDO వారి సూచనల మేరకు మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి తాజా నిబంధనలను అమలు పరచు నిమిత్తము విజయవాడ నగరములోని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను పునర్ వ్యవస్థీకరించుటకు విజయవాడ నగరపాలక సంస్థ, M/s.NCPE ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారితో ది.09-01-2020న పైన ఉదహరించిన ప్రాజెక్టుకు ఒక డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయుటకు అగ్రిమెంట్ చేసుకొనుట జరిగినది. దీని నిమిత్తము M/s.NCPE ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారికి కన్సల్టెన్సీ ఛార్జీలు క్రింద రూ.1.41 కోట్లకు అగ్రిమెంట్ చేసుకొనుట జరిగినది.

తదుపరి UNIDO వారు పై తెలిపిన ప్రాజెక్ట్ కు రూ.1.42 మిలియన్ యు.ఎస్.డాలర్లు (షుమారు రూ.10 కోట్లు) గ్రాంట్ గా విడుదల చేయుటకు అంగీకరించడమైనది. ఇందు నిమిత్తము ది.04-11-2020వ తేదీన నగరపాలక సంస్థతో UNIDO వారు ఒక అగ్రిమెంట్ ను కుదుర్చుకొనుట జరిగినది. ఈ రూ.1.42 మిలియన్ యు.ఎస్.డాలర్లను UNIDO వారు రెండు దఫాలుగా నగరపాలక సంస్థకు విడుదల చేయుట జరుగును.

a) మొదటి విడత గ్రాంట్ క్రింద రూ.1,67,231.99 యు.ఎస్.డాలర్లను STP లు మరియు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ల నందు బయో గ్యాస్ వినియోగించుకొనుటకు మరియు ఎనర్జీ ఎఫిషియన్సీ పనుల ఏర్పాటుకు సంపూర్ణమైన ప్రాజెక్టు రిపోర్ట్ ను తయారుచేసి ఈ పనులకు ఒక కాంట్రాక్టు ఏజెన్సీ తో కాంట్రాక్ట్ కుదుర్చుకున్న తరువాత విడుదల చేయబడును.

b) రెండవ విడత గ్రాంట్ క్రింద రూ.1,25,768.99 యు.ఎస్.డాలర్లను చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి వినియోగము లోనికి వచ్చిన పిదప విడుదల చేయబడును.

ఈ క్రమములో M/s.NCPE ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారు నగరములోని 8 STP ల పునర్ వ్యవస్థీకరించుటకు మరియు బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లను పునఃవ్యవస్తీకరణకు గాను వారు తయారు చేసిన DPR లపై నగరపాలక సంస్థ అధికారులతో అనేక దఫాలు మీటింగ్ లు ప్రెజెంటేషన్ లు జరిపిన పిదప ది.09-02-2021 న ఒక DPR ను ఈ క్రింద తెలిపిన ప్రాజెక్ట్ విలువతో సమర్పించడమైనది.

| క్రమ సంఖ్య | ఎస్టీపీ పేరు | అంచనా మూలధన వ్యయం (రూ.లక్షల్లో) | |
|---|---|---|---|
| | | ఎస్టీపీల అప్‌గ్రేడేషన్ | కొత్త ఎస్టీపీ నిర్మాణము చేసినచో (MLD కి .1.80 Cr.) |
| 1 | అజిత్ సింగ్ నగర్ 40 MLD | 2042.01 | 7200.00 |
| 2 | అజిత్ సింగ్ నగర్ 20 MLD | 1621.9 | 3600.00 |
| 3 | జక్కంపూడి 20 MLD | 1677.13 | 3600.00 |
| 4 | జక్కంపూడి 20 MLD | 1571.36 | 3600.00 |
| 5 | రామలింగేశ్వర్ నగర్ 10 MLD | 1651.8 | 3600.00 |
| 6 | రామలింగేశ్వర్ నగర్ 10 MLD | 1476.45 | 1800.00 |
| 7 | ఆటోనగర్ 10 MLD | 1015.83 | 1015.83 |
| 8 | ఆటోనగర్ 10 MLD | - | 1800.00 |
| మొత్తము | | 11056.48 | 26215.83 |

పైన తెలిపిన ప్రాజెక్ట్ విలువ చాలా ఎక్కువగా ఉన్నందున, UNIDO వారి సహకారముతో SCIAP వారి టైం లైన్ ప్రకారము జున్-2022 లోపు UNIDO వారి గ్రాంటును వినియోగించుకొను విధముగా ఫాస్ట్ ట్రాక్ బేసిస్ లో రివైజ్డు DPR ను సమర్పించవలసినదిగా M/s.NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారిని కోరగా వారు ది.11-06-2021 న UNIDO వారు ప్రతిపాదించిన ప్రాజెక్టు కాంపోనెంట్లతో రివైజ్డు DPR సమర్పించడమైనది. ఈ రివైజ్డు DPR ప్రకారము ప్రాజెక్ట్ విలువ ఈ క్రింది విధముగా నున్నది.

విజయవాడలో ఎస్టీపీలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదించిన భాగాల వివరాలు

(రూ. లక్షలలో)

| క్రమ సంఖ్య | నిధులు | భాగాలు | ఎస్టీపీ స్థానాలు | | | |
|---|---|---|---|---|---|---|
| | | | అజిత్ సింగ్ నగర్ | | జక్కంపూడి | రామలింగేశ్వర్ నగర్ |
| | | | 20 MLD | 40 MLD | 20 MLD | 20 MLD |
| సారాంశం | | | | | | |
| A. | UNIDO | బయో గ్యాస్ జనరేషన్ కొరకు పరికరములు (UASBR ప్లాంట్ల నందు) | 157.40 | | | |
| B. | | మరమ్మతులు అన్ని (UASBR ప్లాంట్లు) | 54.27 | | | |
| C. | | ఎస్టీపీ యొక్క అప్‌గ్రేడేషన్ ఏదైనా ) (ఒకటి | 630.03 | 913.02 | 619.08 | 596.65 |
| D. | | డిపిఆర్ తయారీకి కన్సల్టెన్సీ ఫీజు * | | | | 140.79 |
| UNIDO భాగము - మొత్తము (A+B+C+D) | | | 841.70 | 1124.69 | 830.75 | 949.11 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| E. | VMC | బ్యాలెన్స్ అంశాలు | 246.60 | 598.10 | 246.60 | 324.22 |
| | | మొత్తము (E) | 246.60 | 598.10 | 246.60 | 324.22 |
| | | మొత్తం పని భాగాలు ఖర్చు - మొత్తము (A+B+C+E) | 1088.30 | 1722.79 | 1077.35 | 1132.54 |
| F. | విసి.యం. | చట్టబద్ధమైన నిబంధనలు | | | | |
| 1 | | Seignorage ఛార్జీలు@ 2% | 21.77 | 34.46 | 21.55 | 22.65 |
| 2 | | NAC @ 0.1% | 1.11 | 1.76 | 1.10 | 1.16 |
| 3 | | జీఎస్టీ కేటాయింపు @ 12%. | 133.34 | 211.08 | 132.00 | 138.76 |
| 4 | | క్యూసి ఛార్జీలు @ 1.99% | 21.66 | 34.28 | 21.44 | 22.54 |
| 5 | | క్యూసి ఛార్జీలలో జీఎస్టీ @ 18% | 3.90 | 6.17 | 3.86 | 4.06 |
| | | వినియోగదారు ఛార్జీలు @0.15% | 1.63 | 2.58 | 1.62 | 1.70 |
| 6 | | Provision for U/f items of works | 27.21 | 43.07 | 26.93 | 28.80 |
| | | ఉప మొత్తము (F) | 210.61 | 333.40 | 208.49 | 219.67 |
| | | VMC భాగము – ఉప మొత్తము (E+F) | 457.21 | 931.50 | 455.09 | 543.89 |
| | | మొత్తము (A+B+C+D+E+F) | 1298.91 | 2056.19 | 1285.84 | 1493.00 |

పై పట్టిక ప్రకారము విజయవాడ నగరములో UASBR టెక్నాలజీ తో పని చేయుచున్న అజిత్ సింగ్ నగర్ నందలి 40 మరియు 20 MLD జక్కంపూడి నందలి 20 MLD మరియు రామలింగేశ్వర నగర్ నందలి 20 MLD సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నందు (4 STPs) బయో గ్యాస్ ఉత్పత్తి కొరకు ప్లాంట్ల పునరుద్దరీకరణ చేపట్టి కార్బన్ ఉద్గారముల ఉత్పత్తి తగ్గించుటకు మరియు రామలింగేశ్వర నగర్ 20 MLD సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను NGT వారి తాజా నిబంధనల మేరకు పునర్ వ్యవస్థీకరించుటకు అవసరమగు ప్రాజెక్ట్ విలువ రూ.14.93 కోట్లతో చేపట్టుటకు నిర్ణయించడమైనది. ఈ రూ.14.93 కోట్లతో అవసరమగు నిధులను ఈ క్రింది విధముగా సమకూర్చుకొనుటకు ప్రతిపాదించడమైనది.

1) UNIDO వారి నిధులు ద్వారా – రూ 10.00.కోట్లు (రూ.1.42 యు.ఎస్.డాలర్లు)

2) విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల ద్వారా – రూ 4.93.కోట్లు

------------------------

మొత్తము 14.93.రూ =కోట్లు

------------------------

ఈ రూ.14.93 కోట్లతో చేపట్టబోవు పనుల వివరములు ఈ క్రింది విధముగా ప్రతిపాదించడమైనది.

| క్రమ సంఖ్య | వివరణ | మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|
| 1 | కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, విద్యుత్ ఉత్పత్తి కోసం UASBR టెక్నాలజీతో (అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి, ఆర్‌ఎల్ నగర్) నాలుగు ఎస్టీపీ లలో బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లు పునర్ వ్యవస్థీకరించుటకు మరియు మరమ్మతులు. | 2.11 |
| 2 | ఎన్‌జిటి మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్‌ఎల్ నగర్ ఎస్టీపీ ని అప్‌గ్రేడ్ చేయుట కొరకు. | 5.97 |
| 3 | మొదటి పురోగతి నివేదిక సమర్పించిన తరువాత తుది DPR మరియు కాంట్రాక్టర్ నియామకం కొరకు కన్సల్టెన్సీ ఫీజు. | 1.41 |
| 4 | క్యూసి ఛార్జీలు, Seignorage ఛార్జీలు మరియు మొదలైనవి. | 0.51 |
| | మొత్తం (UNIDO నిధులు) | 10.00 |
| 5 | ఆర్‌ఎల్ నగర్ 20 MLD ఎస్టీపీ అప్‌గ్రేడేషన్‌కు కొరకు వి.ఎం.సి ఖర్చు | 4.93 |
| | మొత్తం ప్రాజెక్ట్ వ్యయం (కన్సల్టెన్సీ ఛార్జీలతో కలిపి) | 14.93 |

కావున, UNIDO వారి గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఫెసిలిటీ (GEF) క్రింద సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ (SCIAP) క్రింద విజయవాడ నగరములో రూ.14.93 కోట్ల రూపాయలతో చేపట్టబోవు ప్రాజెక్ట్ అనగా రామలింగేశ్వర నగర్ నందలి 20 MLD STP ను NGT వారి నిబంధనల మేరకు పునర్ వ్యవస్థీకరించుటకు నగరములో UASBR టెక్నాలజీతో పని చేయుచున్న 4 STP ల యందు బయో గ్యాస్ వినియోగము కొరకు పునరుద్ధరీకరణ చేపట్టుటకు తద్వారా కార్బన్ ఉద్గారాల ఉత్పత్తిని నియంత్రించుటకు రూ.10.00 కోట్ల రూపాయల UNIDO వారి నిధులు, రూ.4.93 కోట్ల రూపాయలు నగరపాలక సంస్థ జనరల్ నిధులతో చేపట్టబోవు ప్రాజెక్ట్ ను స్థాయీ సంఘము వారి ముందుంచగా కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టవలసినదిగా SCR No.SC/2020-21/27, dt.28-06-2021 ప్రకారము తీర్మానించడమైనది.

కావున, పై తీర్మానమును అనుసరించి పై విషయము నంతయు ప్రభుత్వము వారి పరిపాలనా ఆమోదము కొరకు పంపుటకు తయారు చేసిన కౌన్సిల్ ప్రియాంబుల్ ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.PD-II – 108174/2021)

141/418- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం విమానాశ్రయం వరకు గల జాతీయ రహదారి నెం.16కు ఉత్తరము మరియు దక్షిణము వైపు గల గ్రీన్ బెల్ట్ మరియు సెంట్రల్ మీడియన్ యందు ఎండిపోయిన మరియు పాడై పోయిన మొక్కల స్థానములో కొత్తగా మొక్కలను ఏర్పాటు చేసి, పచ్చదనమును పరిరక్షించుట

మరియు వాటి నిర్వహణ చేపట్టవలసి యున్నది. తరుచుగా ఈ రహదారి నందు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, ఇతర ప్రముఖులు మొదలైన వారు గన్నవరం విమానాశ్రయమునకు ప్రయాణము చేయుచున్నందున, పచ్చదనమును పరిరక్షింపవలసి యున్నది. ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు సదరు పనిని చేయుటకు తయారు చేసిన అంచనాలలో మొక్కలు నాటుట, గోతులు తీయుట, మూడు నెలలకు నిర్వహణ చేయుటకు గాను పన్నులతో కలిపి రూ.200.00 లక్షలు వచ్చియున్నది. మొత్తము 9 కి.మీ.ల పొడవు గల రహదారి నందు, 8000 చ.మీ. ఉత్తరము వైపున, 6000 చ.మీ. దక్షిణం వైపున, 4200 చ.మీ. సెంట్రల్ మీడియన్ నందు పాడైపోయిన పచ్చదనమును పునరుద్ధరించ వలసియున్నది.

సదరు పనిని పునరుద్ధరించి మరియు వాటి నిర్వహణకు గాను తయారు చేయబడిన అంచనా విలువ మొత్తము రూ.200.00 లక్షలు. ఈ మొత్తమును నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు వుంచుచూ, తదుపరి ఈ పనికి అగు ఖర్చు మొత్తమును రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రాబట్టుటకు అనుమతి కోరుచూ, సదరు పనిని ప్రస్తుతము నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుట కొరకు తగు చర్యలు నిమిత్తము కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-110021/2021)

142/419- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు 22 DWACUA / CMEY గ్రూపులలో 239 మందిని కౌన్సిల్ తీర్మానము నెం.138, 120 & 72, తేది.12-02-2020, 12-02-2020 & 22-12-2019 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు DWACUA / CMEY గ్రూపులలో 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖలో పనులు (సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు తీయుట, 103 కంప్లైంట్ లను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, కొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు) చేయుటకు గాను అవుట్ సోర్సింగ్ వర్కర్లు గ్రూపులుగా ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు ఉద్యానవన విభాగము నందు 239 అవుట్ సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ అవుట్ సోర్సు సర్వీసెస్ (APCOS) వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

DWACUA / CMEY గ్రూపుల యొక్క ఒప్పంద కాల పరిమితి కౌన్సిల్ వారి తీర్మానము నెం.138, 120 & 72, తేది.12-02-2020, 12-02-2020 & 22-12-2019 తో ముగిసినది.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ 22 గ్రూపుల వారిచే సప్లై చేయబడిన 239 మంది DWACUA / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ అవుట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) నిబంధనల ప్రకారము ఏప్రిల్-2021, మే-2021 మరియు జూన్-2021 నెలలకు చెల్లించిన వేతనములు రూ.1,00,45,170/- లను క్రమబద్ధము చేయుటకునూ మరియు DWACUA / CMEY వర్కర్లను మరియొక 9 నెలలు అనగా ది.01-07-2021 నుండి ది.31-03-2022 వరకు ఉద్యానవన విభాగము నిర్వహించుటకు గాను, కొనసాగించుటకును అందులకు అగు వ్యయము 2021-2022 ఆర్థిక సంవత్సరము సాధారణ నిధులలో DWACUA / CMEY అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనముల క్రింద రూ.4.20 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియూ తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-127725/2015)

143/420- విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిపై ఇద్దరిని HO లుగా APUGBC నుండి ఎంపానెల్ మెంట్ ద్వారా కౌన్సిల్ తీర్మానము చేసి తీసుకొనుట జరిగినది. తదాదిగా ప్రతి సంవత్సరం కౌన్సిల్ తీర్మానము ద్వారా వారి కాంట్రాక్టును రెన్యువల్ చేయటం జరుగుతుంది. వారికి సంవత్సరాలుగా రూ.20,000/-లు ఇవ్వటం జరుగుతుంది. APUGBC లో 2017వ సంవత్సరము ఉద్యోగములో జాయిన్ అయిన వారికి జీతము రూ.27,000/-లు నిర్ణయించారు. కానీ, VMC నందు మనము కూడా ఇద్దరు HO లను APUGBC నుండి తీసుకున్నాము. హార్టికల్చర్ ఆఫీసర్లకు ఇప్పటికి రూ.20,000/-లు నెలకు జీతము క్రింద చెల్లిస్తున్నాము.

విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖలో పార్కు సూపర్వైజర్ పోస్టులు 6 ఉన్నాయి. Food and Agriculture Department వారి G.O.No.398, dt.21-07-1986 అనుసరించి వారిని గార్డినర్ల పోస్టు నుండి ప్రమోషన్ ద్వారా మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా B.Sc., (బోటనీ), B.Sc., (హార్టికల్చర్), B.Sc., (అగ్రికల్చర్) ఫారెస్ట్రీ నుండి గానీ గ్రాడ్యుయేట్స్ ని తీసుకోవటం ద్వారా భర్తీ చేయవలసి ఉంది. కానీ, డైరెక్టు రిక్రూట్మెంట్ లేకపోవటం వలన మరియు అప్పుడు ఉన్న గ్రీనరీ ఏరియా పదింతలు పెరిగి పోస్టులు పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నా, పెంచకపోవడం వలన పార్కు సూపర్వైజర్లు అవసరం ఉన్నా కూడా తీసుకునే అవకాశం లేక విడిగా హార్టికల్చర్ ఆఫీసర్స్ ని కాంట్రాక్టు పద్ధతిపై కౌన్సిల్ రిజల్యూషన్ ద్వారా తీసుకోవటం జరిగింది. అప్పటి నుండి హార్టికల్చర్ ఆఫీసర్స్ వారికి కేటాయించిన సర్కిల్ లో పార్కుల అభివృద్ధి మరియు నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతముగా నిర్వహిస్తున్నారు. అంతేకాక VMC యొక్క ఇతర డిపార్టుమెంట్స్ లోనూ,

ఇతర రాష్ట్ర ప్రభుత్వ శాఖలతోనూ సమన్వయపరచుకొని విధులను సమర్దవంతముగా నిర్వహిస్తున్నారు.

వారి సర్వీసుని గుర్తిస్తూ మరియూ ఇటువంటి విధులనే నిర్వహిస్తున్న APUGBC, AMRDA వంటి సంస్థలలో ఉన్న హార్టికల్చర్ ఆఫీసర్స్ కు ఇచ్చే విధానాన్ని వివరిస్తూ వారి జీతం నెలకు రూ.34,155/-లు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

పై వన్నీ పరిశీలించిన పిమ్మట సంబంధిత G.O. లను అనుసరించి వారికి కన్సాలిడేటెడ్ పే రూ.34,155/-లు ఇచ్చుటకు తెలుపుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-116163/2016)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

144/421- దరఖాస్తుదారు శ్రీ మొహమ్మద్ అస్లాం ఆలి, శ్రీ మొహమ్మద్ అస్గర్ ఆలి & 3 ఇతరులు తమ దరఖాస్తు లో భవానీపురం లోని ఆర్.ఎస్.నెం.92/1ఎ(పార్ట్) విజయవాడ అర్బన్ లోని మొత్తం 3743.34 చ.గ లేక 3129.88 చ.మీ ల స్థలమును ఇండస్ట్రియల్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారము సదరు స్థలము భవానీపురం లోని ఆర్.ఎస్.నెం.92/1ఎ(పార్ట్) విజయవాడ అర్బన్ లోని మొత్తం 3743.34 చ.గ లేక 3129.88 చ.మీ ల స్థలము ప్రైవేటు స్థలముగా రికార్డుల యందు వున్నదనియు మరియు సదరు స్థలమునకు ఉత్తరము వైపు 61'-6" అడుగుల హైదరాబాద్ – విజయవాడ పాత హైవే రోడ్డుకు కలుపుతూ రోడ్డుగా కలదు. సదరు రోడ్డును మాస్టరు ప్లాను ప్రకారం 200'-0" అడుగుల రోడ్డుగా వెడల్పు చేయవలసివున్నది. కావున సదరు ప్రతిపాదిత స్థలమునకు ఎటువంటి స్థల విస్తీర్ణం ప్రభావితము అయి వుండలేదు మరియు ఏవిధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదని తెలియజేసినారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారము సదరు స్థలము ఇండస్ట్రియల్ వినియోగము గా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు దారి రోడ్డుగా ఉత్తరము వైపు 61'-6" అడుగుల హైదరాబాద్ – విజయవాడ పాత హైవే రోడ్డుకు కలుపుతూ రోడ్డుగా కలదు. సదరు ఏరియా నందు వాణిజ్య భవనాల నిర్మాణము లో అభివృద్ధి చెంది వున్నది. గతములో సదరు ఏరియా ఇండస్ట్రియల్ వినియోగముగా వున్నది. సదరు స్థలము సెంట్రల్ కమర్షియల్ వినియోగముగా చేయు అవకాశము కలదు.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఎ&యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటి, ఎ.ఎం.ఆర్.డి.ఎ వారికి బదలాయించి యున్నారు.

భవానీపురం లోని ఆర్.ఎస్.నెం.92/1ఎ(పార్ట్) విజయవాడ అర్బన్ లోని మొత్తం 3743.34 చ.గ లేక 3129.88 చ.మీ ల స్థలమును ఇండస్ట్రియల్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్ భూ వినియోగ మార్పిడి చేయు విషయములో ప్రజలకు ఏవేని అభ్యంతరములు తెలియజేయవలసినదిగా పత్రికా ప్రకటన జారీ చేయటమైనది. దానిపై ప్రజలనుండి ఎటువంటి అభ్యంతరములు వచ్చియుండలేదు.

కావున స్థల యజమాని అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టు 1976 ప్రకారము సదరు స్థలమునకు సంబంధించిన ULC ని ఈ కార్యాలయమునకు సమర్పించిన పిదప భవానిపురం లోని ఆర్.ఎస్.నెం.92/1ఎ(పార్ట్) విజయవాడ అర్బన్ లోని మొత్తం 3743.34 చ.గ లేక 3129.88 చ.మీ ల స్థలమును ఇండస్ట్రియల్ వినియోగము నుండి సెంట్రల్ కమర్షియల్

భూ వినియోగ మార్పిడి చేయు విషయములో కమీషనరు, ఎ.పి.ఎం.ఆర్.డి.ఎ వారికి కౌన్సిల్ తీర్మానమును పంపుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-109563/2020)

145/422- శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరుగా ప్రతి రోజు వివిధ ప్రాంతములలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావటం కొరకు పర్యటన చేయుచున్నారని కావున, పర్యవేక్షణ నిమిత్తము వాహనమును ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, నగర పర్యవేక్షణ నిమిత్తము నగరపాలక సంస్థ యొక్క వాహనమును ఏర్పాటు చేయవలసినదిగా వెహికల్ డిపో వారిని ఆదేశించుటకు గాను వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ నందు ప్రవేశపెట్టుటకు ఆఫీసు వారు వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.M2-103325/2021)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**146/423 - ది.17-04-2021 నాడు జరిగిన సాధారణ సమావేశములో ఈ క్రింది తెల్పిన ఎజెండా అంశములకు, ఆఫీస్ వారు సమర్పించిన రిమార్క్ లను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.**

1. **<u>శ్రీబోయిసత్యబాబు, 50వవార్డుమెంబరుగారిప్రతిపాదన:</u>**

**13/13-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా మునిసిపల్ స్కూల్స్ నందు ప్రహరీ గోడల నిర్మాణం, పెయింటింగ్, మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పూర్తి చేసినది. ఇటీవల జారీ చేయబడిన ఉత్తర్వులు ననుసరించి ఆయా స్కూల్స్ నందు విద్యాభ్యాసం చేయుచున్న విద్యార్థుల సంఖ్యను బట్టి మరుగుదొడ్లు శుభ్రపరచుటకు తగిన సిబ్బందిని నియమించుటకు ఆదేశాలు జారీ చేసినది.

కావున, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా నగరపాలక సంస్థ స్కూల్స్ నందున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు శుభ్రపరచుటకు అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమయినది.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా స్కూల్స్ నందున్న విద్యార్థులసంఖ్యకు అనుగుణముగా శుభ్రపరచుటకు 155 మంది సిబ్బందిని పాఠశాలలప్రాధానోపాధ్యాయులు నియమించుట జరిగినది.

2. **<u>శ్రీబోయిసత్యబాబు, 50వవార్డుమెంబరుగారిప్రతిపాదన:</u>**

**14/14-** కోవిడ్-19 వైరస్ కారణంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అయిన సమయములో విధించిన లాక్ డౌన్ కారణంగా ఈ విద్యా సంవత్సరం మునిసిపల్ స్కూల్స్ 7 నెలలు ప్రారంభించలేదు. ఇటీవల ఫిబ్రవరి నెల నుండి విద్యా బోధన ప్రారంభించి ప్రస్తుతం వచ్చిన వేసవి కాలం కొనసాగిస్తూ శెలవులు యివ్వకుండా విద్యాభ్యాసం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కావున నగరపాలక సంస్థ స్కూల్స్ నందు వేసవి కాలం అవసర రీత్యా అన్ని స్కూల్స్ నందు మంచినీటి సదుపాయం కల్పించుటకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

సర్కిల్ – 1 డివిజన్ లో ప్రతి నగరపాలక సంస్థ స్కూల్సుకు మునిసిపల్ వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. కావున, నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

3. **శ్రీబోయిసత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**15/15-**విజయవాడ నగరంలో ప్రస్తుత వేసవి కాలం ప్రారంభం లోనే అనేక డివిజన్ లలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది. వేసవికాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా సమస్య ఉన్న అన్ని డివిజన్ లలో అవసరమైన ప్రాంతాలలో బోరింగ్ పంపులు ఏర్పాటు చేయాలని, శివారు ప్రాంత డివిజన్ లకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చర్యలు చేపట్టాలని మరియు కొండ ప్రాంతం ఉన్న డివిజన్ల వద్ద వాటర్ పంపింగ్ బూష్టర్ల వద్ద ఉన్న జనరేటర్లకు రిపేర్లు చేయించటం, అవసరమైన అదనపు జనరేటర్లు కొన్ని సిద్ధపరచుకొనుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

50వ డివిజన్ లొ 18 మార్క్-2 హ్యాండ్ బోర్లు వున్నవి.ప్రతి సంవత్సరం మార్చి నెలలో వేసవి కాలము ముందు యుద్ధ ప్రాతిపదికన బోరింగ్ పంపులు రిపేరు చేయడం జరుగుతుంది. అలాగే శివారు ప్రాంత డివిజన్ లలో నీటి సమస్య వున్నపుడు వాటర్ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుంది.

4. **శ్రీబోయిసత్యబాబు, 50వవార్డుమెంబరుగారిప్రతిపాదన:**

**18/18-**విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న డివిజన్ల యందు వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవించే ముఠా, ఆటో తదితర నిరుపేద-మధ్య తరగతి ప్రజలు అల్పాదాయాలతో జీవిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 12 నుండి 15 డివిజన్ల పేద ప్రజలు షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ నందు వైద్య సేవలు పొందుటకు ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఈ హాస్పటల్ ను మినీ జనరల్ హాస్పటల్ గా మార్పు చేయుచూ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయబడినప్పటికీ అభివృధ్ధి చర్యలు చేపట్టబడలేదు. దీనివలన పేద ప్రజలు కార్పోరేట్ హాస్పటల్ నందు వైద్య సేవలకై అధిక ఖర్చులు చేయవలసి వస్తుంది.

కావున రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ ని మినీ జనరల్ హాస్పటల్ గా అభివృధ్ధి పరచుటకు పేద ప్రజలకి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు పొందునట్లు హాస్పటల్ నందు 100 పడకల హాస్పటల్ గా 24 గంటలు వైద్య సౌకర్యాలు కల్పిస్తూ వైద్య సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.482 MA & UD (J1 Dept.,) Dt.17-12-2013 ప్రకారముషేక్ రాజా సాహెబ్ హాస్పటల్, కొత్తపేట ను ఏ.పి. వైద్య విధాన పరిషత్ వారికి అప్పగించవలసినదిగా కోరియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారము ది.07-02-2019న షేక్ రాజా సాహెబ్ హాస్పటల్, కొత్తపేట ను ఏ.పి. వైద్య విధాన పరిషత్ వారికి అప్పగించడముజగిరిగినది. ప్రస్తుతము సదరు ఆసుపత్రి, విజయవాడ నగరపాలక సంస్థ అధీనములోలేదని తెలియజేయడమైనది.

5. **శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానా రెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**82/82 -** పాయకాపురం నూజివీడు రోడ్ కండ్రిక IRR జంక్షన్ (భవాని బార్) నందు స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ ఆరాధ్య దైవం శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా మరియు ఆ సర్కిల్ ను YSR సర్కిల్ గా నామకరణం చేయవలసినదిగా కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదన.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

అందుపై ప్రభుత్వ రహదారులు, పేవ్‌మెంట్లు, దారి పక్కకి మరియు ఇతర ప్రజా వినియోగప్రదేశాలలో ఏదైనా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి లేదా ఏదైనా నిర్మాణానికిరాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అనుమతి ఇవ్వకూడదని గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులుజారీ చేసింది. రవాణా, రోడ్లు&భవనాలు (రోడ్లు -1) విభాగం 18-02-2013 నాటి G.O.Ms.No.18 లోని ప్రభుత్వం G.O.No.55, TR & B (R-1) డిపార్ట్మెంట్ dt. 08-04-2003 ప్రభుత్వ అనుమతి ఏదైనా అవసరమైతే, జిల్లా కలెక్టర్ నేతృత్వంలోనివిగ్రహ కమిటీ సిఫారసు మరియు పోలీసు సూపరింటెండెంట్, SE (R&B), ఛైర్మన్ / CEO, స్థానిక మునిసిపల్ బాడీ, SE (PR) SE (AP Transco) మరియు సంబంధిత EE (R&B) అనుమతి తప్పనిసరిగా తీసుకోనవలేనని తెలియజేసియున్నారు.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రతిపాదనను జిల్లా విగ్రహ కమిటీకి లేఖ ద్వారా తెలియపరచుటకు కౌన్సిల్ వారిని కోరడమైనది.

(ఆర్.సి.జి2.110171/2021)

6. **శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానా రెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**83/83 -**30వ డివిజన్ YSR కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినటువంటి మారుతి శ్రీ మహా విష్ణు గారు విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేటర్ ఎలెక్షన్స్-2020 YSR కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయగా కోవిడ్-19 కారణముగా అకాల మృత్యువాత చెందినారు. కనుక, ఆయన జ్ఞాపకార్థం దేవినగర్ ఆచంట వెంకటరత్నం నాయుడు బ్రిడ్జి దగ్గర భగీరధ విగ్రహం పక్కన ఆయన విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతి ఇప్పించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

ప్రభుత్వ రహదారులు, పేవ్‌మెంట్లు, దారి పక్కకి మరియు ఇతర ప్రజా వినియోగప్రదేశాలలో ఏదైనా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి లేదా ఏదైనా నిర్మాణానికిరాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అనుమతి ఇవ్వకూడదని గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులుజారీ చేసింది. రవాణా, రోడ్లు&భవనాలు (రోడ్లు -1) విభాగం 18-02-2013 నాటి G.O.Ms.No.18 లోని ప్రభుత్వం G.O.No.55, TR & B (R-1) డిపార్ట్మెంట్ dt. 08-04-2003 ప్రభుత్వ అనుమతి ఏదైనా అవసరమైతే, జిల్లా కలెక్టర్ నేతృత్వంలోనివిగ్రహ కమిటీ సిఫారసు మరియు పోలీసు సూపరింటెండెంట్, SE (R&B), ఛైర్మన్ / CEO, స్థానిక మునిసిపల్ బాడీ, SE (PR) SE (AP Transco) మరియు సంబంధిత EE (R&B) అనుమతి తప్పనిసరిగా తీసుకొనవలెనని తెలియజేసియున్నారు.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రతిపాదనను జిల్లా విగ్రహ కమిటీకి లేఖ ద్వారా తెలియుపరచుటకు కౌన్సిల్ వారిని కోరడమైనది.

(ఆర్.సి.జి2-110172/2021)

7. **<u>శ్రీ మహాదేవ్ అప్పాజీ రావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

**86/86 -** 53 వ డివిజన్ లో అంగన్ వాడీ స్కూలు నిర్మించవలసినదిగాకౌన్సిల్ తీర్మానం చేయాలని కోరియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

విజయవాడ నగర పరిధిలో ప్రస్తుతము 344 అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించబడుచున్నవి. అందులో 82 అంగన్వాడీ కేంద్రాలకు అద్దె లేని (ఉచితముగా) పద్ధతిపై నడపబడుచున్నవి. ప్రభుత్వ ఆదేశాల మేరకు 40 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణము కొరకు 15 స్థలములు ICDS డిపార్టుమెంట్ వారికి కేటాయించుట జరిగినది మరియు 222 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణము కొరకు స్థలములు గుర్తించవలసివున్నది.ఐతే 12వ డివిజన్ లో గవర్నమెంట్ వారిచే ప్రతిపాదించబడిన 250 చ.గ.లు మునిసిపల్ / ప్రభుత్వ స్థలము లభ్యము కానందున ప్రస్తుతమునకు సదరు డివిజన్ నందు అంగన్ వాడీ సెంటర్ ప్రతిపాదించుటకు అవకాశము లేదని తెలియజేయుటకు కౌన్సిల్ వారికితెలియజేయడమైనది.

(ఆర్.సి.జి5-110243/2021)

8. **<u>శ్రీమతి యరగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

**97/97 -**64వ డివిజన్ లో గల శివారు ప్రాంతమైన పాత కుందా వారి కండ్రిక లో కొన్ని నివాస ఇళ్ళ స్థలాలు గ్రామ కంఠ0 స్థలాలు కావున వాటికి ఇంటి పన్నులు వేసి డోర్ నెంబర్లు ఇవ్వాలని కోరుచున్నాను. డోర్ నెం. లేకపోవుటచే చదువుకునే వారికి మరియు బ్యాంకు ఎకౌంటులకి ఇతరత్రా డిపార్టుమెంట్లకు ఇవ్వడానికి అడ్రస్ లేకపోవుటచే ఇబ్బంది పడుచున్నారు. దయచేసి డోర్ నెంబర్లు ఇవ్వాలని మునిసిపల్ కార్పోరేషన్ వారిని కోరుచు కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అందుపై గతములో 2009 సంవత్సరంలో,ఒక సర్వే నిర్వహించబడింది మరియు గ్రామ కంఠం ప్రాంతంలో డోరు నెంబర్లు లేకుండా 423 ఇళ్ళు గుర్తించబడ్డాయి, ఈ ప్రాంతాన్ని లోకాలిటీ -78 గా భావించి, డోరు నెంబర్లు 78-1-1 నుండి 78-1-14 వరకు ఉన్నాయి. 14 (14 సంఖ్యలు) &78-2-1 నుండి 78-2-62 (62 సంఖ్యలు), 78-3-1 నుండి 78-03-62 (62 సంఖ్యలు) 78-4-1 నుండి 78-4- 139 (139 సంఖ్యలు) 78-5-1 నుండి 78-5-126 (126) కూడా ఇవ్వబడ్డాయి, కాని అదే అవలంబించబడలేదు. ఏదేమైనా, సరైన ఛానల్ ద్వారా ఇళ్లకు డోర్ నంబర్లను కేటాయించే ప్రక్రియ ప్రారంభించబడుతుందని కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది.

(ఆర్.సి.జి2-110249/2021)

**9. <u>శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

**176/176** -36వ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట పార్కు పూర్తిగా పాడైనది. గతంలో ప్రహరీ గోడ పగలు కొట్టి వదిలివేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమై, అసాంఘికుల వల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ట్రావెల్ బస్సులు వారు అక్కడ నిలిపి లోడింగ్ చేసుకోవడం, అక్కడే బస్సులను కడగటం, మలమూత్ర విసర్జన వంటి కార్యక్రమములు నిర్వహించుట వల్ల తీవ్ర పారిశుద్ధ్య సమస్య కలుగుటయే కాకుండా వాహనములు పార్కింగ్ చేయుట వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నవి. ట్రావెల్ బస్సు యజమానులకు గతంలో వేరొక ప్రదేశం చూపినప్పటికీ అక్కడకి వెళ్ళకుండా సదరు రోడ్డు నందు పార్కు ప్రక్కన పార్కింగ్ చేయుటను నివారించి సమస్యను పరిష్కారం చేయవలసినదిగా కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అందుపై ఒక దశాబ్దం నుండి 8 ట్రావెల్ ఏజెన్సీ కార్యాలయాల వారు 36 వ డివిజన్ లోని హనుమాన్ పేట నందు ఉన్నందున పలు ప్రాంతాలకు వెళ్ళు / వచ్చు ప్రయాణీకుల కొరకు మరియు వస్తువుల ఎగుమతి/దిగుమతి కొరకు బస్సులను నడుపుచూ ఆ ఏరియాలోనే వారి బస్సులను పార్కింగ్ చేయుట కొరకు ఉపయోగిస్తారు.

ఈ విషయంలో, పోలీసు శాఖ యొక్క ట్రాఫిక్ విభాగం వారి సమన్వయంతో, ఆ పరిసరాలలో పోలీసు విజిలెన్స్ ఉంచాలని పోలీస్ కమిషనర్‌ను అభ్యర్థించడంతో పాటు, VMC ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించింది మరియు సదరు ట్రావెల్ ఏజెన్సీయజమానులకు నోటీసులు జారీ చేసింది మరియు వారి కార్యకలాపాలను పరిమితం చేయడానికి సైన్ బోర్డులను కూడా ఏర్పాటు చేసిందని కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది.

(ఆర్.సి.జి2 110250/2021)

**10.<u>శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

**222/222-**35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు వెంబడి (కౌతా సుబ్బారావు స్కూల్ ప్రక్కన) నివాసం ఉంటూ పనులు చేసుకుంటున్న చెక్కల పని వారికి అదే స్థలములో వారికి ఇళ్ళు నిర్మించి ఉపాధి ఇప్పించవలసినదిగా కౌన్సిల్ తీర్మానం చేయాలనిప్రతిపాదించి యున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అందుపై 35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు వెంబడి (కౌతా సుబ్బారావు స్కూల్ ప్రక్కన) సైట్ ఇరిగేషన్ డిపార్టుమెంటుకు చెందినది. మరియు మాస్టర్ ప్లాన్ ప్రకారం CK రెడ్డి రోడ్డు 80'-0" వెడల్పు గల ప్రతిపాదిత రహదారి అమరికలో ఉంది. అందువల్ల VMC చేత ప్రతిపాదిత నిర్మాణానికి సాధ్యత తెలియజేయుటకు గాను కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది.

(ఆర్.సి.జి5-110248/2021)

11. **శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**265/265 -**కార్పొరేషన్ వారు ఇంటి యజమానికీ ఇచ్చిన సేల్ డీడ్ లో కొన్ని సర్వే నెంబర్లు రోడ్డులో పోయినందునను, వాటి సవరణ రిజిస్ట్రేషన్ కై మరియు కొన్ని చోట్ల పేర్లలో మరియు హద్దులలో పొరపాట్లు ఉన్నందునను, సవరణ రిజిస్ట్రేషన్ చేయుటకై టౌన్ ప్లానింగ్ విభాగంలో అప్లై చేయగా నెలల తరబడి పేద, మధ్య తరగతి ప్రజలు వారి ఉపాధి మానుకొని ఆఫీసు చుట్టూ తిరగటం కాకుండా, ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారనియు, దీనిని ఆసరాగా తీసుకుని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు, దళారులు బాధితుల వద్ద వేలకు వేలు పని చేయిస్తామని వసూలు చేయిస్తున్నారనియు, కావున, గతంలో సింగ్ నగర్ లో ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు జి.ఓ. ఇచ్చినట్లుగా కమీషనరు గారు కూడా ఒక G.O. ఇచ్చి శాశ్వత పరిష్కారం చేయుటకు కౌన్సిల్ తీర్మానం చేయవలెనని కోరియున్నారు.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

అందుపై బలహీన వర్గాల లేఅవుట్లలో వాగు, బరియల్ గ్రౌండ్, చెరువు, వాటర్ బాడీ మొదలైన వాటి యొక్క అభ్యంతరకరమైన సర్వే సంఖ్యలు ఉండటం వలనను మరియు సరిహద్దులు, పేర్లు, తప్పు రిజిస్ట్రేషన్లకు ముందు పేర్కొనడం వలనను, ప్లాట్ హోల్డర్లకు ప్లాట్ సర్వే నంబర్ల సవరణ రిజిస్ట్రేషన్ పొందడం తప్పనిసరి అయినది.

మరియు ప్లాట్ల యజమానులు సవరణ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయగా సదరు దరఖాస్తును సర్వేయరు గారి రిమార్కుల కొరకు పంపుట జరుగును. వారి వద్ద నుండి రిమార్కులు వచ్చిన తదుపరి సదరు దరఖాస్తులను క్షుణ్ణముగా పరిశీలించి, నగర పాలక సంస్థ వారు రిజిస్టర్ చేసిన ప్లాట్ల కేటాయింపుదారు సజీవముగా ఉండి సదరు ప్లాటును ఇతరులకి దాఖలు / విక్రయించకుండ ఉన్న ఎడల అట్టి వారి లిస్టు తయారు చేసి సదరు లిస్టును ఆమోదించబడిన కమిటి అనుమతి తో శ్రీయుత మున్సిపల్ కమీషనరు గారి ఉత్తర్వుల తదుపరి సంబంధిత సజీవ ప్లాట్ల కేటాయింపుదారునకు రిజిస్ట్రేషన్ విభాగం అమ్మకపు దస్తావేజులో చేయవలసిన దిద్దుబాట్లను (సవరణ దస్తావేజులు) రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియ విజయవాడ నగర పాలక సంస్థ నియమిత అధికారి ద్వారా జరుగుచున్నది.

దరఖాస్తుల పరిష్కరణ కొరకు జి.ఓ. జారీ చేయడానికి **VMC** కి అధికారము లేదు. అయితే, దరఖాస్తుల సత్వర పరిష్కారము కొరకు ఇప్పటికే చర్యలు తీసుకొనుట జరుగుచున్నదని కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది.

(ఆర్.సి.జి9-110190/2021)

**12. శ్రీ V.N.D.S.S మూర్తి (శర్వాణి మూర్తి), 33 వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన**

**127/127 -** AKTPM హైస్కూల్ లో కొన్ని తరగతి గదులు శ్లాబులు నీరు కారుతున్నందున క్రొత్త గదులను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

- AKTPM హైస్కూల్నందు 6తరగతి గదులు నిర్మాణములో ఉన్నది.

**13. శ్రీమతిఉద్దంటిసునీతసురేష్, 1 వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన**

**128/128 -** గాంధీజీ కాలనీ, తుంగం రాములు వీధి, హనుమాన్ నగర్, మురళీ నగర్, పవర్ ఆఫీస్ కట్ట నకు 15 HB పవర్ బోర్లు 5 కావలెను. మరియు డివిజన్ లోని ఎక్కువగా పేద ప్రజలు ఉండటం వలన 10 డబ్బా బోర్లు కావలెను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 15.00 లక్షలతో సైడు కాలువలకు అంచనాలు తయారు చేయటమైనది.

**14. 1 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఉద్దంటి సునీత సురేష్ గారి ప్రతిపాదన**

**133/133 -**YSR ఆరోగ్య కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 80.00 లక్షలతో అంచనాలు మంజూరుకాబడినవి.

**15. 1 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఉద్దంటి సునీత సురేష్ గారి ప్రతిపాదన**

**134/134 -** 1 వడివిజన్ లోని పేద ప్రజలకు వాటర్ రిజర్వాయర్ కావలెను..

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

15 వ ఆర్థిక సంఘం నిధుల నందు రిజర్వాయర్ప్రతిపాదన పొందుపరచటమైనది.

**<u>16. శ్రీమతిబంకాశకుంతలాదేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

138/138- దుర్గా అగ్రహారం, కొత్త వంతెన నుండి రైవస్ కెనాల్ కాలవ ఒడ్డు నందు పార్కు & వాకింగ్ ట్రాక్, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు వరకు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులురూ. 50.96 కోట్ల నుండి రూ. 3.00 కోట్ల అంచనాలతో చేపట్ట బడిన రైవస్ కలువ సుంధరికరణ లో బాగముగా దుర్గా అగ్రహారం, కొత్త వంతెన నుండి రైవస్ కెనాల్ కలవ ఒడ్డు నందు పార్క్ & వాకింగ్ ట్రాక్, ఓల్డ్ ఎంప్లాయిమేంట్ఆఫీస్ వరకు అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్ట బడినవి. ప్రస్తుతము ఈ పనిప్రారంబించబడి పురోగతి లొ ఉన్నది.

**17. 29 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ కొంగితల లక్ష్మీపతి గారి ప్రతిపాదన**

**160/160 -**కర్మల భవనమునకు కాంపౌండ్ వాల్ మరియు రేవు కట్టించాలి.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 12.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

**18. 29 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ కొంగితల లక్ష్మీపతి గారి ప్రతిపాదన**

**161/161 -** దోమల బెడద ఎక్కువగా ఉంది.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- విజయవాడ నగరపాలక సంస్థ పరిదిలోని 29 వ డివిజన్ నందు మలేరియా సిబ్బందితో ఇంటింటిసర్వేకార్యక్రమముదోమల లార్వా లను కనుగొనుట చెప్పబడినది. ప్రతిరోజుఉదయంఅరుగుల క్రింద ఫాగ్గింగ్ చేయించడము జరుగుచున్నది. మరియు వారానికి ఒకరోజు డివిజన్మొత్తముురాత్రి సమయములో ఫాగ్గింగ్ కార్యక్రమము చేపట్ట బడుచున్నది. దోమల బెడద నివారణకు అన్ని చర్యలు గైకోన బడుచున్నవని తెలియపరచడమైనధి.

**19. 24 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కుక్కల అనిత గారి ప్రతిపాదన**

**165/165 -** చోపూరి పురుషోత్తం వీధి, జిల్లా రాములు వీధి పంది యోషబు వీధి, వాటర్ ట్యాంక్ రోడ్డు, RCH చర్చి రోడ్లు వేయాలి.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 24.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

**20. 24 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కుక్కల అనిత గారి ప్రతిపాదన**

**166/166 -** SC ప్రజలు డివిజన్ లో ఎక్కువగా ఉన్నందువలన వారికి ఒక కమ్యూనిటీ హాలు కట్టించవలసినదిగా కోరుచున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- ఈ ప్రతిపాదన కొరకు నగరపాలక సంస్థఖాళీ స్థలములులభ్యత లేదు, కావున తెలియపరచడమైనది.

**21. 24 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కుక్కల అనిత గారి ప్రతిపాదన**

**168/168 -** 24వ డివిజన్ లో పేద ప్రజలు ఎక్కువగా ఉండడం వలన వారికి ఇంటికి ఒక్క మంచినీటి పంపు వేయించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- బై లా ప్రకారముBPL కుటుంబముల వారుఆస్తి పన్నురూ. 175.00 చెల్లించుచున్న వారికీ వాటర్ కనెక్షన్ నిమిత్తం రూ. 1200/- లు రుసుము చెల్లించిన వారికీ వాటర్ కనెక్షన్ ఇవ్వడంజరుగుచున్నది.

**22. 24 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కుక్కల అనిత గారి ప్రతిపాదన**

**170/170 -** 24వ డివిజన్ లో రిలయన్స్ మార్ట్ పక్కన రోడ్డు ఖాళీగా ఉండడం వలన ప్రజలు అక్కడ చెత్త వేస్తున్నారు. కావున ఆ ప్రదేశంలో చిన్న పార్కు కట్టించినచో ప్రజలు ఉదయం పూట వ్యాయామానికి, మార్నింగ్ వాకింగ్ కి ఉపయోగించుకోగలరు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

24వ డివిజన్ లో రిలయన్స్ మార్ట్ పక్కన రోడ్డు ఖాళీగా ఉన్న ప్రదేశమును పరిశిలించి వ్యాయామ పరికరములు ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయుదుము.

**23. 28 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి వీరమాచనేని లలిత గారి ప్రతిపాదన**

**173/173 -**28వ డివిజన్ లోని భానూ నగర్ లో 2వ లైను చివర, 3వ లైను నందు కచ్చా రోడ్లు ఉన్నవి. ఆ రోడ్లలో నడచుటకు కూడా ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. వర్షాకాలం నందు సైడు డ్రైన్ లు లేకపోవుట వలన నీరు కూడా ఎటూ పోవుటకు లేక ఇబ్బందిగా ఉన్నది. కావున, 2, 3 లైనుల యందు CC రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను, సైడ్ డ్రైన్ లు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 20.61లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

**24. 9 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ గారి ప్రతిపాదన**

**175/175 -**9వ డివిజన్ లోని జ్యోతి కన్వెన్షన్ వద్ద గల కెనరా టవర్స్ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నది.

కావున CC రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- 14 వ ఆర్థిక సంఘం నిధులతో అంచనాలురూ. 22.50లక్షలతో ఆమోదించబడినది. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నది.

**25. 36 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బాలి గోవిందు గారి ప్రతిపాదన**

**178/178 -** బాలి గోవిందు అను నేను 36వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ రాజగోపాలాచారి మార్కెట్ సముదాయం పురాతనం అగుట వల్ల ప్రమాదకరంగా ఉందని దాన్ని పరిశీలించాలని మరియు వ్యాపార కూడలి అయినందున ప్రస్తుతం సదరు మార్కెట్ నందలి వ్యాపారులను వేరొక ప్రాంతానికి తరలించి పాడైన మార్కెట్ స్థానములో అండర్ పార్కింగ్ సౌకర్యంతో కూడిన బహుళ అంతస్తు మోడరన్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం వల్ల నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందని తెలియజేస్తూ, దీనికి తగిన కార్యాచరణ చేపట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రాజగోపాలాచారి మార్కెట్ నందునూతన మార్కెట్ నిర్మాణము చెపట్టుటకు గాను ప్రస్తుతము సదరు మార్కెట్ నందు వ్యాపారము నిర్వహించుచున్న కూరగాయల వ్యాపారములను జింఖానా గ్రౌండ్ నందు తాత్కాలికముగా షెడ్లు నిర్మాణము చేసి అక్కడకు తరలించుటకు తగు చర్యలు గైకోనబడుచున్నవి.
- వారిని తరలించిన తదుపరి నూతన వాణిజ్య సముదాయ నిర్మాణము చేయబడును.

**26. 30 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానా రెడ్డి గారి ప్రతిపాదన**

**85/85 -** బుడమేరు బ్రిడ్జి వద్ద నుండి రాఘవేంద్ర థియేటర్ వైపునకు వెళ్ళే మార్గం కుడి వైపున గల ఖాళీ స్థలం నందు ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అంచనాలు తయారు చేయబడుచున్నవి.

**27. 61 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఉమ్మడి రమాదేవి గారి ప్రతిపాదన**

**88/88 -** 61వ డివిజన్ ప్రశాంతి నగర్ నందు గతంలో '4' అంగుళాల పైపు లైను కలదు. సదరు ప్రాంతములో జన నివాసములు పెరుగుట వలన సదరు పైపు లైను మార్చి ప్రజల అవసరాల నిమిత్తం పెద్ద పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- రూ. 19.89 లక్షలతో అంచనాలు తయారు చేయటమైనది .

**28. 61 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఉమ్మడి రమాదేవి గారి ప్రతిపాదన**

**90/90 -** 61వ డివిజన్ దేవినేని గాంధీపురం, పాయకాపురం, ప్రశాంతినగర్, శాంతినగర్, ప్రగతినగర్, ఆదర్శ కాలనీ, H బ్లాక్ తదితర ప్రాంతములలో జన స్రవంతి పెరుగుట వలన మరియు ఎన్నో సం.ల క్రితం వేసిన ఎలక్ట్రికల్ పోల్స్ మాత్రమే కలవు. కావున సదరు ప్రాంతములను పరిశీలించి క్రొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- ఎలక్ట్రికల్ స్తంభములు మరియు స్ట్రీట్ లైట్ కండక్టర్ కొరకు APCPDCL వారికీ అంచనాల నిమిత్తము అర్జీ ఇవ్వటము జరిగినది డిమాండ్ వచ్చిన తదుపరి వారికీ అంచనామొత్తం చెల్లించిన పిదప నూతన పోల్స్ మరియు వీది దీపములు ఏర్పాటుచేయుట జరుగును సదరు ఈ విషయమును కౌన్సిల్ వారికీ తెలియచేయటమైనది.

**29. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**92/92 -** 23వ డివిజన్ లోని గవర్నర్ పేట నందు గల "మద్దులపల్లి వారి వీధి" షుమారు 100 మీటర్లు మాత్రమే పొడవు ఉన్న చిన్న రోడ్డు. ఈ రోడ్డు బాగా పాడయిపోయి గుంటలు పడినది. NTR సహకార భవనం ఎదురుగా ఉన్న ఈ రోడ్డుకు CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

రూ.5.37లక్షలతో అంచనాలు తయారు చేయటమైనది.

**30. శ్రీమతిఅవుతుశ్రీశైలజ, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**93/93**- 58వ డివిజన్ లోని నందమూరి నగర్ సెంటర్ నందు కట్టాను కొంతభాగం (షుమారు 5 mts.) తొలగించి అక్కడ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

బుడమేరు బండ్ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి పరిధి లో ఉన్నది. వారి రిమార్కుల ననుసరించి చర్యలు తిసుకొనబడును.

**31. 17 వ డివిజన్ వార్డు మెంబరు శ్రీ తంగిరాల రామిరెడ్డి గారి ప్రతిపాదన**

**182/182 -**17వ డివిజన్ లో నేతాజీ బ్రిడ్జి దగ్గర ప్రజల రాకపోకలకు వీలుగా అండర్ పాస్ (సబ్ వే) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- అండర్ పాస్ (సబ్ వే) నిర్మాణము చేయు రోడ్డుNHAI వారి పరిధిలో ఉన్నది. కావునP.D NHAI వారికీ లెటర్ వ్రాయడం అయినది. అనుమతులు వచ్చిన తరువాత తదుపరి చర్యలుచేపట్టబడును.

**32. 48వడివిజన్ వార్డు మెంబరు శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి గారి ప్రతిపాదన**

**186/186 -** 48వ డివిజన్ లోని 154, 155 సచివాలయములు కొండ ప్రాంతం పై భాగంలో ఉండుట వలన NET సరిగా రావటం లేదు. దానివలన ఎక్కువ సమయము వృధా అవుతుంది. మరియు మా డివిజన్ లోని పెద్దలు కొండ ప్రాంతం పై భాగానికి వెళ్ళటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ రెండు సచివాలయములు క్రింద రోడ్డు మీదకి మార్చవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అసిస్టెంట్కమిషనర్ – II గారికి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -II గారికి మరియు అదనపు కమీషనర్( ప్రాజెక్ట్స్)గారికి సమర్పించటము అయినది.

**33. 51 వ డివిజన్ కార్పొరేటర్శ్రీ మరుపిళ్ళ రాజేష్ గారి ప్రతిపాదన**

**187/187 -** 51వ డివిజన్ లో పడాల వారి వీధిలో నాగేంద్ర స్వామి పుట్ట వద్ద రిటైనింగ్ గోడ నిర్మాణము వెంటనే చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

- పడాలవారివీధిలోనాగేంద్రస్వామిపుట్టవద్దరిటైనింగ్ వాల్ నిర్మించుటకురూ. 8.62లక్షలతో అంచనాలు తయారు చేయడమైనదిఅని తెలియచేయడమైనది.

**34. 51 వ డివిజన్ కార్పొరేటర్శ్రీ మరుపిళ్ళ రాజేష్ గారి ప్రతిపాదన**

**188/188 -** అన్నపూర్ణ దేవి స్కూల్ నందు PET మాష్టారును నియమించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

PET పోస్ట్ శాంక్షన్ కొరకుDMA వారికిప్రతిపాదనలు పంపబడును.

**35. కుమారి భీమిశెట్టిప్రవళిక, 3వవార్డుమెంబరుగారిప్రతిపాదన**

**191/191 -**గుణదల YSR కాలనీ మెయిన్ రోడ్డు సైడ్ డ్రైనేజీ బ్లాకు మరియు బ్యాక్ సైడు పోల్స్, వీధి లైట్స్ వెయ్యాలి.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

3 వ డివిజన్ YSR కాలనీ మెయిన్ రోడ్డులొ 3 నెంబర్లు కొత్త పోల్స్ వేయుటకు గాను APCPDCL వారికీ అర్జీ పంపబడినది. డిమాండ్ వచ్చిన తదుపరి వారికీ అంచనా మొత్తము చెల్లించిన పిదప నూతన పోల్స్ మరియు వీధి దీపములుఏర్పాటు చేయుట జరుగునని తెలియచేయడమైనది.

**36. శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**197/197**బెత్లెహెం నగర్ క్వారీ లో డ్రైన్ సౌకర్యంతో రోడ్డు నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేసిన పిదప సదరు రోడ్డు నిర్మాణమునకు అంచనాలు తయారు చేయబడును.

**37. శ్రీమతిఅలంపూరువిజయలక్ష్మి, 62వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**207/207 -** 62వ డివిజన్ లో సైడ్ కాలువలు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. వాటిని కొత్తగా నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

రూ. 20.00లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

**38. శ్రీమతిబండినాగేంద్రపుణ్యశీల, 34వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**210/210 -** 34వ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న వర్కులు అన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోగలరు.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

34వడివిజన్లోపెండింగ్లోఉన్నవర్కులుఅన్నీయుద్ధప్రాతిపదికనపూర్తిచేయుటకు తగు చర్యలు తిసుకోనుచున్నామని తెలియచేయడమైనది.

**39. శ్రీమతిబండినాగేంద్రపుణ్యశీల, 34వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**211/211 -** ఇటీవలే ఎన్నికైె నూతన కౌన్సిల్ గా ఏర్పడిన మా గౌరవ కార్పొరేటర్లకు కార్పొరేషన్ Act పుస్తకాన్ని అందించ దిశగా చర్యను తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

కార్పొరేషన్ Act పుస్తకాన్ని తదుపరి సమవేశమునకు అందిచగలమని తెలియచేయడమైనది.

**40. శ్రీమతిఅవుతుశ్రీశైలజ, 58వవార్డుమెంబరుగారిప్రతిపాదన:**

**94/94 -** 58వ డివిజన్ లోని ఇందిరా నాయక్ నగర్ లోని పంపు హౌస్ ప్రక్కన గల ఖాళీ ప్రదేశమునకు వాటర్ ట్యాంక్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ప్రసుతము ఈ స్థలము నందు వై.ఎస్.ఆర్ఆరోగ్య కేంద్రము నిర్మాణము ప్రారంభించబడినది రిజర్వాయరు నిర్మాణము 15 ఆర్థిక సంఘం నిధుల నందు ప్రతిపాదింపబడినది.

**41. శ్రీమతిఅవుతుశ్రీశైలజ, 58వవార్డుమెంబరు గారి ప్రతిపాదన:**

**95/95**- 58వ డివిజన్ లోని పైపుల రోడ్డు, కె.ఎల్.రావు రోడ్డు, కృష్ణా హోటల్ సెంటర్, P&T కాలనీ, శాదీఖానా ఏరియా, YSR కాలనీ మరియు వడ్డెర కాలనీల యందు డ్రైన్స్ పూర్తిగా పాడైపోయినవి. వాటి స్థానములో కొత్తవి నిర్మించుట కానీ లేదా తాత్కాలిక మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

అంచనాల విలువ సుమారు రూ.22.00 లక్షల ఖర్చు అగును.

**42. శ్రీమతియరగొర్లతిరుపతమ్మ, 64వవార్డుమెంబరుగారిప్రతిపాదనలు:**

**96/96 -** 64వ డివిజన్ లో అన్యాక్రాంతం కాబడుచున్న మరియు నిరుపయోగముగా ఉన్న VMC ఖాళీ స్థలాలను, VMC భవనాలను ప్రజలకు ఉపయోగపడే విధముగా మునిసిపల్ వాణిజ్య కాంప్లెక్స్ లను నిర్మించవలసినదిగా కోరుచున్నాము. అలాగే వాటి రక్షణార్థము VMC ఖాళీ స్థలాలకు చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

కమ్యూనిటీ ఖాళీ స్థలములో ఎటువంటి వాణిజ్య భవనములు తీర్మానము చేయుటకు అనుమతిలేదు.
ఖాళీ ప్రదేశములను గుర్తించి వాటికి ప్రహరీ గోడలను తీర్మానము చేయుటకు అంచనాలను తయారుచేయుచున్నామని తెలియపరచడమైనది.

**43. శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:**

**100/100** - 57వ డివిజన్ G+3 అపార్టుమెంటులో నివాసం ఉండే ప్రజలకు మంచినీటి సమస్య అధికంగా ఉన్నది. కావున ప్రతి అపార్టుమెంటుకు కోరుచున్నాను. అదేవిధంగా అపార్టుమెంటు పైపు లైన్లను మార్చవలసినదిగా కోరుచున్నాను

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ప్రతి అపార్ట్ మెంట్ కు బోర్ వేసి మోటార్ పెట్టవలసిన, అపార్ట్ మెంట్ లు పక్క పక్కన ఉండుట వలన భూగర్భ జలాలు అందుటలో ఇబ్బంది ఆగను. కావున అపార్ట్ మెంట్లకు 2 వైపుల పవర్ బోరులు వేసి నీరు ఇచ్చుటకు అంచనా విలువ రూ.15.00 లక్షల ఆగుననీ తెలియపరచడమైనది.

44. **శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు మరియు ఇతర 13 మంది T.D.P వార్డు మెంబర్ల ప్రతిపాదన:**

**103/103-** నగరములో పేదలకు Tidco ద్వారా ఇళ్ళు నిర్మించే కార్యక్రమములో లబ్ధిదారుల నుంచి కొంత నగదును VMC కి చెల్లించడం జరిగినది. తరువాత వారిలో కొంతమందికి గృహాలు రాకపోవటం వలన వారు చెల్లించిన అమౌంట్ తిరిగి ఇవ్వలేదు. కావున ఎవరైతే ఇళ్ళు వస్తాయని VMC కి డబ్బులు చెల్లించారో ఆ డబ్బులను తిరిగి వెంటనే ఇళ్ళు రాని వారందరికీ ఇచ్చివేయాలని కోరుచున్నాము.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

విజయవాడ నగరం లో పేదలకు టిడ్కో ద్వారా 11,917 మందిని లబ్దిదారులుగా ఎన్నిక చేయడం జరిగినది. 6,576 మంది లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించడం జరిగినది. ఇంకను ఇళ్ళు కేటాయించబడినవనీ 5,341 మంది లబ్దిదారులు ఇళ్ళ కొరకు రూ.16,23,31,500/-లుచెల్లించడం జరిగినది. ఈ మొత్తం టిడ్కో హౌసింగ్ కు పంపడమైనది. ప్రసుతం టిడ్కో ఇళ్ళుపొందిన వారికి బ్యాంకు నుండి ఋణము మంజూరు చేయు ప్రక్రియ జరుగుచున్నది.

365 SFT నకు లోన్- రూ. 3,15,000/-

430 SFT నకు లోన్- రూ. 3,65,000/-

ఆమొత్తం జమ అయిన వెంటనే టిడ్కో ఇంటి కోసం డబ్బులు కట్టి, ఇళ్లు పొందని వారికి తిరిగి వారు కట్టిన మొత్తం ఇవ్వబడును అని కౌన్సిల్ వారికి తెలియపరచడమైనది.

**45. శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరుగారి ప్రతిపాదన:**

**108/108 -** 13వ డివిజన్ లోని లక్ష్మీపతి నగర్ కాలనీ చివర రోడ్డు ప్రక్కన మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్ ఉన్నది. అది వాడుక లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆ డ్రైన్ ను మూసివేసి వర్షం నీరు పోయే విధంగా 9" వెడల్పు గల చిన్న డ్రైన్ ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

లక్ష్మీపతి నగర్ కాలనీ చివర రోడ్డు పక్కన మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్ పరిశీలించడమైనది.

అది మంచి స్థితి,పునాది అందువలన కొత్త డ్రైన్ అవసరం లేదు అని తెలియపరచడమైనది.

**46. శ్రీమతిబలసానిమణిమ్మ, 35వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**218/218 -** 35వ డివిజన్ లో ఉంటున్న ప్రజలందరికీ ప్రతి నెలా అందుబాటులో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాటు చేయమని ప్రతిపాదించినారు.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 29 నెంబర్ల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములు కలవు 36 వ డివిజన్ హనుమాన్ పేటలో ఒకటి మరియు35 వ డివిజన్ బాప్టిస్ట్ పాలెం వద్ద మరియొక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములుకలవు. కావున35వ డివిజన్ ప్రజలు సదరు పేర్కొనబడిన కేంద్రములలో వైద్య సేవలు వినియోగించుకొనవచ్చునని తెలియచేయడమైనది.

**47. శ్రీమతిబలసానిమణిమ్మ, 35వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**223/223 -**UGD మెయిన్ టెనెన్స్ గాంధీనగర్ కి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

UGD మెయిన్టెనెన్స్ గాంధీనగర్ నకు మార్చుటకు తగు చర్యలుతీసుకొనుచున్నామనితెలియచేయడమైనది.

**48. శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**227/227 -**44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల కచ్చా డ్రైన్లను తొలగించి మెయిన్ డ్రైన్ లో కలపవలెనని ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

లేబరు కాలనీలో గల కచ్చా డ్రైన్లను తొలగించి మెయిన్ డ్రైన్ లోకలుపుటకురూ. 12.42లక్షలతో అంచనాలు తయారు చేయడమైనదని తెలియచేయడమైనది.

**49. శ్రీమతిమైలవరపురత్నకుమారి, 44వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**231/231 -** 44వ డివిజన్ లోని కొండబడిలో ఉన్న 156, 157, 159, 139 సచివాలయమును సిమెంట్ రోడ్డు వద్ద గల కమ్యూనిటీ హాలుకు తరలించి 100 సంవత్సరాలు చరిత్ర గల్గిన GNR నగపాలక సంస్థ స్కూలును రీ-ఓపెన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

స్పెషల్ ఆఫీసర్గారికి యు.ఓ.నోట్ పంపడమైనది.

**50. శ్రీమతిమైలవరపురత్నకుమారి, 44వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**232/232 -** 44వ డివిజన్ లోని సొరంగం కొండ ప్రాంతం నుండి 4 సంభాల సెంటర్ వరకు గల కొండ ప్రాంతములో డ్రైన్లను, మెట్లను మరియు తుప్పు పట్టిన వాటర్ పైపులను తొలగించి కొత్త పైపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

సొరంగం కొండ ప్రాంతం నుండి 4 సంభాల సెంటర్ వరకు గల కొండ ప్రాంతములో డ్రైన్లను, మెట్లు రూ. 50.00లక్షలతోఎస్టిమేట్ ఆమోదము పొంది పని జరుగుచున్నదని తెలియచేయడమైనది.

మరియు తుప్పు పట్టిన పైపు లైనులస్థానములో నూతన పైపు లైను వేయుటకు 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా అంచనాలు వేయడం జరిగినదనితెలియచేయడమైనది.

**51. శ్రీ VNDSS మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**245/245 -** నగరపాలక సంస్థలో కౌన్సిల్ సభ్యులు కార్పోరేటర్లుగా పేరు మార్చి వ్యవహరించేలా

చట్టం రూపొందించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

కౌన్సిల్సభ్యులనుకార్పోరేటర్లుగాపేరుమార్చివ్యవహరించుటకుగాను ప్రభుత్వం యొక్క అనుమతి, ప్రభుత్వం వారిచే గెజిట్ విడుదల చేయుట మరియు తదనుగుణంగా మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ నందుసవరణ(అవసరమైనచో) చేయబడవలసి యున్నది. కావున ఈ అంశమును పూర్తి సమాచారముతో కౌన్సిల్ నందు వుంచిప్రభుత్వమును తగిన ఉత్తర్వులు కోరుటకు గాను చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

**52. <u>శ్రీముమ్మనేనివెంకటప్రసాద్, 13వవార్డుమెంబరుగారిప్రతిపాదన</u>**

112/112- ఎలక్ట్రిసిటీ కాలనీ లోని చలపతి రావు ఇంటి రోడ్డు పల్లంగా ఉంది వర్షాకాలం నీళ్లన్నీ రోడ్డు మీదనే ఉంటున్నాయి. కావున ఆ రోడ్డులో నడవాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. కావున CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

రోడ్డు పరిశీలించడం అయినది రూ.5.00 లక్షలతో అంచనాలు తయారు చేయబడినది.

**53. శ్రీమతికొండాయగుంటమల్లీశ్వరి, 27వవార్డుమెంబరుగారిప్రతిపాదన:**

113/113- 27వ డివిజన్ లో రోజూ తడి చెత్త, పొడి చెత్త రెండూ కలుపుకొని 10 టన్నుల చెత్త వస్తుంది. ఈ తడి, పొడి చెత్త తీసుకొని వెళ్ళటానికి రోజూ ఇంచుమించుగా 6 ట్రాక్టర్ల ట్రిప్పులు అవసరం ఉంటుంది. కానీ మా డివిజన్ 4 ట్రిప్పుల ట్రాక్టర్ మాత్రమే వస్తున్నాయి. మా డివిజన్ లో ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ఇందుమూలముగాతెలియచేయునది ఏమనగా, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 27 వ డివిజన్ పరిధిలో వచ్చు తడి, పొడి చెత్త తీసుకొని వెళ్ళటానికి గాను ట్రాక్టర్లు trip పెంచుటకు చర్యలు తీసుకొనబడునని తెలియపరచడమైనది.

**54. <u>శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

115/115- 27వ డివిజన్ లో రోజూ డ్రైనేజీ పొంగుతూ ఉంటుంది. కానీ రోజూ మాకు

1 ఎయిర్ టెక్ మిషన్ ని పంపించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీసు వారి రిమార్క్ లు :</u>**

ప్రత్యేకముగా డివిజన్ కు ఒక ఎయిర్ రెక్ మిషన్ ఏర్పాటుకు సాధ్యపడదు. రెగ్యులర్ ఆపరేషన్ &మెయిన్టనెన్స్ తప్పనిసరిగా నిర్వహించబడును.

### 55. శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

121/121- 27వ డివిజన్ లో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

ఇందుమూలముగాతెలియచేయునది ఏమనగా, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 27 వ డివిజన్ నందు మలేరియా సిబ్బంది తో ఇంటింటి సర్వే కార్యక్రమము, దోమల లార్వాలను కనుగొనుటకు చెప్పబడినది. ప్రతి రోజూ ఉదయము అరుగుల కింద ఫాగింగ్ చేయటం జరుగుచున్నది మరియు వారమునకు ఒక రోజు డివిజన్ మొత్తం రాత్రి సమయంలో ఫాగింగ్ కార్యక్రమము చేపట్టబడుచున్నది. దోమల బెడద నివారణకు అన్ని చర్యలు తీసుకొనబడుచున్నవని తెలియపరచడమైనది.

### 56. శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

122/122- STVR మునిసిపల్ హై స్కూల్ లో క్లాసు రూమ్ లో శ్లాబ్ పెచ్చులు ఊడి పడటం వలన తరగతులు నిర్వహించుటకు ఇబ్బందిగా ఉంది. అలాగే లైట్స్, ఫ్యానులు వేయించవలసినదిగా కోరుచున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

S.T.V.R.మునిసిపల్ హై స్కూల్ నందు మేజర్ మరియు మైనర్ రిపేర్లు మరియు ఎలక్ట్రికల్ పనులు నాడు-నేడు PHASE-II నందు పూర్తి చేయబడును.

### 57. శ్రీ VNDSS మూర్తి (శర్వాణిమూర్తి), 33వవార్డుమెంబరుగారి ప్రతిపాదనలు:

**124/124**- డివిజన్ లో ఆంధ్రరత్న పార్కు లో ఆట వస్తువులు మరియు పర్కరాలు పాడైపోయినందున వాటిని కూడా ఆధునీకరించి, వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామశాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**ఆఫీసు వారి రిమార్క్ లు :**

33వ డివిజన్ లో ఆంధ్రరత్న పార్కును పరిశీలించగా ఆట వస్తువులు మరియు పరికరాలు పాడైపోయినందున వాటి స్థానము లో కొత్త ఆట వస్తువులు, వ్యయామ పరికరాలను మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయగా రూ.16.00 లక్షలు వచ్చియున్నది. తగు చర్యలు నిమితం కౌన్సిల్ వారికి ముందు వుంచడమైనది.

### 58. కుమారి మైలవరపు మధురీ లావణ్య , 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.

**248/248** 45వ డివిజన్ సొరంగం దగ్గర కొండబడి దగ్గర రమణా బడ్డీ, గౌరు రాజు వీధి లోని

మట్టి తొలగింపు, రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ఆఫీస్ వారి చర్యలు:**

- సొరంగం దగ్గర రూ. 29.51లక్షలతోఎస్టిమేట్ ఆమోదము పొందినదని తెలియచేయడమైనది.
- గౌరు రాజు వీధి లోని మట్టి తొలగించి రిటైనింగ్ వాల్ ను ఏర్పాటుచేయుటకు రూ. 13.36లక్షలతోఎస్టిమేట్మంజూరు చేసియున్నదని తెలియచేయడమైనది.

**59. కుమారికేశినేనిశ్వేతాచౌదరి, 11వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**253/253 -**11వ డివిజన్ లోని P&T కాలనీ-3 ప్రాంతం అంతా చిన్నపాటి వర్షానికి కూడా నీట మునిగి వర్షపు నీరు యిళ్ళలోనికి చేరుచున్నది. ఈ సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాము.

**ఆఫీస్ వారి చర్యలు:**

- రూ. 6.94 లక్షలతోఎస్టిమేట్అమోదించబడినవి. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నదనితెలియచేయడమైనది.

**60. శ్రీమతిమోదుగులతిరుపతమ్మ, 63వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**257/257 -**63వ డివిజన్ లోని రాధా నగర్, EWS, LIG-1 & 2 పార్కులు ఎటువంటి అభివృద్ధికి నోచుకోక గేదెలు, పెంట పోగులు వుండటం వలన స్థానికులు చాలా యిబ్బంది పడుచున్నారు. కావున, సదరు పార్కులకు ఫెన్సింగ్ వేసి మహిళలు, యువకులకు, వృద్ధులకు, విద్యార్థులకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్, ఆట వస్తువులు, గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**ఆఫీస్ వారి చర్యలు:**

- 63వ డివిజన్ లోని రాధా నగర్, EWS, LIG-1 & 2 పార్కులు సంబంధించి తయారు చేసిన ఈ క్రింది అంచనాలను 15వ ఆర్థిక సంఘము నిధుల ద్వారా చెపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదము కొరకు చర్యలు చేపట్టబడినవి.

| Sl. No. | Name of Proposed Work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Development of protection fencing, Greenery & Block plantation for Air quality improvement in VMC vacant site at Plot No.236 (Opp. HT Lines) & 411 in EWS – UDA Colony near Rajiv Nagar Protection bund. (Approx. 1.25 Acres) | **80.00** |
| 2 | Development of protection fencing, Greenery & Block plantation for Air quality improvement in Rajiv Nagar, VMC Drainage Pumping Station open site (Approx. 0.50 Acres) | **25.00** |
| 3 | Development of protection fencing, Greenery & Block plantation for Air quality improvement in VMC vacant site at Sundaraiah Nagar Tower Line Road from Rajiv Nagar main road to Flood Bank (Approx. 1.60 Acres) | **80.00** |
| 4 | Development of protection fencing, Greenery & Block plantation for Air quality improvement in VMC vacant site at UDA Colony near Sai Baba Temple (Approx. 0.95 Acres) | **75.00** |
| 5 | Development of protection fencing, Greenery & Block plantation for Air quality improvement in VMC vacant site W/s of Plot No.290,291,292 in EWS-UDA Colony 6th Road in Rajiv Nagar Area (Approx. 1.25 Acres) | **75.00** |
| | **Total** | **335.00** |

### 61. శ్రీమతిమోదుగులతిరుపతమ్మ, 63వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**261/261 -**63వ డివిజన్ రాజీవ్ నగర్ కరకట్ట మీద L&T వాళ్ళు కట్టినటువంటి అవుట్ ఫాల్ డ్రైన్ కూలిపోయినందున చిన్న కాలువలోని నీటి పారుదల ఆగిపోయినది. కావున వడ్డెర కాలనీ నుంచి సాయిబాబా గుడి వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించవలసినడిగా ప్రతిపాదన చేయుచున్నాను. అలాగే అక్కడ 2 కల్వర్టుల నిర్మాణము చేయుట వలన సుందరయ్య నగర్, రాధానగర్, రాజీవ్ నగర్ నుంచి వచ్చు మురుగు నీటికి పరిష్కారం కాగలదని ప్రతిపాదన చేయుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- పైన తెలిపిన అవుట్ ఫాల్డ్రెయిన్ మరియు కలవర్టు ల నిర్మాణము చేపట్టమని కోరుచూ SE(PH), Guntur వారికీ లేఖ రాయుట జరిగినది.

### 62. శ్రీమతిమోదుగులతిరుపతమ్మ, 63వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**262/262.** 63వ డివిజన్ సుందరయ్య నగర్, రాధానగర్ మరియు కొత్త రాజీవ్ నగర్ ప్రాంతాలలో సైడు కాలువలు పూర్తిగా విరిగి పోయినందున కాలువలు పూడి పోయి మురుగునీరు పారుదల లేక దోమలతో మరియు తీవ్ర దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, విరిగిపోయిన సిమెంట్ కాలువల స్థానములో కొత్త కాలువలు లేదా మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- కల్వర్టులుమరమ్మతులురూ. 4.55 లక్షలతోఎస్టిమేట్తయారుచేయబడినది.

### 63. శ్రీమతిఅలంపూరువిజయలక్ష్మి, 62వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**204/204 -**62వ డివిజన్ నందు 7 అపార్టుమెంట్లు రాధానగర్ దగ్గర త్రాగు నీటి సమస్య కలదు. ఈ ఏరియాలో కొంత భాగము వాటర్ పైపు లైను లేదు. అందువలన ఈ రాధానగర్ లోని ఈ భాగమునకు వాటర్ పైపు లైన్ ను మరియు 62వ డివిజన్ నందు నీటి సమస్య తీర్చుటకు 10 బోరింగ్ పంపులు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- అపార్టుమెంట్ దగ్గర వాటర్ పైపు లైను పాడైపోయినది. పైపు లైను మార్చుటకుఅంచనా విలువ రూ. 1.35లక్షలుమరియు 10 బోరింగ్ పంపులకు అంచనా విలువరూ. 5.37లక్షలుఅంచనాలుతయారు చేయడమైనది.

### 64. శ్రీమతిచెన్నుపాటి కాంతిశ్రీ, 9వవార్డుమెంబరుగారిప్రతిపాదన

69/69- చిన్న రామాలయము వద్ద రోడ్డు అధ్వాన్నముగా ఉన్నది కనుక కొత్త రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- సదరు రోడ్డులను పరిశిలించి అంచనాలురూ. 5.70లక్షలు తోతయారు చేయడమైనది.

### 65. శ్రీమతిచెన్నుపాటి కాంతిశ్రీ, 9వవార్డుమెంబరుగారిప్రతిపాదన

70/70- పొనమల వారి వీధి రోడ్డు అధ్వాన్నముగా ఉన్నది కనుక కొత్త రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- సదరు రోడ్డులను పరిశిలించి అంచనాలురూ. 5.70లక్షలు తోతయారు చేయడమైనది.

### 66. శ్రీబుల్లావిజయ్కుమార్, 49వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**74/74 -**49వ డివిజన్ లో ప్రధాన సమస్య UGD. డివిజన్ లో UGD పైపులు వేసి ఉన్నవి. కానీ ఇళ్ళకి కనెక్షన్స్ ఇవ్వలేదు. డివిజన్ లో ఉన్న మొత్తం ఇళ్ళకు కనెక్షన్స్ ఇవ్వగలరని ప్రతిపాదన.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- ఎర్ర కట్ట నుండి చిట్టి నగర్ జంక్షన్ వరకు యు.జి.డి ట్రంక్ లైన్ వేయుటకు 14 వ ఫైనాన్స్ గ్రాంట్ నందు వర్క్ ఆమోదము పొందినది, త్వరలో పని మొదలు పెట్టడం జరుగుచున్నది. పని పూర్తి అయిన తరువాత ఇళ్ళకు కనెక్షన్లు ఇవ్వబడును.

### 67. శ్రీబోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.

**78/78.**- కోవిడ్-19 రెండవ దశ వ్యాప్తి చెందడం వలన విజయవాడ నగర ప్రజానీకం భయాందోళనలకు గురి అవుచున్నారు. నగరంలో కోవిడ్ వైరస్ సోకిన వారిని నిర్ధారణ చేయుటకు పరీక్షా సెంటర్లు విరివిగా చేపట్టడం ద్వారా వ్యాధిగ్రస్తుల నుండి ఇతరులకు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టవచ్చును. వ్యాధి నిర్ధారణ అయిన వారిని క్వారంటైన్, ఐసోలేషన్ సెంటర్లలో చికిత్స ఇవ్వడం వలన వారిని రక్షించడానికి వీలు ఏర్పడుతుంది.

కోవిడ్ వ్యాక్సినేషన్ (ఇంజక్షన్) తీసుకొనుటకు నగర ప్రజలకి ఉన్న అపోహలు తొలగించి వారిని వ్యాక్సినేషన్ కు ప్రోత్సహించుటకు వివిధ సమాచార ప్రచార, మీడియా సాధనాలు, ఆటో మైక్ ప్రచారం, వివిధ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం విరివిగా చేపట్టుట ద్వారా, హెల్త్ సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఏర్పాటు చేయుట వంటి చర్యలు చేపట్టవలెను.

పై తెల్పిన కోవిడ్-19 టెస్టింగ్ & ట్రేసింగ్ సెంటర్లు నెలకొల్పుట మరియు వ్యాక్సినేషన్ ప్రోత్సహించుటకు అవసరమైన హెల్త్ సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 7 శాశ్వత కోవిడ్ టెస్ట్ సెంటర్లు మరియు 13 శాశ్వత వాక్సినేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజలకు వాక్సినేషన్ పై పూర్తి అవగాహన వార్డు వాలంటీర్లు కరపత్రములు, బ్యానర్లు మరియు పోస్టర్లు ద్వారా కల్పించుట జరిగినది అని తెలియచేయడమైనది.

### 68. శ్రీబి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 30వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**84/84 -**30 వ డివిజన్ దేవినగర్ 8వ లైను ఆచంట వెంకటరత్నం నాయుడు బ్రిడ్జి వద్ద నుండి వాంబే కాలనీ వెళ్ళే రైల్వే ట్రాక్ వరకు ఎలక్ట్రికల్ SV ల్యాంప్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- 30 వడివిజన్ నందు ఉన్న వీధి ధీపములు స్థానములోఎక్కువ కాంతి వచ్చే వీధి ధీపములు 8 నెంబర్లు ఏర్పాటు చేయబడినవి. మిగిలిన అవసరమగు ప్రదేశములలో గౌరవ సభ్యుల సూచనల మేరకు వీధి ధీపములు ఏర్పాటు చేయుట జరుగునని తెలియచేయడమైనది.

### 69. శ్రీమతిచెన్నుపాటిఉషారాణి, 8వవార్డుమెంబరుగారిప్రతిపాదన.

**48/48.**- అమ్మ కళ్యాణమండపం బ్యాక్ సైడ్ రోడ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కౌన్సిల్ తీర్మానం నెం: MC/2021-2022/48 Dt.17-04-2021 - ఆఫీస్ వారి రిమార్కులు కోరడమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- 14 వ ఫైనాన్సు గ్రాంట్ నిధులతో 4 రోడ్లకు గాను అంచనాలు రూ. 65.58 లక్షలతోఆమోదము పొందినది,పని మొదలు పెట్టవలసియున్నది.

**70. శ్రీమతిచెన్నుపాటిఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**49/49.**రఘురామ్ టవర్స్ స్ట్రీట్ సత్య టవర్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- అంచనాలు ఆమోదము పొందినది,పని మొదలు పెట్టవలసియున్నది.

**71. శ్రీమతిచెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**60/60 -** డా.శ్యామ్ ప్రసాద్ వీధి Lalitha Jewellery ప్రక్కన రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- 14 వ ఫైనాన్సు గ్రాంట్ నిధులతోరూ. 17.65లక్షలతోఅంచనాలుఆమోదము పొందినది,పని జరుగుచున్నది.

**72. శ్రీమతిచెన్నుపాటిఉషారాణి, 8వవార్డుమెంబరుగారిప్రతిపాదన.**

**67/67 -**భారత్ ఆటో మొబైల్ రోడ్డు సత్యనారాయణ బడ్డీ కొట్టు నందు కుశలవ సర్వీసెస్ ఎదురుగా 2 స్పీడ్ బ్రేకర్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- అంచనాలుఆమోదము పొందినది, స్పీడ్బ్రేకర్స్పని మొదలుపెట్టబడును.

**73. <u>శ్రీ VNDSS మూర్తి (శర్వాణిమూర్తి), 33వవార్డుమెంబరుగారిప్రతిపాదనలు:</u>**

125/125- డివిజన్ లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లేనందున వలన తక్షణమే ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కొరకు ప్రతిపాదిస్తున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

ASR పార్క్ లో పాత ఉడిపి హొటల్ వద్ద ప్రాధిమిక ఆరోగ్య కేంద్రము పనులు జరుగుచున్నవి వాటి అంచనా విలువ రూ.80.00 లక్షలు మంజూరు అయినవి.

ఇందుమూలముగాతెలియజెయునది ఏమనగా, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 29 నెంబర్లు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములు కలవు. 27వ డివిజన్ లో దుర్గాపురం నందు ఒకటి మరియు 31వ డివిజన్ ముత్యాలంపాడు రావి చెట్టు సెంటర్ వద్ద మరియొక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రములు కలవు. కావున, 33వ డివిజన్ ప్రజలు సదరు పేర్కొనబడిన కేంద్రములలో వైద్య సేవలు వినియోగించుకోవచ్చునని తెలియపరచడమైనది.

**74. శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/26-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ మరియు 19వ డివిజన్ ను కలుపుతూ బందరు కాలువపై Y.V.రావు హాస్పటల్ తిన్నగా వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

బందరు కలువ పై ప్రస్తుతం స్క్రూ బ్రిడ్జి నుంచి RTC Depot బ్రిడ్జి వరకు 8 బ్రిడ్జి లు కలవు , Y.V రావు హాస్పిటల్ తిన్న గా వంతెన నిర్మాణం కొరకు సుమారు రూ .5.00 కోట్లు వరకు ఖర్చుఅగును. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి అనుమతులు వచ్చిన తరవాత చర్యలు తిసుకొన బడను.

**75. శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

**31/31-**గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనోపాధి నిమిత్తం పట్టణ ప్రాంతానికి వలసలు పెరిగి పట్టణీకరణ విస్తరించుచున్నది. అలా వలస వచ్చిన వారు వీధి వ్యాపార విక్రయదారులుగా (స్ట్రీట్ వెండర్లు) చిన్న చిన్న వ్యాపారాలుగా వ్యాపార కూడలి జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తోపుడు బండ్లపై వివిధ రకాలుగా వ్యాపారం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుచున్నారు. పలు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవని పోలీస్ యంత్రాంగం నిర్వహించేదాడులు, దౌర్జన్యాలు, హింసాత్మక సంఘటనలు ఎక్కువగా జరిగి కేసుల సంఖ్య పెరుగుచున్న సందర్భాన్ని గమనించి అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు గతంలోనే స్ట్రీట్ వెండర్స్ కి రక్షణ కల్పించాలని, నగరం లోని వ్యాపార కూడలి ప్రాంతాలలో వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ఆదేశాలు జారీ చేయబడినది.

విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ లో స్ట్రీట్ వెండార్సుగా వ్యాపారం నిర్వహించే వారిని సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయుటకు మరియు నగరంలోని వివిధ బ్యాంకుల నుండి వడ్డీ లేని ఋణ సహాయం మంజూరు చేయుట ద్వారా వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటునిచ్చుటకు నగరపాలక సంస్థ తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SUSV (Support for urban street vendors) క్రింద వీధి విక్రియ దారులను సర్వే 11,330 మందికి ఐ.డీ కార్డ్స్ ఇవ్వడమైనది. అదే వీధి విక్రియ దారుల అర్హతల మేరకు కేంద్రం ప్రభుత్వం ద్వారా ప్రదాన మంత్రి ఆత్మ నిర్భర్ నీధి (PMSVANIDHI) పథకము ద్వారా 7% వడ్డీ రాయితితో 8,679 మందికి మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జగనన్న తోడు పథకము “సు న్న” వడ్డీ రాయితితో 10,575 మందికి ఒకోకరికి బ్యాంకు ద్వారా రూ.10,000/- లు చోపున ఋణము మంజూరు చెయుటమైనది అని కౌన్సిల్ వారికీ తెలియచేయటమైనది.

**76. శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

**35/35.** - 4వ డివిజన్ నందు శ్రీనివాస్ నగర్, భారతీ నగర్, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, అంబేద్కర్ నగర్, శ్రీనగర్ కాలనీల యందు అనేకమైనటువంటి తారు సిమెంట్ రోడ్లు దెబ్బ తిన్నవి. వాటిని వెంటనే ప్యాచ్ వర్కులు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

శ్రీనివాస్ నగర్, భారతి నగర్ , అంబేద్కర్ నగర్ కొన్ని రోడ్లు వరకు ప్యాచ్ వర్క్స్ పని రూ. 12.00 లక్షలతో చేపట్టుట జరిగినది. మిగతా కాలనీల రోడ్లు కు ప్యాచ్ వర్క్స్ రూ. 10.00 లక్షలతో అంచనాలు తయారుచేయుట జరుగుచుంది.

**77. శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/36- 4వ డివిజన్ నందు గల NTR కాలనీ క్రాస్ రోడ్స్ ని సిమెంట్ రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

NTR కాలనీ క్రాస్ రోడ్లుకు 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి 2BTలకు గాను రూ. 53.07 లక్షలు మరియు 3 CC రోడ్లుకు గాను రూ.37.19 లక్షలతో అంచనాలు ఆమోదించబడనవి. 2BT రోడ్లు పనులు పూర్తి అయినవి, CC రోడ్లు పనులుకు టెండర్ పిలవడం అయినది, మునిసిపల్ కార్పోరేషన్ సాధారణ నిధుల నుండి 2BT లకు రూ.46.53 లక్షలు మరియు 1CC రోడ్లునకు గాను రూ.19.95 లక్షలతో అంచనాలు ఆమోదించబడినవి. 1BT పని పూర్తి అయినది. మరియొక BT రోడ్లుపని మరియు CC రోడ్లుపని జరుగుచున్నది.

**78. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**40/40. -** 23వ డివిజన్ లోని సూర్యారావుపేట "డోర్నకల్ రోడ్ నుండి వేముల శ్యామలాదేవి" వీధి వరకు గోవిందురాజుల నాయుడు వీధి అందురు. ఈ రోడ్డు పూర్తిగా పాడైనది. హాస్పటల్స్ చాలా ఉన్నాయి. కావున ఈ రోడ్డులో ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను. పాదచారులు, వాహనదారులు, స్థానిక ప్రజలు, అంబులెన్సు వాళ్ళు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, గోవిందరాజులు నాయుడు వీధికి కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

రూ.76.10 లక్షలతో మంజూరు కాబడినది. టెండర్ దశ లో వున్నది.

**79. శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

**41/41.-**20వ డివిజన్ లో గత అనేక సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్స్ ప్రయివేటు భవనంలో (Rent purpose) ఉంటున్నాయి. ఇప్పుడు "జగన్" గారి ప్రభుత్వంలో రెండు సెంటర్స్ ఏర్పాటుకు "నాడు-నేడు" లో అంగన్వాడి క్రింద APSRM H School లో "Collector" గారు స్థలం ఏర్పాటు చేసినారు. గవర్నమెంట్ నుండి Amount Sanction (Grant) వచ్చియున్నది. కావున భవన నిర్మాణమునకు Council ఆమోదం కొరకు ప్రతిపాదించడమైనది.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

అంగన్ వాడి స్కూల్ నిర్మాణం ICDS వారిచే చేపట్టబడును వారికీ లేక ద్వారా తెలియచేయటమైనది.

**80. శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**217/217 -**35వ డివిజన్ లో అంగన్ వాడీ స్కూల్స్ ఇళ్ళ మధ్యలో ఉన్నాయి. వాటిని ఇళ్ళ మధ్యలో కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే డివిజన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ అందరికీ అందుబాటులో ఉండేలా చూడమని ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- పైన తెలిపిన అంగన్ వాడీ స్కూల్స్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు నిమిత్తము O/o ICDC Project, వారికీ లేఖ రాయుట జరిగినది.

**81. శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన.**

**177/177 -** బాలి గోవిందు అను నేను 36వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ నందలి నారాయణ స్వామీ హొటల్ నకు ఆనుకొని ఉన్న నగరపాలక సంస్థకు సంబంధించి ఉన్న ఖాళీ స్థలము ఎన్నో ఏళ్లుగా నిరుపయోగముగా ఉందని అక్కడ ఒక షాప్పింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి దానికి మహాత్మాగాంధీ పేరుగా నామకరణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>ఆఫీస్ వారి చర్యలు:</u>**

- టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారి రిమార్కులను అనుసరించిఅంచనాలు తయరుచేయబడునని తెలియచేయడమైనది.

**<u>82. శ్రీమహదేవ్ అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

87/87- పశ్చిమ నియోజక వర్గ పరిధిలో ఉన్న ముఖ్యమైన రెండు అవుట్ ఫాల్ డ్రైన్స్1) గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైన్ 2) నిజాం గేట్ అవుట్ ఫాల్ డ్రెయిన్స్ మరియు విద్యాధరపురం, భవానీపురం, ఊర్మిళానగర్ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్స్ వర్షాకాలానికి ముందుగా ఈ ఎండాకాలంలో పూడికలు తీయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ఆఫీస్ వారి రిమార్కులు:-</u>**

1. సర్కిల్-1 పరిధిలో అంబేద్కర్ రోడ్డు, సితార జంక్షన్ నుండి కబేళా రోడ్డు వరకు, డ్రెయిన్ స్ట్రీట్, గణపతి రావు రోడ్డు నుండి జండా చెట్టు& సుబ్బ రామయ్య వీధి మెయిన్ బజార్రోడ్డునుండి B.R.P. రోడ్డు వరకు, K.T. Road కలరా హాస్పిటల్ నుండి సి.వి.ఆర్. ఫ్లై ఓవర్ వరకు,కే.యల్. రావు నగర్ అవుట్ ఫాల్ డ్రెయిన్ మిల్క్ ప్రాజెక్ట్ నుండికె.యల్. రావునగర్ రోడ్డునెం. 8 వరకు, నైజాం గేటు నుండి కంసాలిపేట వరకు, కంసాలిపేట నుండి రైల్వే ట్రాక్ప్రక్కన వున్న జీరో బల్బ్ ఏరియా వరకుడ్రైన్ల లోనిల్వ వున్న సిల్ట్ మొత్తమును తొలగించు పనులు జరుగుచున్నవి.

2. గాంధీ హిల్ నుండి వెహికల్ డిపో (అండర్ రైల్వే ట్రాక్) అవుట్ ఫాల్ సిల్ట్ తొలగించు పని టెండర్ దశలో వున్నది.

3. ఊర్మిళ నగర్ మెయిన్ రోడ్డుబై పాస్ రోడ్డు నుండి బుడమేరు వరకు,జోజి నగర్ మెయిన్ రోడ్డు రెండు వైపులా, ఉప్పర వాగు నుండి బుడమేరు కనెక్టింగ్ డ్రెయిన్, వెంకటేశ్వర ఫౌండ్రి, ఎట్కిన్సన్ ఈస్ట్ సైడ్ రోడ్డు, ఐరన్ యార్డ్ మెయిన్ రోడ్డు వరకు మరియు గణపతి రావు రోడ్డు రెండు వైపులా, పాడి వీధి, పెద సత్తార్ రోడ్డు, నిజాం గేటు సెంటర్ వరకు, చిట్టినగర్ జంక్షన్ నుండి గొల్లపాలెం గట్టు వరకు డ్రెయిన్ లలోనిల్వ వున్న సిల్ట్ తొలగించు పనులు క్యాన్సిల్ చేయబడినవి.

| Sl. No. | Stage | Circle-I | | Circle-II | | Circle-III | |
|---|---|---|---|---|---|---|---|
| | | No.of Works | Amount | No.of Works | Amount | No.of Works | Amount |
| 1. | Work completed | 0 | 0 | 0 | 0 | 4 | 28.54 |
| 2. | Work is in progress | 5 | 32.37 | 5 | 35.55 | 0 | 0 |
| 3. | Work to be started | 0 | 0 | 0 | 0 | 1 | 2.74 |
| 4. | Tender Stage | 1 | 6.84 | 1 | 6.36 | 0 | 0 |
| 5. | Work Cancelled | 4 | 19.13 | 1 | 6.84 | 0 | 0 |
| **Total** | | **10** | **58.34** | **7** | **48.75** | **5** | **31.28** |

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి 30వ వార్డు మెంబరు గారైన శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి గారు మరియు స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ 2) శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి 3) శ్రీ కలపాల అంబేద్కర్ 4) శ్రీ తంగిరాల రామిరెడ్డి గార్లచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

147/424- 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ లోని 2వ రోడ్డు Master Plan లో 60 అడుగుల రోడ్డుగా తప్పుగా నమోదు కాబడినది. అక్కడ నివసించే వారు అంతా చిన్న చిన్న కుటుంబాల వారు, చిన్న ప్లాట్లు వారు. కావున ఈ రోడ్డు Master Plan నుంచి తీసివేయవలసినదిగా కోరుచున్నాము. పైగా ఇది Internal Road. చుట్టుప్రక్కల వేరే పెద్ద రోడ్స్ Master Plan లో ఉన్నాయి. కావున వీరందరికీ Plan ఇప్పించవలసినదిగా కోరుచున్నాము.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.15-07-2021 గురువారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1) **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**
మేయరు మరియు సభాధ్యక్షులు.

2) **శ్రీమతి బెల్లం దుర్గ,**
డిప్యూటీ మేయరు.

3) శ్రీమతి ఉద్దంటి సునీత
4) శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి
5) కుమారి భీమిశెట్టి ప్రవళ్ళిక
6) శ్రీ జాస్తి సాంబశివ రావు
7) శ్రీ కలపాల అంబేద్కర్
8) శ్రీ వియ్యపు అమరనాథ్
9) శ్రీమతి మెరకనపల్లి మాధురి
10) శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
11) శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ
12) శ్రీమతి దేవినేని అపర్ణ
13) కుమారి కేశినేని శ్వేతా చౌదరి
14) శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
15) శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్
16) శ్రీ చింతల సాంబశివ రావు
17) శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక
18) శ్రీ తంగిరాల రామిరెడ్డి
19) శ్రీ వెంకట సత్యనారాయణ
20) శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్
21) శ్రీ అడపా శేషగిరి
22) శ్రీమతి పుప్పాల నరసకుమారి
23) శ్రీ తాటిపర్తి కొండారెడ్డి
24) శ్రీ నెల్లిబండ్ల బాలాస్వామి
25) శ్రీమతి కుక్కల అనిత
26) శ్రీమతి బంకా శకుంతలా దేవి
27) శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి
28) శ్రీమతి వీరమాచనేని లలిత
29) శ్రీ కొంగితల లక్ష్మీపతి

30) శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
31) శ్రీమతి పెనుమత్స శిరీష
32) శ్రీ చెన్నగిరి రామమోహన రావు
33) శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి
34) శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల
35) శ్రీమతి బలసాని మణిమ్మ
36) శ్రీ బాలి గోవిందు
37) శ్రీ మండేపూడి ఛటర్జీ
38) శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ
39) శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి
40) శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్
41) శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి
42) శ్రీ బాపటి కోటిరెడ్డి
43) శ్రీమతి మైలవరపు రత్నకుమారి
44) కుమారి మైలవరపు మాధురీ లావణ్య
45) శ్రీమతి గంగ గోదావరి
46) శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి
47) శ్రీ బుల్లా విజయకుమార్
48) శ్రీ బోయి సత్యబాబు
49) శ్రీ మరుపిళ్ళ రాజేష్
50) శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
51) శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్
52) శ్రీ యలకల చలపతి రావు
53) శ్రీమతి ఇసరపు దేవి
54) శ్రీమతి అవుతు శ్రీ శైలజ
55) శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా
56) శ్రీమతి కంచి దుర్గ
57) శ్రీమతి ఉమ్మడి రమాదేవి
58) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి
59) శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ
60) శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ

**ఎక్స్-అఫీషియో మెంబర్లు:**

1) శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు,
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు &
దేవాదాయ శాఖామాత్యులు.

2) శ్రీ మల్లాది విష్ణువర్ధన్,
విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు.

3) శ్రీమతి ఎమ్ డి. కరీమున్నీసా,శాసన మండలి సభ్యులు.

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/278 | ధృవపరచడమైనది. |
| 2/279 | ప్రశ్నలు – జవాబులు. |
| 3/280 | వాయిదా వేయడమైనది. |
| 4/281 | వాయిదా వేయడమైనది. |
| 5/282 | వాయిదా వేయడమైనది. |
| 6/283 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 7/284 | నగరపాలక సంస్థ నిర్మించిన ఆఫ్ సెట్ వ్యాల్యూనకు టెండరు-కం-బహిరంగ వేలములో ఎవరూ పాల్గొనియుండనందున, ఎస్టేట్ సెక్షన్ వారే సదరు కళ్యాణమండపము మెయిన్టెనెన్సు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/285 | సదరు అంశమును స్థాయీ సంఘ సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 9/286 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 10/287 | పరిశీలనార్థము వాయిదా వేయడమైనది. |
| 11/288 | రికార్డు చేయడమైనది. |
| 12/289 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 13/290 | ర్యాటిఫై చేయడమైనది. |
| 14/291 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15/292 | ధృవీకరించడమైనది. |
| 16/293 | సదరు అంశముతో పాటు విద్యాధరపురములో నిర్మించిన దహనవాటికకు సంబంధించిన నిర్వహణ సిబ్బంది ఏర్పాటు నిమిత్తము, ఆఫీసు వారు తీసుకున్న చర్యలతో తదుపరి సమావేశము ముందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 17/294 | (1) హౌస్ హోల్డర్స్ (2) లేట్ పేమెంట్ ఫీజు అంశములను ఆమోదించుచూ మిగతా అంశములను తదుపరి సమావేశము ముందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/295 | ప్రపోజల్ తొలగించడమైనది. |
| 19/296 | మంజూరు చేయడమైనది. |
| 20/297 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 21/298 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 22/299 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 23/300 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 24/301 | యన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకము క్రింద నడిచే 2 రూ.లకు 20 లీటర్లు మంచినీటి వాటర్ ప్లాంట్లకు కరెంటు బిల్లును గతంలో ఎప్పుడు కుడా కార్పోరేషన్ వారు చెల్లించియుండలేదని సభ్యులకు తెలియచేయడమైనది. |
| 25/302 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 26/303 | G.O.Ms.No.7 Labor, Factories, Boilers & Insurance Medical Services (LAB.I) Dept., Dt.27-06-2021 ప్రకారము YSR బీమా సంక్షేమ పథకము ద్వారా 18-50 సంవత్సరముల వయస్సు వారికి లక్ష రూపాయలు, 18-70 సంవత్సరముల మధ్యనున్న వయస్సు వారికి ప్రమాదవశాత్తు జరిగిన మరణమునకు విజయవాడ నగరపాలక సంస్థలో మంజూరు చేయుట జరుగుచున్నది. |

| | |
|---|---|
| 27/304,<br>30/307,<br>31/308,<br>33/310,<br>48/325,<br>117/394. | ప్రత్యేక సమావేశములో G.O.Ms.No.198 MA&UD(3) డిపార్టుమెంటు ది.24-11-2020 ఉత్తర్వులపై ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయడమైనది. ది.19-07-2021న పై ఉత్తర్వులకు అనుబంధంగా సూచించిన ప్రతిపాదనలు అన్నియూ ఆ సమావేశములో చర్చించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 28/305 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 29/306,<br>49/326,<br>72/349. | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 32/309 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని కోరుచూ తీర్మానించడమైనది. |
| 34/311 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 35/312 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 36/313 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని సభ్యునకు తెలియచేయడమైనది. |
| 37/314 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని సభ్యునకు తెలియచేయడమైనది. |
| 38/315 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 39/316 | 14వ ఆర్థిక సంఘు నిధులతో అంచనాలు అమోదించబడినవని సభ్యునకు తెలియచేయడమైనది. |
| 40/317 | మరమ్మత్తులు వెంటనే చేయుటకు ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 41/318 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 42/319 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 43/320 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 44/321 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45/322 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 46/323 | సదరు ప్రాంతము యన్.హెచ్.ఏ-1 వారి పరిధిలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 47/324 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50/327 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51/328 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52/329 | రెవిన్యూ సర్వే నెం.413, కొండ పోరంబోకుగా వర్గీకరించబడి ఉండుట వలన రెవిన్యూ అధికారులను సంప్రదించి మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణము చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 53/330<br>74/351 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 54/331 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 55/332 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 56/333 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 57/334 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 58/335 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 59/336 | సదరు సమస్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారని సభ్యులకు తెలుపుతూ తీర్మానించడమైనది. |
| 60/337 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది |
| 61/338 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 62/339 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 63/340 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/341 | సదరు ప్రాంతము రైల్వే డిపార్టుమెంటు పరిధిలో ఉన్నందున రైల్వే వారి నుంచి NOC వచ్చిన పిదప సైడ్ కాలువలు, రోడ్ల నిర్మాణమునకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 65/342 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 66/343 | నీటిపారుదల శాఖ వారు అనుమతి ఇవ్వని కారణముగా కమ్యూనిటీ హాల్ నిర్మాణము రద్దు చేయబడింది. |
| 67/344 | కోవిడ్ కారణము, లాక్ డౌన్, కర్ఫ్యూ మరియు ఆఫీస్ వర్కింగ్ టైమింగ్ తక్కువగా ఉండుట వలన ఆఫీసు రిమార్కులు కొంత ఆలస్యముగా కౌన్సిల్ ముందు ఉంచడమైనది. |
| 68/345 | ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన పిదప తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 69/346 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 70/347 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 71/348 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 73/350 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 75/352 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 76/353 | అమృత్ స్కీమ్ పథకము నందు రోడ్లు వేయుటకు చర్యలు చేపట్టబడునని తెలియచేయడమైనది. |
| 77/354 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 78/355 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 79/356 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 80/357 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 81/358 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 82/359 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 83/360 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 84/361 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

85వ అంశము YSRCP ఫ్లోర్ లీడర్ తీర్మానము చదువుచుండగా TDP మరియు CPI(M) సభ్యులు నిరసన తెలియచేయటం వలన మరియు సభను ఆటంకం పరచుట వలన సభ ముగియు వరకు సదరు సభ్యులను సభ నుండి సస్పెండ్ చేసి, గం.12-47 ని.లకు సభను గౌరవ మేయరు గారు

10 ని.లు వాయిదా వేయుట జరిగినది. మరలా 10 ని.ల తరువాత కూడా సదరు TDP మరియు CPI(M) సభ్యులు సభను వదలి వెళ్ళకపోవుటచే వారిని మార్షల్స్ సహాయముతో బయటకు పంపుట జరిగినది.

| | |
|---|---|
| 85/362 | NHA-1 పరిధిలో ఉన్నదని తెలపడమైనది. |
| 86/363 | 14వ ఆర్థిక సంఘం నిధులతో అంచనాలు తయారు చేయడం జరిగినదని తెలపటమైనది. |
| 87/364 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 88/365 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 89/366 | జాస్తి వారి వీధిలో పబ్లిక్ టాయిలెట్స్ రెండు బ్లాక్ లు కలవు, పడమర వైపు బ్లాకులు మరమ్మతులు చేసియున్నారు. తూర్పు వైపు ఉన్న బ్లాక్ నకు మరమ్మత్తులు చేయుటకు వీలుపడదని తెలుపబడినది. |
| 90/367 | M/s. మంజునాధ సంస్థ వారు వీధి పేర్లు, డోర్ నెంబర్లు, నిర్మించుటకు నగరపాలక సంస్థకు అగ్రిమెంటు అయ్యి ఉన్నారు. వారు ఇప్పటికే నగరములో వివిధ ప్రాంతాలలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయుచున్నారని తెలియపరచడమైనది. |
| 91/368 | G.O.Ms.No.174 ను అనుసరించి అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయుటకు Six Step Validation అప్పీల్ చేసినచో పెన్షన్ మంజూరు చేయటానికి ప్రభుత్వం వారి మార్గదర్శకములు అనుసరించి పెన్షన్ మంజూరు కాబడునని తెలపడమైనది. |
| 92/369 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 93/370 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94/371 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 95/372 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 96/373 | సదరు ప్రాంతము రైల్వే వారిదని తెలుపుతూ వర్షాకాల మందు నీరు పోవుటకు వి.యం.సి. వారు ఇంజిన్ పెట్టి నీటిని తోడటము జరుగుతున్నదని తెలపటమైనది. |
| 97/374 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 98/375 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 99/376 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 100/377 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 101/378 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 102/379 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103/380 | నకిలీ టి.డి.ఆర్. బాండ్ల వలన ఎంత మేరకు నష్టం జరిగిందో దీని వెనుక ఎవరెవరు ఉన్నారో వారిని వెతికి తియ్యటానికి ACB ద్వారా విచారణ జరిపించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసినదిగా మరియు ఇప్పటికే నమోదైన పోలీసు కేసు దర్యాప్తు వేగవంతముగా చేయవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 104/381 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 105/382 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 106/383 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 107/384 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 108/385 | ప్రజలతో సమ్రతగా ఉండటానికి, పనితీరులో పారదర్శకంగా కొనసాగుటకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అజమాయిషీ చేయుచున్నారని తెలియజేయడమైనది. |
| 109/386 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 110/387 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 111/388 | గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు, అర్హులైన లబ్దిదారులందరికి పెన్షన్ మంజూరు చేయుచున్నారని హర్షం ప్రకటించుచూ కరోనా కాలములలో ఎటువంటి అవాంతరాలు ఎదురైననూ సంక్షేమ పథకాలు కుంటుపడకుండా తగు చర్యలు తీసుకొనుచున్నారని సభ్యులకు తెలియచేయడమైనది. |
| 112/389 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 113/390 | రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 114/391 | ఆఫీసు రిమార్క్కులు కోరడమైనది. |
| 115/392 | జగనన్న దీవెన పథకము ద్వారా చిరు వ్యాపారాలు చిన్న చిన్న హాకర్ల కుటుంబాలు పేద, మధ్య తరగతులను ఆదుకోవడం జరుగుతుందని తెలియచేయడమైనది. |
| 116/393 | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రిఫర్ చేయడమైనది. |
| 118/395 | 15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా సైడ్ కాలువలు సుందరీకరణ చేయుటకు అంచనాలు తయారు చేసియున్నారని సభ్యులకు తెలియచేయడమైనది. |
| 119/396 | ఆఫీసు రిమార్క్కులు కోరడమైనది. |
| 120/397 | UGD మెయిన్టెనెన్సు విభాగమును గాంధీనగర్ కు మార్చుటకు త్వరలో తగు చర్యలు తీసుకుంటారని తెలపటమైనది. |
| 121/398 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 122/399 | అధికారులను తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 123/400 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 124/401 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 125/402 | 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు మరియు శానిటరీ మేస్త్రి కలుపుకొని మొత్తం 41 మంది వర్కర్లకు 6 నెలల కాలమునకు వేతనాలను జనరల్ ఫండ్స్ నుంచి ఇచ్చుటకు ఆమోదము తెలుపుతూ జక్కంపూడి ఏరియా నందు పారిశుద్ధ్య పనిని జక్కంపూడి గ్రామ పంచాయతీ వారికి అప్పగించుటకు గాను జిల్లా పంచాయితీ అధికారి, కృష్ణా, మచిలీపట్టణం వారికి లేఖ వ్రాయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 126/403 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 127/404 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 128/405 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 129/406 | ర్యాటిఫై చేయడమైనది. |
| 130/407 | ర్యాటిఫై చేయడమైనది. |
| 131/408 | ర్యాటిఫై చేయడమైనది. |
| 132/409 | ర్యాటిఫై చేయడమైనది. |
| 133/410 | ర్యాటిఫై చేయడమైనది. |
| 134/411 | ర్యాటిఫై చేయడమైనది. |
| 135/412 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 136/413 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 137/414 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 138/415 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 139/416 | స్టేట్మెంట్ లోని సీరియల్ నెం.49 పనిని అంచనాలు పరిశీలన నిమిత్తము వాయిదా వేయుచూ మిగతా అంచనాలు ర్యాటిఫై చేయడమైనది. |
| 140/417 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 141/418 | వాయిదా వేయడమైనది. |
| 142/419 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 143/420 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 144/421 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 145/422 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 146/423 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 147/424 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో సాయంత్రం గం.04.06 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.